సందడిగా
సాహసయాత్రలు
చిత్రవిచిత్రమైన అనుభవాలు
మీవా అనుభవాలు? మీవా సాహసయాత్రా
వెంటనే క్రొని చదువండి...
బాలల మనోరంజని
బాలరంజని

ఆంధ్ర పత్రిక

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

ANDHRA PATRIKA — Simultaneously Published From HYDERABAD & VIJAYAWADA — Regd. H/HD 231

సంపుటం: 77 సంచిక: 140 — ఉదయం — హైదరాబాదు సోమవారం 20-8-90 — పుటలు: 8 వెల: 1-30 పైసలు (విమానంద్వారా సర్వత్రా పది పైసలు అదనం)

స్థాపితము: 1988 — Regd No: 212/88

ఉద్యోగ అవకాశములు

ప్రభుత్వ వ్యవసాయ శాఖలలో ఫీల్డుమెన్, ఫీల్డు అసిస్టెంట్‌లు సూపర్ వైజరుగా నెలకు రు.1650/- జీతము గలిగిన ఉద్యోగములు పొందుటకుగాను ప్రభుత్వము వారు నిర్వహించు AGRICULTURE పరీక్షలకు 8th పాస్ నుండి డిగ్రీపాస్/ఫెయిల్ అయిన విద్యార్థిని, విద్యార్థులకు 35 రోజులు శిక్షణ ఇవ్వబడుచున్నది. S.C., S.T., B.C. లకు ఫీజు మినహాయింపు గలదు. దరఖాస్తులకు, పూర్తి వివరములకు 10 రోజులలోగా 15/- M.O. చేసి పొందవచ్చును.

JAWAHARTECHNICALEDUCATIONTRAININGCENTRE
Near Govt. Hospital CHILAKALURIPET -522 616

కోస్తానుకమ్మేస్తున్న తుఫాను

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 19: రానున్న 48 గంటలలో ఉత్తరకోస్తా, తెలంగాణాలో అధికభాగంలో భారీవర్షాలు పడవచ్చునని రాష్ట్ర సహాయపునరావాస కమిషనర్ శ్రీ సి.అర్జునరావు నేడిక్కడ విలేకరులకు చెప్పారు. గత కొద్దిరోజులుగా వరద, వాతవల్ల మరణించినవారినంఖ్య 193 పెరిగింది.

ఈ సాయంత్రం 5 గంటలకు బేగంపేట వాతావరణకేంద్రం బంగాళాఖాతంలో కోస్తాకు చేరువలో అల్పపీడన పరిస్థితి క్షణక్షణానికి మారుతోందని, అయితే వెంటనే ఈ అల్పపీడనం తుఫాన్‌గా మారుతుందా? బలహీనపడి భారీవర్షాల రూపంలో కోస్తా ఆంధ్ర తీరం దాటుతుందేమో చెప్పడం సాధ్యపడదని తెలిపినట్లు శ్రీ అర్జునరావు పేర్కొన్నారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు మదింపు చేసి భారీవర్షాలు పడే అవకాశం ఉన్న జిల్లా అధికార యంత్రాంగాలకు అప్పటికప్పుడే తగు సూచనలు చేస్తున్నామని ఆయన అన్నారు.

ఇదిలావుండగా వరవళ్ళు త్రొక్కుతున్న గోదావరి మార్గంలోని సెలవీళ్ళు, కాలవలు, వ్యవసాయ నీటిపారుదల కాలువలు, చెరువుల్లో వంతెనలు ధ్వంసం చేసిందని శ్రీ అర్జునరావు వివరించారు.

గోదావరిమృతులు 25

నేటి సాయంత్రం ఆయా ప్రాంతాలనుంచి అందిన సమాచారం ప్రకారం గోదావరి నది నీటి మట్టాలు ఖమ్మం జిల్లా దమ్ముగూడెం దగ్గర 33.15 అడుగులు, భద్రాచలం 56.8 అడుగులు తూర్పుగోదావరి కూనవరం 50.4 అడుగులు, ధవళేశ్వరం 17.45, కృష్ణాజిల్లాలో కృష్ణానది ప్రకాశం బ్యారేజివద్ద 11.8 అడుగులు ఉన్నట్లు శ్రీ రావు చెప్పారు.

కొంతవర్షం తగ్గుముఖం పట్టడంతో గోదావరి తదితర ఉపకాలువలలోకూడా వరదనీటి మట్టాలు నిలకడగా వున్నాయని అయితే ప్రస్తుత సమాచారం ప్రకారం గోదావరి నీటి మట్టం అతి మెల్లగా తగ్గుతున్నట్లు, ఇదేవిధంగా కొనసాగితే నేటి అర్ధరాత్రికే వరదనీటి మట్టం తగ్గవచ్చునని అశిస్తున్నామని శ్రీ అర్జునరావు తెలిపారు.

నేటి సాయంత్రం వరకు గోదావరి వరదల ముంపునకు గురైన ఖమ్మం, నిజామాబాద్, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, మెదక్ జిల్లాలలో 84 గ్రామాల నుంచి 24,671 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారని ఆయన చెప్పారు. ఖమ్మంజిల్లాలో 50 గ్రామాలనుంచి 15,000 మంది, నిజామాబాద్‌లో 450 మందిని, పశ్చిమగోదావరి 8 గ్రామాలనుంచి 1,150 మంది, తూర్పు గోదావరి 23 గ్రామాల నుంచి 7,771 మందిని, మెదక్ జిల్లాలో 6 గ్రామాలలోని 300 మందిని 80 సహాయ శిబిరాలకు తరలించారని కమిషనర్ శ్రీ అర్జునరావు తెలియచేశారు.

భారీవర్షాలు, వరదల తాకిడి ప్రాంతాలలో నిర్వహిస్తున్న మొత్తంలో ఎనభై సహాయ శిబిరాలను వైద్య సహాయశిబిరాలుగా మార్చి బాధితులందరికీ అత్యవసర వైద్యసౌకర్యాలను వెంటవెంటనే అందిస్తున్నట్లు శ్రీ రావు చెప్పారు. వరద ప్రాంతాలలోని కొన్నిచోట్ల మలేరియా వ్యాధి సోకిన కారణంగా శిబిరాలకు వచ్చే వారందరికీ విధిగా వైద్యపరీక్షలు చేసి తగువిధంగా వ్యాధి నిరోధక టీకాలు, చికిత్స కూడ అందజేస్తున్నట్లు శ్రీ అర్జునరావు తెలిపారు.

మరణించిన 19 మందిలోనూ కొందరు వరదనీటిలో కొట్టుకుపోగా, మరికొందరు గోడలు కూలిన కారణంగానూ కాలువలను దాటే ప్రయత్నంలో మరణించినట్లు ఆయన వివరించారు.

నిజామాబాద్-1, పశ్చిమగోదావరి-3, తూర్పుగోదావరి-1, మెదక్-1, రంగారెడ్డి-3, మహబూబ్‌నగర్-1, నల్గొండ-3, ఆదిలాబాద్-6 గురు మరణించారు.

శ్రీశైలం-878.30 అడుగులు, తుంగభద్ర ప్రాజెక్టు 1632.78 అడుగులు, నాగార్జునసాగర్ 584.80 అడుగులు, శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు 1085.70 అడుగులు నిజాంసాగర్ 1402.54 అడుగులు నీరు ఉన్నట్లు సమాచారం అందింది.

మొన్నటినుంచి ఉగ్రరూపాన్ని దాల్చిన గోదావరి ఉధృతి గతరాత్రి నుంచి తగ్గుతోంది. గోదావరి వరదల్లో, అక్కడక్కడ భారీగా కురిసిన వర్షాల్లో మరణించినవారినంఖ్య 25కు చేరుకుంది. కాగా 87 గ్రామాలు బాగా దెబ్బతిన్నాయి.

ఇవాళ ఖమ్మంజిల్లా దుమ్ముగూడెం వద్ద 33.15, భద్రాచలంవద్ద 56.8, కూనవరంవద్ద 50.4. అడుగుల ఎత్తున గోదావరి నీటి మట్టం ఉంది. ఇదేవిధంగా ధవళేశ్వరంవద్ద 17.45 అడుగుల ఎత్తున గోదావరి ప్రవహిస్తున్నది. వరదల తాకిడికి గురైన 87 గ్రామాల నుంచి 24,673 మంది ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

రామగుండంలో 10.2 మీటర్ల ఎత్తున, కూనవరంలో 50.4 అడుగుల ఎత్తున ప్రవహిస్తోంది. రాజమండ్రి, ధవళేశ్వరంలలోకూడా గోదావరి హెచ్చరికస్థాయిని దాటి ప్రవహిస్తున్నట్లు కేంద్ర జలసంఘం వర్గాలు తెలిపాయి.

రాష్ట్రంలో రెండు 210 మెగావాట్ల యూనిట్లు

రామగుండం, ఆగస్టు 19(నవవార్త): రాష్ట్రంలో 210 మెగావాట్ల సామర్థ్యంగల రెండు విద్యుదుత్పాదక యూనిట్లు నెలకొల్పడానికి రాష్ట్రప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదనీ, ఈ మేరకు కేంద్రప్రభుత్వం నుంచి ఆమోదం కూడ లభించిందనీ ఆర్థిక-విద్యుత్‌శాఖ మంత్రి శ్రీ కె. రోశయ్య తెలిపారు.

ఇవాళ జరిగిన ప్రతిపక్షప్రతినిధుల సమావేశంలో శ్రీ రోశయ్య మాట్లాడుతూ పై విషయాన్ని తెలిపారు. కోల్ లింకేజీ కమిటీ నుంచి అనుమతి లభించిన వెంటనే నిర్మాణపు పనులను చేపడుతామని శ్రీ రోశయ్య తెలిపారు. రామగుండం, కొత్తగూడెం ప్రాంతాలలో సహజవాయువులు అధికంగా వున్నందువల్ల కోల్ లింకేజీ కమిటీ ఆమోదించాల్సిన అవసరంవున్నదనీ, ఈమేరకు ఆమోదం లభిస్తే నెక్కు థర్మల్ కేంద్రాలు నెలకొల్పటానికి అవకాశముంటుందని ఆయన చెప్పారు. సహజవాయువుతో విద్యుత్తు ఉత్పత్తి అయ్యే కేంద్రాన్ని విజ్జేశ్వరంలో సెప్టెంబర్ 15 న ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని మంత్రి తెలిపారు. ఓ.ఎన్.జి.సి. చేసిన సూచనల మేరకు ఆయా ప్రదేశాలలోనే సహజవాయు కేంద్రాలను నెలకొల్పుతామని ఆయన పేర్కొన్నారు.

రామగుండంను మున్సిపాలిటీగా మార్చేందుకు కృషి చేస్తామని ఆయన పేర్కొంటూ ప్రధానమంత్రి, కేంద్రమంత్రులు రాష్ట్ర సమస్యలను సత్వరం పరిష్కరిస్తున్నారని చెప్పారు. కేంద్రప్రభుత్వంతో రాష్ట్ర ప్రభుత్వానికి సత్సంబంధాలున్నాయని ఆయన తెలిపారు.

30 గ్రామాలు జలమయం

నాగారెడ్డి ఆగస్టు 19(నవవార్త): గత రెండు, మూడు రోజులుగా కురుస్తున్న భారీవర్షాలకారణంగా సింగూరు వద్ద 30 గ్రామాలు నీటిమట్టమయ్యాయి. పుట్టవాగు దాటుతుండగా ఒక బాలుడు మృతి చెందాడు. బాలుడి తల్లిదండ్రులకు జిల్లా కలెక్టర్ శ్రీమతి లతాకృష్ణారావు రు.2,000 ఎక్స్‌గ్రేషియా అందజేశారు. పాశ్చకపల్లి వద్ద వరద నీటిలో ఒక వ్యక్తి చిక్కుకుని పోయాడు. అతడిని రక్షించడానికి రెవిన్యూ సిబ్బంది ప్రయత్నిస్తున్నారు.

సిద్దిపేట వద్ద మారుమూల గ్రామాల అభివృద్ధి గురించి పరిశీలించడానికి వెళ్లిన జిల్లా కలెక్టర్ గత రాత్రి ఈ సమాచారం తెలిసిన వెంటనే హుటాహుటిన ఇక్కడకు చేరుకొన్నారు. చాలా ప్రాంతాలలో బాధితులను ఆదివారం ఉదయానికి సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

మెదక్ జిల్లాలో కుంభవృష్టి

సింగూరు వద్ద ప్రస్తుతం నీటిమట్టం 519.40 అడుగుల వరకూ ఉంది. ఈ ప్రాజెక్టు నుండి 1.5 లక్షల క్యూసెక్కుల నీటిని బయటకు వదులుతున్నారు. భారీ వర్షాల కారణంగా సుమారు 15 వేల ఎకరాల భూములు జలమయమయ్యాయి. మెదక్, జోగిపేట, నారాయణఖేడ్‌లలో రాకపోకలు పూర్తిగా బంద్ అయ్యాయి.

రోజుకు రు.4 విలువగల ఆహార పొట్లాలు బాధితులకొక్కొకరికి అందచేస్తున్నారు. జిల్లా వైద్యశాఖాధికారి శ్రీ దశరథ్‌గిరాజ్ వైద్య పరమైన చర్యలు పర్యవేక్షిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. గతంలో వరదలు వచ్చినప్పుడు బాధితులకు ఎదురైన ఇబ్బందులు పునరావృతం కాకుండా చూస్తామని కలెక్టర్ వివరించారు.

జిల్లాకలెక్టర్‌తోపాటు జాయింట్ కలెక్టర్ శ్రీ జె.పి.శర్మ, ఎస్.పి. ఎస్. సాంబశివరావు సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు.

సంక్షేమశాఖా మంత్రి డా.గీతారెడ్డి సహాయశిబిరాలను సందర్శించారు.

పంజాబ్‌పై అఖిలపక్ష సమావేశం

చండీఘర్, ఆగస్టు 19:

పంజాబ్‌లో పరిస్థితి గురించి చర్చించడానికి ప్రధాని శ్రీ వి.పి.సింగ్ సోమవారం ఢిల్లీలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటుచేశారు. దానితోపాటు రాష్ట్రంలో ఎన్నికలు నిర్వహించడానికి సమయం అనువుగా ఉందా లేదా అన్న విషయం కూడా పరిశీలిస్తారు.

సంయుక్తంగా ఒక పత్రికాప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ కేంద్రసమాచారశాఖా మంత్రి శ్రీ పి.ఉపేంద్ర, హోం శాఖ సహాయమంత్రి శ్రీ సుబోధ్‌కాంత్‌సహాయ్ పేర్కొన్నారు.

వారంరోజులుపాదయాత్ర

లోపోకె,(అమృత్‌సర్)

పంజాబ్ గ్రామాలలో ఒకవారంపాటు పాదయాత్ర జరపనున్నట్లు ప్రధాని శ్రీ వి.పి.సింగ్ ఆదివారం ప్రకటించారు. పంజాబ్ సమస్య పరిష్కారం నిమిత్తం ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల అనంతరం వర్షంలో జరపనున్నట్లు ఆయన వివరించారు.

భారత్-పాక్ సరిహద్దులవద్దగల లోపాకె గ్రామంలో ఒక బహిరంగసభనుద్దేశించి ఆయన ప్రసంగించారు. గ్రామగ్రామాన సంచరించి ప్రజల ఇబ్బందులు విని, పంజాబ్ సమస్య పరిష్కారం విషయంలో వారి అభిప్రాయాలు తెలుసుకొంటానని ఆయన చెప్పారు. కేవలం ప్రసంగాలు చేయడంవల్ల సమస్యలు పరిష్కారంకావని ఆయన అన్నారు. ప్రజల భావాలు అర్థం చేసుకోనిదే సమస్యా పరిష్కారం సాధ్యం కాదని ఆయన వ్యాఖ్యానించారు.

'పాదయాత్ర'లో తన రక్షణ గురించి మాట్లాడుతూ 'ప్రజల విశ్వాసాన్నైనా పొందుతా లేదా చావనైనా చస్తా' అని అన్నారు.

"ప్రజాపోరాటాల రక్షణఉద్యమం"

న్యూఢిల్లీ, ఆగస్టు 19: నక్సలైట్ల సమస్యను ఎదుర్కొనే పేరిట రాష్ట్రప్రభుత్వం అమలు జరుపుతున్న నిర్బంధ విధానాలకు వ్యతిరేకంగా ఆంధ్రాలో ప్రజాపోరాటాల రక్షణ ఉద్యమాన్ని నిర్వహిస్తామని సి.పి.ఐ.(ఎం.ఎల్.) కేంద్రకమిటి ప్రధాన కార్యదర్శి శ్రీ కె.రామచంద్రన్ ప్రకటించారు.

ఇరాక్ ఆయిల్ ట్యాంకర్‌పై అమెరికా కాల్పులు

మనామా, ఆగస్టు 19: గల్ఫ్ జలాల్లో తమ ఆయిల్ ట్యాంకర్‌పై అమెరికా యుద్ధనౌకలు ఆదివారం కాల్పులు జరిపినట్లు ఇరాక్ పేర్కొంది. రెండు రోజుల కాలంలో కాల్పులు జరగడం ఇది మూడవసారి. గల్ఫ్ కేంద్ర ప్రాంతంలో ట్యాంకర్ ముందుకు సాగుతుండగా కాల్పులు జరిగినట్లు ఇరాక్ వార్తాసంస్థ పేర్కొంది.

ఇరాక్ విదేశాంగమంత్రి తారిక్ అజీజ్ ఆదివారం ఈ ఆరోపణచేశారు. ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ పెరెజ్‌డిక్యూలర్‌కు ఒక లేఖ వ్రాసినట్లు ఇరాక్ వార్తాసంస్థ పేర్కొంది.

శని, ఆదివారాలలో మా ట్యాంకర్‌ల ప్రయాణాలు అడ్డుకొని అమెరికా నౌకలు కాల్పులు జరిపాయి అని ఆయన లేఖలో వివరించారు. ఇది అమెరికా దుందుడుకుతనానికి అద్దం పడుతోందంటూ ఈ చర్యను సభ్యదేశాలు ఖండించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అమెరికా యుద్ధనౌకలు శనివారం ఇరాక్‌కు చెందిన రెండు ట్యాంకర్‌లపై కాల్పులు జరిపాయి. అయితే ఈ రోజు కాల్పులు జరిపినట్లు తమకెటువంటి సమాచారం అందలేదని వాషింగ్టన్ వర్గాలు తెలిపాయి. అంతర్జాతీయ జలాల్లో అమెరికా పోలీసు, పాత్ర వహించకుండా అడ్డుకోవలసిందిగా తమ ప్రభుత్వం ఐక్యరాజ్యసమితిని కోరుతున్నట్లు అజీజ్ చెప్పారు. తాము కాల్పులు జరిపినప్పటికీ పట్టించుకోకుండా గల్ఫ్ ప్రాంతంలో ముందుకుసాగుతున్న రెండు ఇరాకీ ఆయిల్ ట్యాంకర్ల కదలికలను అమెరికా నౌకాదళం చాలా జాగ్రత్తగా గమనిస్తోంది.

విదేశీయులకు హెచ్చరిక

కువైట్‌లో ఉన్న పాశ్చాత్య దేశీయులందరినీ హోటల్స్‌కు చేరుకోవలసిందిగా ఇరాక్ విదేశీయులను ఆదేశించింది. ఈ ఆదేశాలు ఉల్లంఘించినవారిపై కఠినచర్యలు తీసుకోగలనని హెచ్చరించింది. ఈ పాశ్చాత్యులందరినీ సైనిక దాడులు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలలో వీరిని ఉంచాలని ఇరాక్ యోచిస్తోంది.

ఇరాక్, కువైట్‌ల నుండి పాశ్చాత్యులు వెళ్లగాదని ఇరాక్ ఆంక్షలు విధించిన విషయం పాఠకులకు తెలుసు. వివిధ దేశాలు ఈ విషయమై ఇరాక్‌పై వత్తిడి తెస్తున్న సమయంలో ఇరాక్ ప్రభుత్వం ఈ ఆదేశాలు జారీ చేయడం గమనార్హం.

విదేశీయులను వదిలిపెట్టండి!

ఇరాక్, కువాయిట్‌లలో చిక్కుపడిన విదేశీయులు అక్కడ నుండి వెళ్లడానికి అనుమతించవలసిందిగా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ఇరాక్‌ను డిమాండ్ చేసింది.

విదేశీయులకు హానికలిగించే ఎలాటి చర్య చేపట్టరాదని కూడా సమితి తీవ్ర పదజాలంతో కూడిన ప్రకటనలో ఇరాక్‌ను హెచ్చరించింది. 15 దేశాల ప్రతినిధులతో కూడిన భద్రతాసమితి అత్యవసర సమావేశంలో ఈ మేరకు ఒక తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు.

కువాయిట్‌లోని దౌత్య కార్యాలయాలను మూసివేయాలని ఇరాక్ జారీ చేసిన ఆదేశాలను కూడా వెంటనే ఉపసంహరించుకోవాలని సమితి డిమాండ్ చేసింది. గల్ఫ్ ప్రాంతంలో క్లిష్టపరిస్థితి నెలకొన్న తరువాత భద్రతా సమితి చేసిన నాలుగవ తీర్మానంయిది.

అక్రాంతాల్లోని విదేశీయుల పరిస్థితులను గురించి చర్చించడానికి యిద్దరు దూతలను పంపుతున్నట్లు సమితి ప్రధాన కార్యదర్శి పెరెజ్‌డిక్యూలర్ తెలిపారు.

ఇదిలావుండగా సింధుశాఖలోని క్లిష్టపరిస్థితిని తొలిగించేందుకు దౌత్యపరంగా కృషి జరుగుతోంది.

స్వేచ్ఛావిపణికి సోవియట్ సన్నద్ధం

మాస్కో, ఆగస్టు 19: స్వేచ్ఛామార్కెట్ కార్యక్రమాన్ని సెప్టెంబర్ 10న సుప్రీంసోవియట్‌కు సోవియట్ ప్రధాని నికోలయ్ రిజ్‌కోవ్ సమర్పిస్తారని తెలుస్తోంది. గత మే మాసం నుండి దీనికి సంబంధించిన సమీక్ష ప్రారంభమైంది.

రూబుల్ మార్పిడికి వీలుగా ఒకే విధమైన పటిష్ఠమైన ఆర్థికవిధానంతో ఎటువంటి నిబంధనలులేని స్వేచ్ఛావ్యాపారం కావాలని ఆయన చెప్పారు. అందుకుగాను ఒకే సెంట్రల్‌బ్యాంకు ఉండాలని ఆయన అన్నారు. గతంలో సుప్రీం సోవియట్‌కు తాను సమర్పించిన నివేదిక పాలా తప్పులతో కూడుకున్నదని, అది ప్రజల దృష్టిని మళ్ళించడానికి చేసిందని రిజ్‌కోవ్ అంగీకరించారు.

ఈ మార్పులు ఆర్థికవేత్త అబల్‌కిన్, మైఖేల్ గోర్బచెవ్ వెర్రితలంపులవల్ల వచ్చినవికావని, కానీ సమాజంలో వచ్చిన చాలామార్పులవల్ల మే [illegible] రాజకీయ వాతావరణం మారినందువల్ల వచ్చినవని ఆయన స్పష్టం చేశారు.

అధికారాలను వికేంద్రీకరించి, విధాన నిర్ణయంలో పాత్ర ఉండా[illegible] ఆంధ్రం, స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన రిపబ్లిక్‌ల కోరికమేరకు ఈ నిర్ణయం జరిగినట్లు ఆయన తెలియజేశారు. ఆర్థిక అధికారాల వికేంద్రీకరణమీద ఈ మాతన ఒప్పందం ఆధారపడివున్నది. ప్రజల ఒత్తిడివల్ల సాంఘిక సంక్షేమ కార్యక్రమాలకు ఎక్కువ ప్రాధాన్యత యిస్తున్నారు. ఉపాధికల్పన సమస్యను పరిష్కరించుకోవటంలో, ద్రవ్యోల్బణం నుండి బయటపడడంలో ప్రభుత్వం అల్పాదాయవర్గాలపై ఎటువంటి ఒత్తిడి తీసుకరాదు.

గతంలో జాతీయం చేసిన ఉత్పత్తి సాధనాలన్ని ప్రైవేట్‌పరం చేయడానికి, ప్రాథమిక ఉత్పత్తి అవసరాలైన కరెన్సీ, వస్తు స్టాక్ ఎక్స్ఛేంజీలు వాణిజ్యబ్యాంకులను ఏర్పాటు చేయడానికి సమగ్రమైన పథకాలను తయారుచేస్తున్నారు.

ప్రజల ఆలోచనమేరకు ధరల సంస్కరణల విధానాన్ని తయారుచేస్తున్నారు. దీనికి సంబంధించిన నవరణలను రూపొందిస్తున్నారు. ధరలు పెరగడం అనివార్యమని రిజ్‌కోవ్ నిజాయితీగా అంగీకరించారు. ప్రస్తుతమున్న ధరలను అనుసరించాలా, సవరించాలా అనే విషయాన్ని రిపబ్లిక్‌లే నిర్ణయించుకోవాలని ఆయన తెలిపారు.

37 లక్షలుమింగిన 'ఆపరేషన్ బ్లాక్‌బోర్డ్'

విద్యాపరిజ్ఞానం, సొమ్ము పరిజ్ఞానం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 19: పాఠశాల విద్యాశాఖ ఆధీనంలో వున్న నాన్‌ఫార్మల్ ఎడ్యుకేషన్ ఆపరేషన్ బ్లాక్‌బోర్డు పథకాల క్రింద రాష్ట్రంలో తొమ్మిది జిల్లాలలో బోధనాపరికరాల సరఫరాలో లక్షలాది రూపాయల కుంభకోణం జరిగింది.

ఈ వ్యవహారంపైన విద్యాశాఖ కార్యదర్శి దర్యాప్తు జరిపించాలని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్‌ను ఆదేశించడంతో విద్యాశాఖలో రాష్ట్రస్థాయినుంచి జిల్లాస్థాయివరకూ ఈ కుంభకోణం గురించి తెలిసి, సంబంధం ఉన్న సీనియర్ అధికారులు "చేతులు కాలాక ఆకులు పట్టుకునే" ప్రయత్నాలలో తలమునకలై ఉన్నారు.

రు.37 లక్షల ఖరీదు చేసే నీతికథల చార్టులు సరఫరాకు సంబంధించిన నిధులు మంజూరు రాష్ట్ర ఆర్థిక సంవత్సరం ముగిసే మార్చి 28వ తేదీన లభించిందనీ, మార్చి 31వ తేదీలోగా ఖర్చు చేయకపోతే నిధులు మురిగిపోతాయనే ఆతంతో పలువురు జిల్లా విద్యాశాఖాధికారులు బోధనా పరికరాల సరఫరాదారులకు 28వ తేదీనే కొనుగోలు తాలూకు సొమ్ము చెల్లించినట్లు డ్రాఫ్టులు తయారు చేశారు.

ఇదిలా వుండగా మార్చి 28 నుండి 31వ తేదీలోగా అంతటెద్ద ఎత్తున చార్టులు సరఫరా చేయడం అసాధ్యంకాబట్టి, పరిస్థితిని ఎదుర్కొనేందుకు అధికారులు, సరఫరా కంపెనీవారూ ఒక 'షార్ట్‌కట్' కనుగొన్నారు.

డిఇఓల ఆర్డర్ల ప్రకారం బోధనా పరికరాలు సరఫరా చేసినట్లు సప్లైదారులు 'ఇన్వాయిస్'లు పంపుతారు. దీని ఆధారంగానే సరఫరా కిమ్మత్తుకు 'క్యాష్‌బిల్లులు కూడా జతపరుస్తారు'.

"మీరు సరఫరా చేసిన చార్టులు అందాయని సంబంధిత డిఇఓలు 'ఓకే' సర్టిఫికెట్ ఇస్తారు. దీనితోనే సొమ్ము ముట్టిన రసీదు సరఫరాదారులకు పంపుతారు. తృటిలో పనక్కడందీగా సరుకు సరఫరా చేసినట్లు, అందినట్లు, డబ్బులు చెల్లించినట్లు, డబ్బు ముట్టినట్లు ఒక దానివెంట మరో పత్రం చేతులుమారి తంతుముగిసి మార్చి 31వ తేదీ దాటక ముందే తప్పించుకుంటారు".

ఈ విధంగా మరోకంటికి తెలియకుండా సజావుగా జరిగిపోయింది. కాని అసలుకథ ఇక్కడనుంచి ప్రారంభమైంది. సరుకు అందకపోయినా అందినట్లు రశీదులు జిల్లా విద్యాశాఖాధికారులు జారీ చేసినా సరఫరాదారులు మొండితెగ్యుకుండా త్వరలో సరఫరా చేయాలన్న మాటకు నిలబడి ఇందుకు వర్షాలు తీసుకుంటున్నారు. ఎదురుతిరిగి సరుకు మేం ఇచ్చేశాం పొండి అని అంటే అధికారుల గతి ఏమిటి అన్న ప్రశ్న ఉత్పన్నమయినా అధికారులు వ్యాపారులు గుడ్డిలో మెల్లగా మాటకు కట్టుబడటం చెప్పుతో తగిన విషయం?

ఇంతవరకూ వ్యవహారం అంతా సజావుగానే జరిగింది.

అకస్మాత్తుగా ఒకరోజు సరఫరాదారులకు సొమ్ము చెల్లించవద్దని సంబంధిత డిఇఓలకు టెలిగ్రాములు వంపారు. చెల్లింపులు ఆగిపోయాయి. ఇంత అర్థాంతరంగా పేమెంట్లు ఎందుకు ఆపారో విచారించగా పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్‌కు ఒక పిర్యాదు అందినదట. పిర్యాదుదారుని విచారించగా అసలువంటి వారెవరూ లేరని వెల్లడి అయింది?

ఎవరు ఈ ఆకాశరామన్న విమాపిర్యారు? సరఫరా చేయబడిన చార్టులలో పలు తప్పులున్నాయనీ వాటిని పరిశీలించాలన్నది సారాంశం.

ఈస్థాయిలో డైరెక్టరేట్‌లో ఎవరో మేలుకొని అసలు ఈచార్టులకు ధర చెల్లింపు ఎవరు చేయాలన్నది సందేహం వెలిబుచ్చారు.

పూర్వరంగంలో ఈ చార్టుల కొనుగోలుకు కేంద్ర ప్రభుత్వం 80 శాతం వనరులు ఇస్తుంది. మిగిలిన వ్యయం రాష్ట్రం భరించాలి. అయితే ఈ చార్టులను తనిఖీ చేసిన అధికారులు మరో కేంద్ర ప్రభుత్వ పథకం 'ఆపరేషన్ బ్లాక్‌బోర్డ్' నిబంధనల ప్రకారం కేంద్ర సహాయానికి అర్హత లేనివిగా నిర్ణయించారు. దీనితో ఈ వ్యవహారానికి బ్రేక్ పడింది.

దర్యాప్తు చేయగా అందిన సమాచారం ప్రకారం సరఫరాదారులు తమ బాకీ చెల్లించాలని విద్యాశాఖను కోరగా ఈ వ్యవహారంపై దర్యాప్తు విషయం బైట పడింది.

సరఫరాదారులు తాము జిల్లావారీ స్థానిక టెండర్లద్వారా డి.ఇ.ఓలచే ఎంపికై 'నామినేషన్' పద్ధతికాకుండా సరఫరా చేశామనీ చార్టులలో లోపాలుంటే వారు తెలుపవలసిందని వారిస్తున్నట్లు తెలిసింది.

ఇప్పటికే ఈ లావాదేవీలో నూటికి 90 శాతం సొమ్ము చెల్లించేశారట. మిగిలిన 10 శాతం కోసం జరిగిన రభస రసాభాస అయికూర్చుంది.

సాధారణంగా దొరికితేనే దొంగలవన్నా నానుడి ప్రకారం మార్చి 31వ తేదీ నిధులు మురిగిపోయే ప్రమాదం

(మిగతా 7వ పేజీలో)

వారం-వర్జ్యం

సోమవారం

ప్రతిపదాదిః సం. శ్రావణ మాసం బ. అమావాస్య: వా. 6.09, ఆశ్లేష: వ. 11.56, వర్జ్యం: వా. 11-49 మొదలు 1-24 వరకు.

చిత్రం



రైల్వే రాకపోకలు

జంటనగరాలలో రైళ్ళరాకపోకల వివరాలు

హైదరాబాద్ (బ్రాడ్‌గేజ్)

నెం.	రైలువివరం	పోక	రాక
7054/7053	హైదరాబాద్-మద్రాసు ఎక్స్‌ప్రెస్	మ. 3.15	ఉ. 7.30
325/326	హైదరాబాద్-వరంగల్ ఫాస్ట్‌పాసెంజర్	సా. 5.30	ఉ. 9.50
7429/7430	హైదరాబాద్-తిరుపతి రాయలసీమఎక్స్‌ప్రెస్	సా. 5.00	ఉ. 8.00
6060/6059	హైదరాబాద్-మద్రాసు చార్మినార్ ఎక్స్‌ప్రెస్	సా. 6.30	ఉ. 8.30
7008/7007	హైదరాబాద్-విశాఖపట్టణం గోదావరిఎక్స్‌ప్రెస్	సా. 5.15	ఉ. 6.45
5089/5090	హైదరాబాద్-గోరఖ్‌పూర్ వైపీక్లీఎక్స్‌ప్రెస్	ఉ. 7.40 (బుధ, ఆదివారాలు)	సా. 4.10 (మంగళ, శుక్రవారాలు)
7056/7055	హైదరాబాద్-నరసాపూర్ ఎక్స్‌ప్రెస్	రా. 9.20	ఉ. 6.15
7021/7022	హైదరాబాద్-పాజిరత్ నిజాముద్దీన్ ఎక్స్‌ప్రెస్	రా. 8.00	ఉ. 7.15
7032/7031	హైదరాబాద్-దౌలాయి ఎక్స్‌ప్రెస్	రా. 7.35	ఉ. 6.30
349/350	హైదరాబాద్-పర్లి వైద్యనాథ్ పాసెంజర్	రా. 9.30	ఉ. 9.00
330/329	హైదరాబాద్-పూనే పాసెంజర్	మ. 2.40	మ. 12.00
7085/7086	హైదరాబాద్-బెంగుళూరు సిటీ ఎక్స్‌ప్రెస్	సా. 5.50	ఉ. 9.15
8046/8045	హైదరాబాద్-పూరా ఈస్ట్‌కోస్ట్‌ఎక్స్‌ప్రెస్	ఉ. 7.00	సా. 6.55
7030/7029	హైదరాబాద్-కొచ్చిన్ వైపీక్లీఎక్స్‌ప్రెస్	ఉ. 10.15 (సోమ, శుక్రవారాలు)	మ. 2.25 (బుధ, ఆదివారాలు)
360/359	హైదరాబాద్-వాడి పాసెంజర్	ఉ. 6.00	రా. 12.00

సికింద్రాబాద్ (బ్రాడ్‌గేజ్)

2723/2724	సికింద్రాబాద్-న్యూఢిల్లీ ఆంధ్రప్రదేశ్ ఎక్స్‌ప్రెస్	ఉ. 6.35	సా. 4.50
7406/7405	సికింద్రాబాద్-తిరుపతి కృష్ణాఎక్స్‌ప్రెస్	ఉ. 5.45	రా. 9.05
2120/2119	సికింద్రాబాద్-భువనేశ్వర్ కోణార్క్ ఎక్స్‌ప్రెస్	మ. 12.40	మ. 3.10
7202/7201	సికింద్రాబాద్-గుంటూరు గోల్కొండ ఎక్స్‌ప్రెస్	మ. 2.15	మ. 1.35
7054/7053	హైదరాబాద్-మద్రాస్ ఎక్స్‌ప్రెస్	మ. 3.45	ఉ. 6.40
2102/2101	సికింద్రాబాద్-బొంబాయి మినార్ ఎక్స్‌ప్రెస్	మ. 3.35	మ. 12.15
325/326	హైదరాబాద్-వరంగల్ పాస్ట్‌పాసెంజర్	సా. 6.00	ఉ. 9.05
6060/6059	హైదరాబాద్-మద్రాస్ చార్మినార్ ఎక్స్‌ప్రెస్	రా. 7.00	ఉ. 7.55
7008/7007	హైదరాబాద్-విశాఖపట్టణం గోదావరి ఎక్స్‌ప్రెస్	సా. 5.45	ఉ. 6.00
7048/7047	సికింద్రాబాద్-కాకినాడ [illegible]	రా. [illegible]	[illegible] 7.00
7056/7055	హైదరాబాద్-నరసాపూర్ ఎక్స్‌ప్రెస్	[illegible]	[illegible] 6.15
7021/7022	హైదరాబాద్-పాజిరత్ నిజాముద్దీన్ ఎక్స్‌ప్రెస్	రా. 8.30	ఉ. 6.15
347/348	సికింద్రాబాద్-పర్లి వైద్యనాథ్ పాసెంజర్	ఉ. 8.50	రా. 9.15
351/352	సికింద్రాబాద్-గుంటూరు పాస్ట్‌పాసెంజర్	ఉ. 8.30	సా. 6.45
7033/7034	సికింద్రాబాద్-సిర్‌పూర్‌కాగజ్ నగర్ ఎక్స్‌ప్రెస్	సా. 4.30	ఉ. 11.05
5089/5090	హైదరాబాద్-గోరఖ్‌పూర్ వైపీక్లీఎక్స్‌ప్రెస్	ఉ. 8.10 (బుధ, ఆదివారాలు)	మ. 3.30 (మంగళ, శుక్రవారాలు)
8046/8045	హైదరాబాద్-పూరా ఈస్ట్‌కోస్ట్ ఎక్స్‌ప్రెస్	ఉ. 7.30	సా. 6.10
2732/2731	సికింద్రాబాద్-ఢాకా-కోట పీక్లీ ఎక్స్‌ప్రెస్	మ. 2.20 (మంగళవారం)	ఉ.11.10 (శుక్రవారం)
7030/7029	హైదరాబాద్-కొచ్చిన్ వైపీక్లీ ఎక్స్‌ప్రెస్	ఉ. 10.45 (సోమ, శుక్రవారాలు)	మ. 1.50 (బుధ, ఆదివారాలు)

సికింద్రాబాద్ (మీటర్‌గేజ్)

7597/7598	సికింద్రాబాద్-తిరుపతి వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్	మ. 3.30	ఉ. 9.25
7551/7552	కాచిగూడా-మన్మాడ్ అజంతాఎక్స్‌ప్రెస్	సా. 6.30	ఉ. 10.30
7570/7569	కాచిగూడా-జైపూర్ ఎక్స్‌ప్రెస్	రా. 9.25	ఉ.6.30
7507/7508	సికింద్రాబాద్-కర్నూల్‌టౌన్ తుంగభద్ర ఎక్స్‌ప్రెస్	ఉ. 7.35	రా. 8.20
561/562	సికింద్రాబాద్-మన్మాడ్ పాసెంజర్	ఉ. 5.50	రా. 10.15
7505/7506	సికింద్రాబాద్-గుంతకల్ ఎక్స్‌ప్రెస్	రా. 8.05	ఉ. 6.05
573/574	హైదరాబాద్-నిజామాబాద్ పాసెంజర్	మ. 12.20	ఉ. 9.55
582/581	కాచిగూడా-అజ్మీర్ ఫాస్ట్‌పాసెంజర్	సా. 4.35	మ. 1.15
563/564	కాచిగూడా-మన్మాడ్ ఫాస్ట్‌పాసెంజర్	రా. 10.55	ఉ. 4.00
7591/7592	సికింద్రాబాద్-పూర్ణా ఎక్స్‌ప్రెస్	ఉ. 9.10	సా. 5.25

కాచిగూడ (మీటర్‌గేజ్)

7597/7598	సికింద్రాబాద్-తిరుపతి వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్	మ. 3.55	ఉ. 9.00
7551/7552	కాచిగూడా-మన్మాడ్ అజంతా ఎక్స్‌ప్రెస్	సా. 5.50	ఉ. 11.10
7570/7569	కాచిగూడా-జైపూర్ ఎక్స్‌ప్రెస్	రా. 8.45	ఉ. 7.10
7507/7508	సికింద్రాబాద్-కర్నూలుటౌన్ తుంగభద్ర ఎక్స్‌ప్రెస్	ఉ. 7.52	రా. 7.55
7505/7506	సికింద్రాబాద్-గుంతకల్ ఎక్స్‌ప్రెస్	రా. 8.30	ఉ. 5.30
553/554	కాచిగూడా-శ్రీగాచలం పాసెంజర్	ఉ. 6.10	రా. 9.40
571/572	కాచిగూడా-మహబూబ్‌నగర్ పాసెంజర్	ఉ. 9.25	సా. 5.30
555/556	కాచిగూడా-కర్నూలుటౌన్ పాసెంజర్	సా. 6.05	మ. 12.40
582/581	కాచిగూడా-అజ్మీర్ ఫాస్ట్‌పాసెంజర్	మ. 3.50	మ. 2.00
563/564	కాచిగూడా-మన్మాడ్ ఫాస్ట్‌పాసెంజర్	రా. 10.15	ఉ. 4.40

'దేశం' అధినేతపై వివేకానంద ధ్వజం

నెల్లూరు, ఆగస్టు 19: (నవవార్త): రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘోర పరాజయాన్ని చవిచూసిన తరువాత కూడ పార్టీ అధినేత శ్రీ ఎన్.టి. రామారావు అల్లుళ్ళపట్ల ప్రేమచూపుతూ, వారికే పార్టీలోని కీలకమైన పదవుల్ని అప్పగించి, పార్టీలో కార్యకర్తలపట్ల నవతితల్లి ప్రేమ చూపుతున్నారని మాజీ మంత్రి శ్రీ ఆనం రామనారాయణరెడ్డి సోదరుడు, మాజీ కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షులు శ్రీ ఆనం వివేకానందరెడ్డి ఈ 17న ఇక్కడ ఏర్పాటుచేసిన పత్రికా విలేఖర్ల సమావేశంలో విమర్శించారు. శ్రీ వివేకానందరెడ్డి గత నెలలో పార్టీ అధినేత శ్రీ ఎన్.టి. రామారావుకు పార్టీలో ముఖ్యంగా జిల్లాలో జరుగుతున్న వర్గవిభేదాలు, అంతఃకలహాలు, నిజమైన కార్యకర్తలకు జరుగుతున్న అన్యాయం తదితర అంశాల్ని పొందుపరుస్తూ ఒక లేఖ వ్రాసారు. ఆ లేఖలోని సారాంశం కొన్ని పత్రికల్లో వెలువడటాన్ని క్రమశిక్షణారాహిత్యంగా భావించిన అధిష్ఠానవర్గం ఆయనకు ఈ నెల 10వ తేదిన ఒక తాఖీదు పంపింది. ఆ తాఖీదులో వారంరోజుల్లో సంజాయిషీ కోరింది. వారంరోజుల గడువు శుక్రవారంతో పూర్తికావడంతో శ్రీ వివేకానందరెడ్డి పత్రికా విలేకర్ల సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తాను పార్టీ అధినేతకు పంపిన ఉత్తరం లీక్ అయిందని సంజాయిషీ కోరడం అర్థరహితమని, తాను పత్రికలకు ఆ లేఖ వివరాలు చెప్పలేదని, ఒకవేళ చెప్పినా తప్పిదం ఏమిటని ఆయన ప్రశ్నించారు. తెలుగుదేశం ఆవిర్భావం జరిగిన కొత్తలో శ్రీ రామారావుకు పత్రికలే వివాహాల్లా వినిపించే ఆయనకు పెద్ద పత్రాలాన్ని తెచ్చి పెట్టాయని, ఆయన స్నానంచేస్తున్నట్లు, బట్టలు వుతుక్కొంటున్నట్లు ఫోటోల్ని పత్రికలే ప్రచురితం చెయ్యగా అవన్నీ తప్పిదాలు కానప్పుడు, తాను పంపిన లేఖ బహిర్గతం కావడంలో తప్పు ఏమిటని ఆయన తమ నాయకుడు శ్రీ రామారావును సూటిగా ప్రశ్నించారు. పార్టీ గత ఎన్నికల్లో పరాజయాన్ని చవిచూసిన అనంతరం తెలుగుదేశం పార్టీ జరుపుకొన్న "మిసీ మహానాడు"లో, పార్టీ అధినేత శ్రీ రామారావు ఎన్నికల్లో తమ పార్టీ పరాజయానికి జరిగిన పొరపాట్లను కార్యకర్తలు తెలియజేయాలని ఇచ్చిన పిలుపుపై స్పందించిన తాను తమ నాయకుడికి లేఖ వ్రాసానని, ఇందుకు షోకాజ్ నోటీస్ జారీ చేయడం ఆశ్చర్యంగావుందని శ్రీ వివేకానందరెడ్డి అన్నారు. తనకు షోకాజ్ నోటీస్ ఇవ్వడమేకాకుండా తనను హైదరాబాద్ రావాల్సిందిగా శ్రీ చంద్రబాబునాయుడు నాలుగు సార్లు ఫోన్‌ద్వారా ఆహ్వానించారని శ్రీ వివేకా పేర్కొన్నారు.

స్వేచ్ఛకు సంకెళ్లు

తెలుగుదేశం పార్టీ గత ఎన్నికల్లో పరాజయానికి గల కారణాల్ని తెలియజేస్తూ లేఖ వ్రాసినందుకు అధిష్ఠానవర్గం షోకాజ్ నోటీస్ జారీ చేయడం నిజంగా స్వేచ్ఛకు సంకెళ్లు బిగించడమేనని శ్రీ వివేకానందరెడ్డి అభిప్రాయపడ్డారు. తాను పార్టీ అధినేతకు వ్రాసిన వుత్తరంలో పార్టీలో ప్రజాస్వామ్య విలువల్ని పునరుద్ధరించమని కోరానేకాని, తనకు పదవులు కట్టబెట్టమని యాచించలేదని ఆయన తెలిపారు. అలాగే అన్న పదేపదే చెప్పే ఆత్మ పరిశీలన చేసుకోమని కోరానేగాని, ఆత్మను తాకట్టు పెట్టుకోమని తాను శ్రీ రామారావును కోరలేదని ఆయన అన్నారు. ఇందుకు తాను సంజాయిషీ చెప్పుకోవాలని అధిష్ఠానవర్గం కోరడం విడ్డూరమని, తాను ఏంతప్పుచేస్తే సంజాయిషీ చెప్పుకోవాలని ఆయన ప్రశ్నించారు.

ఆశ్రిత పక్షపాతం

గత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టికి జరిగిన పరాజయానికి గల కారణాల్ని అవగాహన చేసుకొని పార్టీలో బందుప్రీతి, ఆశ్రితపక్షపాతానికి తావివ్వకుండా తిరిగి తెలుగుదేశం పార్టికి పునరుజ్జీవం కలిగించవలసిన సమయంలో తిరిగి శ్రీ రామారావు ఆయన అల్లుడు శ్రీ దగ్గుపాటి వెంకటేశ్వరరావుకు 'తెలుగు యువత' అధ్యక్షపదవి, మరో అల్లుడు శ్రీ చంద్రబాబునాయుడుకు తెలుగుదేశం పార్టీ పెత్తనాన్ని అప్పగించారని శ్రీ వివేకా ఆరోపించారు. అలాగే ఆరు జిల్లాలకు నూతనంగా ఏర్పాటుచేసిన సమన్వయ కమిటీల్లో శ్రీ దగ్గుపాటి, శ్రీ చంద్రబాబు, శ్రీ ముద్దు కృష్ణమనాయుడు సభ్యులుగా వుండటం అందుకు ప్రత్యక్షసాక్ష్యాలని ఆయన తెలిపారు. పార్టీ అధినేతతోనే ఆయన కుటుంబసభ్యులు పరిపాలన సాగించాలన్న భావనవుందని, అలాగే ఆత్మాభిమానం చంపుకొన్న దాసానుదాసులు ఆ పార్టీలో వుండాలన్నదే శ్రీ రామారావు అభిమతంగా తోస్తుందని శ్రీ వివేకానందరెడ్డి తమ పార్టీ అధినేతపై విమర్శలు గుప్పించారు.

రైతుయువకుని దారుణహత్య

జమ్మలమడుగు, ఆగస్టు 19:

మైలవరం మండల పరిధుల్లోని నవాబుపేట గ్రామంలో గత బుధవారం తెల్లవారుజామున జి.బత్తల చౌడప్ప అనే 18 ఏండ్ల యువకుడు తన పొలంవద్ద నిద్రిస్తుండగా, అతని ప్రత్యర్థులని భావిస్తున్న వారు దాడిచేసి అతి దారుణంగా పొడిచి చంపారు. ఈ హత్యకు బోయరాముని పల్లె గురప్ప, అతని మరో యిద్దరు అనుచరులు కారణమని తలమంచి పట్టణ పోలీసులకు ఫిర్యాదు అందినట్లు తెలిపారు. గొర్రె విషయంగా వచ్చిన తగాదాయే చౌడప్ప హత్యకు కారణమై వుండుందని పోలీసులు భావిస్తున్నారు. కేసు దర్యాప్తులో వుంది.

"రంజని-కుందుర్తి అవార్డు"

హైదరాబాదు, ఆగస్టు 19:

ఎ.జి. కార్యాలయం తెలుగుసాహితీ సమితి 'రంజని-కుందుర్తి' అవార్డును ఉత్తమ కవితలకు ప్రదానం చేస్తుంది. యోగ్యతాపత్రం, నగదు బహుకరణవుంటాయి. కవితలు కార్యదర్శి పేర వచ్చే నెల 30 లోగా పంపాలి.

వైజాగ్‌లో అక్టోబరులో స్వాతంత్ర్యయోధుల మహాసభ

ఎ.పి. స్వాతంత్ర్యసమరయోధుల సమితి కార్యవర్గం ఈ నెల 9న విశాఖపట్టణంలో సమావేశమైనది. అక్టోబరు మొదటివారంలో రాష్ట్రస్థాయి మహాసభలు జరపాలని నిర్ణయించారు. శ్రీ త్రివుదాన రావుదాసు అధ్యక్షతన ఆహ్వాన సంఘం ఏర్పాటయింది. సభ్యులను ఆయన కో-ఆప్ట్ చేసుకోవచ్చు.

ఉప్పల్ కౌన్సిల్‌కు గోడగడియారం బహుకరణ

ఉప్పల్, ఆగస్టు 19:

మున్సిపల్ మాజీ ఉపాధ్యక్షులు శ్రీ సందయ్య ఒక గోడగడియారాన్ని పురపాలక కార్యాలయానికి బహుకరించారు. 17న జరిగిన కౌన్సిల్ సమావేశంలో కమీషనరు శ్రీ సి. జనార్దనరావుకు స్వయంగా అందజేశారు. దానిని గోడకు సిబ్బంది బిగించారు. సభ్యులు శ్రీ బుచ్చన్నగౌడ్, శ్రీ పరమేశ్వరగౌడ్, శ్రీ నారాయణ మాట్లాడుతూ శ్రీ సందయ్యను అభినందించారు.

గ్రామీణాభివృద్ధిలో పురోగమనం

కరీంనగర్ దే ప్రథమస్థానం

కరీంనగర్, ఆగస్టు 19: (నవవార్త) బ్యాంకుల సహకారంతో జిల్లాలో గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా చేపట్టిన కార్యక్రమాలు రాష్ట్రంలో ఇతర జిల్లాలకంటే కరీంనగర్ ప్రథమస్థానంలో ఉన్నదని జిల్లా కలెక్టర్ శ్రీ ప్రభాకర్ డి.థామస్ అన్నారు. ఆయన 44వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పతాకావిష్కరణ అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా ఇప్పటివరకు 14,960 మంది పేదలకు 201 లక్షల రూపాయలు సబ్సిడీ రూపంలో 2,270 మందికి 101 లక్షల రూపాయలు పాస్మా పథకం క్రింద ఆర్థిక సహాయం అందజేశామని అన్నారు. వ్యవసాయశాఖ 128 లక్షల రూపాయల అంచనాలతో వరి, మొక్కజొన్న, నూనెగింజల పంటలు అభివృద్ధి చేయుటకై ఖరీఫు ప్రణాళిక తయారు చేసి సన్నకారు, చిన్నకారు రైతులకు కావలసిన విత్తనాలు, ఎరువులు సరఫరా చేస్తున్నదని ఆయన తెలిపారు.

రాష్ట్రంలోని కౌరుదల అభివృద్ధి సంస్థ ద్వారా జిల్లాలోని వివిధ మండలాల్లో 65 గొట్టపు బావులు, 54 బోరుబావులు, 16 ఊటబావులు, 2 ఎత్తిపోతల పథకాల ద్వారా 6,500 ఎకరాలకు నీటి సౌకర్యం కల్పించడం జరిగిందని కలెక్టర్ చెప్పారు. వైద్య శాఖ ద్వారా కుటుంబ సంక్షేమం, చిన్న పిల్లల కార్యక్రమాలు నిర్వహిస్తూ, ఇంతవరకు 4,500 ఆపరేషనులు చేయటం జరిగిందని ఆయన తెలిపారు. ఇటీవల రాష్ట్రంలో సంభవించిన తుఫాను ప్రాంతాలకు 6గురు సభ్యులుగల 4 వైద్య నిపుణుల బృందాలను 67 మంది పారాలీడ్లను పంపించి వైద్య సహాయం అందించడమేగాక 11,27,880 రూపాయలు, 2,400 రెడీమేడ్ ఇతర బట్టలను సేకరించి తుఫాను బాధితులకు పంపడం జరిగినదని శ్రీ థామస్ తెలిపారు.

పారిపరాలశాఖ ద్వారా జిల్లాలో 4,44,580 ఆకుపచ్చార్డులు, 1,63,360 పసుపు పచ్చకార్డులు వున్న వినియోగదారులకు 74 వేల క్వింటాళ్ల భియ్యం, 10,785 క్వింటాళ్ళ పంచదార, 3,500 క్వింటాళ్ళ గోధుమలు, 1,820 లీటర్ల కిరసనాయిల్ సరఫరా చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు.

జిల్లా పరిశ్రమల కేంద్రంనకు 440 చిన్న తరహా పరిశ్రమల స్థాపన లక్ష్యంకాగా 66 లక్షల 71 వేల రూపాయల పెట్టుబడితో 110 పరిశ్రమలు స్థాపించి 360 మందికి ఉపాధి కల్పించడం జరిగిందని ఆయన తెలిపారు. స్టేట్ కార్ సంస్థ ద్వారా 1590 వృత్తిదనివారలకు ఆర్థిక సహాయం, 300 మందికి శిక్షణ పదుపాయం కల్పించినట్లు శ్రీ థామస్ తెలిపారు. సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా 78 బాలుర 17 బాలికల హాస్టళ్ళు నిర్వహిస్తున్నామనీ వీటి నిర్వహణకు 152 లక్షల రూపాయలు విడుదల చేయడం జరిగిందని ఆయన తెలిపారు. షెడ్యూల్డ్ కులాల విద్యార్థులకు ఉపకారవేతనాలు ఇచ్చుటకై 43 లక్షల 82 వేల ఖర్చు చేసినట్లు ఆయన చెప్పారు. జిల్లాలో 3 గురుకుల విద్యాపాఠశాలలు నిర్వహించుచుండగా, 13 గిరిజన హాస్టళ్ళు, 7 గిరిజన ఆశ్రమ పాఠశాలలున్నాయనీ, గిరిజన విద్యార్థులకు వసతి, భోజన, పాఠ్య, నోటు పుస్తకాలు, రెండు జతల బట్టలు ఉచిత సరఫరాకై 36 లక్షల 76 వేలు ఖర్చు చేయబడుచున్నదని ఆయన తెలిపారు.

ఈ సంవత్సరం 2,200 మంది వితంతువులకు ఫించను క్రింద 13.11 లక్షలు, 10,500 మందికి వృద్ధాప్యపు ఫించనుల క్రింద 33.56 లక్షలు, 24,500 మంది భూమిలేని వితంతువులకు ఫించను క్రింద 13.11 లక్షల రూపాయలను 10,500 మందికి వృద్ధాప్యపు ఫించను క్రింద 33.56 లక్షలు భూమిలేని పేదలకు ఆర్థిక సహాయం అందించినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో అనేక సంక్షేమ పథకాల ద్వారా అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు పథకాల అమలుకు అధికారులు ఎంతో సహకరిస్తున్నందుకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.

గుడివాడలో బందిపోటు

గుడివాడ, ఆగస్టు 19: (నవవార్త) శ్రావణ శుక్రవారం లక్ష్మీపూజ నిమిత్తం బాంబ్ లాకర్ నుండి తెచ్చి ఇంట్లో పెట్టిన రెండున్నర లక్షల విలువయిన నగలు బందిపోట్లు దోచివేసిన సంఘటన శుక్రవారం తెల్లవారుజామున వెలుగులోకి వచ్చింది.

స్థానిక విశ్వభారతి విద్యానికేతన్ అధిపతి శ్రీ పొట్లూరి శ్రీ మన్నారాయణకు చెందిన నివాసగృహంపై నేటి తెల్లవారుజామున ఆరుగురు బందిపోట్లు నక్సలైట్లు పేరుతో దాడి జరిపి దోపిడీ చేశారు.

ముందుగా దుండగులు శ్రీ మన్నారాయణ తల్లి సీతామహాలక్ష్మమ్మ (70) వరండాలో నిద్రిస్తూ ఉండగా ఆవిడను నాయుపరిచి తాళం చెవితీసుకుని ఇంటిలోని క్రిందిభాగం మొత్తం వెతుకుతుండగా ఏమీ దొరకలేదు. అప్పుడు సుమారు ముగ్గురుగంటలకు స్కూలు హాస్టలులో నిద్రించి ఇంటికి వస్తున్న శ్రీ మన్నారాయణను దుండుగులు గమనించి ఆయనను చుట్టుముట్టి కత్తులతో బెదిరించి మేము నక్సలైట్లం, డబ్బు, తాళాలని అడగడంతో శ్రీ మన్నారాయణ నాదగ్గర ఏమీ లేదు. మేము వామపక్షవాదులు కలవారమే కావాలంటే సాహిత్యం కూడా చూడండి అంటూ వంక పెట్టే ప్రయత్నం చేశారు. అయినా నక్సలైట్ల పేరుతో ఉన్న దుండగులు ఆయనను బెదిరించి మేడ పైభాగంలో నిద్రిస్తున్న కుటుంబ సభ్యుల దగ్గరికి వెళ్లారు.

తండ్రిని కత్తితో బెదిరిస్తున్న దుండగులను గమనించిన శ్రీ మన్నారాయణ కుమారుడు రఘుబాబు స్పృహ కోల్పోవడంతో ఒక దుండగుడు రఘుబాబు ముఖంపై నీళ్లుచల్లి మంచినీరు త్రాగించి తేరుకున్న తరువాత బీరువా తాళం చెవులు తీసుకుని బీరువాలోని వందకాసుల బంగారు నగలు తన్కరించారు. స్త్రీలమెడలో ఉన్న మంగళసూత్రాలు, చిన్నపిల్లలనగలతో సహా మొత్తం మెలలో కట్టుకుని ఉన్న సంచిలో వేసుకుని దుండగులు పరారయినట్లు తెలుస్తోంది.

ఈ సంఘటనను అలికిడి ద్వారా గ్రహించిన ఎదురింటి వ్యక్తి ఎ.ఎస్.ఆర్. కళాశాల అధ్యాపకుడు శ్రీ ఎ. పరంధామరావు పోలీసు స్టేషన్‌కు ఫోన్‌లో తెలుపగా పోలీసులు విశ్వభారతి విద్యానికేతన్ వద్దకు వెళ్లి విచారించి ఇంటిని వెతికి పట్టుకుని చేరేసరికి దొంగలు పలాయనం చిత్తగించారు.

అనంతరం పోలీసు సూపరింటెండెంట్ ఇతర అధికారులు విచారణ ప్రారంభించారు. నేటి ఉదయం ప్రత్యేకంగా తెచ్చిన పోలీసు కుక్కలతో నాలింపు జరుపగా జాగిలం మాగంటి రెసిడెన్షియల్ స్కూలుమీదుగా టి.టి.డి. కళ్యాణమండపం మీదుగా ఒక కారుస్టాండు సమీపంలో ఉన్న శివాలయం వద్దకు వెళ్లి ఆగినట్లు తెలిసింది.

ఈ విధమైన బందిపోట్ల దొంగతనాలు గుడివాడలో జరగడంతో పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

షేకి జఫరుల్లా

కాంగ్రెస్ మైనారిటీసెల్ నూతన కార్యదర్శి

హైదరాబాద్, ఆగస్టు 19:

ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ కమిటీ మైనారిటీసెల్ కార్యదర్శిగా, గా, శ్రీ షేక్‌జఫరుల్లా (బాబీమ్) ను నియమించినట్లు, యువజన కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, శ్రీ పి. సుధీర్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ, మైనారిటీల అభివృద్ధికి కార్యదర్శిగా తనవంతు కృషిచేస్తానని శ్రీ షేక్ తెలిపారు.

దినఫలం

సోమవారం 20-8-1990

- గంటల పంచాంగం

శ్రీ ప్రమోదనామ సం. శ్రావణమాసం, బ. అమావాస్య : సోమవారం.

1990 సంవత్సరం ఆగస్టు 20, సోమవారం, సోమ: బ. అమావాస్య : సా. 6-09, ఆశ్లేష : ప. 11-56, వర్జ్యం: రా. 11-49 మొదలు 1-24 వరకు.

1990 సంవత్సరం ఆగస్టు 21, మంగళవారం, మంగళ: శు. పాడ్యమి : సా. 5-18, మఘ : ప. 11-41, వర్జ్యం: సా. 7-46 మొదలు 9-23 వరకు.

మేషం : వృత్తికాధిపతులకు, పాత్రికేయులకు, పంపిణీదారులకు అనుకూలం. సుఖశాంతులు, ఆదాయమందు పెంపు, ఆప్త సమాగమం, అనుకూల దినమే.

వృషభం : సభాగౌరవమున్నది. పదిమందిలో ప్రతిష్టయున్నది. క్రయవిక్రయలాభం, ఉత్తరాల మూలంగా అనుకూలం. దూర ప్రాంతాలకు వెళ్లాలనే యత్నం సానుకూలమవుతుంది.

మిధునం : పాత్రికేయులకు, పంపిణీదారులకు, గాయకులకు, రాజకీయవేత్తలకు, భారీ వ్యాపారం చేసేవారికి అనుకూలం, వ్యవహార విజయం.

కర్కాటకం : ధనలోపం లేదు. వ్యాపారలోపం లేదు. ఆరోగ్యరీత్యా జాగరూకత అవసరం. స్థితియందు మార్పు చెప్పవచ్చు. పదిమంది ఎదురుతిరుగవచ్చు. ఎంత జాగ్రత్తగా ఉంటే అంత మేలు.

సింహం : అభివృద్ధికరమైన మార్పు రానున్నది. ఆదాయమున్నది. రాజకీయంగా అనుకూలం. విద్యావేత్తలకు సహాయమున్నది. అభివృద్ధికరమైన మార్పు రావచ్చు.

కన్య : విరోధి వర్గమున్నది. ఎంత జాగ్రత్తగా సంచరిస్తే అంత మేలు. అయినవారి సంబంధం నిశ్చయం కావచ్చు. ధనలోపం లేదు. ప్రసిద్ధుల స్నేహం లభ్యం కానున్నది.

తుల : వృత్తియందు పెంపు, ఆదాయవృద్ధి, బంధుమిత్ర సమాగమం. రాజకీయంగా అనుకూలత, కళా సాహిత్య రంగాన అభివృద్ధి, గ్రహించాలి.

వృశ్చికం : 'శని' క్రమంగా అనుకూలుడుగానున్నాడు. శుక్ర రవి, గ్రహాలు అనుకూలురే. ఆత్మీయుల సహాయమున్నది, ఆదాయమున్నది. బంధు మిత్ర సహాయమున్నది.

ధనుస్సు : దినమంతా మేలే, రాబడికి లోపం లేదు. అయితేనేం? అధికంగా వ్యయించవలసిన సమయంగా గ్రహించండి. పంపిణీదారులకు మేలు.

మకరం : శుభ సమయం. 'శని' కొంతలో కొంత మేలు. 'గురు, రవి' గ్రహాలు అనుకూలురు. సభా గౌరవమున్నది. అపూర్వ వస్తుసేకరణకు సదవకాశం.

కుంభం : సజ్జన సాంగత్యం, ఆదాయవృద్ధి, పదిమందిలో ప్రతిష్ఠ, నూతన మిత్ర సమాగమం, సుఖశాంతులు, దూర ప్రయాణ సూచిత దినం.

మీనం : మిత్ర వర్గమున్నది. ఆదాయమున్నది. ప్రజారంగాన ప్రసిద్ధియున్నది. రాజకీయ వాదులతో పరిచయమున్నది. ఆదాయలోపం లేదు.

-విద్వాన్ కోటసత్యరంగయ్యశాస్త్రి

సాహితి స్రవంతి ఆధ్వర్యంలో సాలూరులో జరిగిన సాహిత్య సభలో ప్రముఖ కథా రచయిత శ్రీ చాసోని విశాఖపట్టణం కార్మిక న్యాయస్థానం జడ్జి శ్రీ భంజ్‌దేవ్ దుశ్శాలువతో సన్మానిస్తున్న దృశ్యం. సాహితి స్రవంతి అధ్యక్షులు శ్రీ చివుకుల రామమోహన్ కూడా చిత్రంలో ఉన్నారు.

తెలుగు కథకు తగిన గుర్తింపులేదు: చాసో

సాలూరు, ఆగస్టు 1 (నవవార్త): సాహితి స్రవంతి వారి ఆధ్వర్యంలో ఇక్కడ సాహిత్యసభ జరిగింది. ఈ సమావేశంలో ప్రముఖ కథారచయిత, అ.ర.సం. అధ్యక్షులు శ్రీ చాగంటి సోమయాజుల (చా.సో.)కు సన్మానం జరిగింది.

శ్రీ సోమయాజులు సమావేశంలో మాట్లాడుతూ ఆధునిక సాహిత్యంలో సామాజిక రుగ్మతలమీద తిరుగుబాటు కనిపిస్తోందని ఈ సాహిత్యం 1918లోనే ప్రారంభం అయిందని ఆయన అన్నారు. అయితే తెలుగు కథలకు, ఆధునిక సాహిత్యానికి రావలసినంత గుర్తింపురాలేదని చాసో విచారం వెలిబుచ్చారు.

సాహితి స్రవంతి తరపున విశాఖపట్టణం కార్మిక న్యాయస్థానం న్యాయమూర్తి శ్రీ ఎ.పి. భంజ్‌దేవ్ శ్రీ చాసోని దుశ్శాలువతో సత్కరించారు. సాహితి స్రవంతి అధ్యక్షులు శ్రీ చివుకుల రామమోహన్ జ్ఞాపికను బహూకరించారు.

సభకు శ్రీ బి.ఎస్.ఎస్. మూర్తి అధ్యక్షత వహించారు. చివరగా శ్రీ ఎస్.ఎల్. నరసింహం వందన సమర్పణ చేశారు.

కార్మికనాయకునిపై తప్పుడు ప్రకటనలుతగవు

హైదరాబాదు, ఆగస్టు 19:

మాజీమంత్రి ప్రస్తుత శాసనసభ్యులు శ్రీ పి.జనార్దన్‌రెడ్డిపై కొంతమంది స్వార్థపరులు చేస్తున్న తప్పుడు ప్రకటనలు మానుకోవాలని ముషీరాబాద్ వార్డ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి శ్రీ కట్ట నారాయణ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ప్రజల శ్రేయస్సుకు, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న నాయకునిపై ప్రకటనలు చేయడంతగదని, తెలుగుదేశం

సూపర్-డూపర్ విమానాలు!

ఆకాశంలో అమితవేగంగా దూసుకుపోయే ప్రయాణీకుల విమానం "కంకార్డ్" ఒక్కటే. ఈ విమానం తొలగింపుకి ఇంకా 21 సంవత్సరాలు అయింది. పర్యావరణ సంబంధమయిన, ఆర్థిక సంబంధమయిన సమస్యలు ఎన్నో తల ఎత్తడంతో ఈ సూపర్ సోనిక్ విమానాలను దాదాపు ఉపసంహరించవలసినంత పరిస్థితి ఏర్పడింది. దీని స్థానంలో కొత్త సూపర్-సోనిక్ విమానాన్ని నిర్మించాలంటే మళ్లీ అవే సమస్యలు తలఎత్తుతాయేమోనని ఉత్పత్తిదారులు భయపడుతున్నారు. "కంకార్డ్" ప్రయాణం చేస్తూ వుంటే విపరీతమయిన శబ్దం వస్తుంది. దీనితో వర్షపు కాలుష్యం ఏర్పడుతోంది. అదే కాకుండా వాణిజ్యపరంగా యిది అంత లాభసాటిగా కూడా కనిపించడం లేదు. దీని ఇంజన్‌ల నుంచి వెలువడే పొగల వల్ల ఓజోన్ పొరకు హాని కలుగుతోందని పర్యావరణ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. కొత్త అల్ట్రా సూపర్- సూపర్-సోనిక్ విమానాన్ని నిర్మించేవారు ఈ సమస్యలను నివారించి అధిగమించవలసి వుంటుంది. ఫ్రెంచి, బ్రిటిష్ ప్రభుత్వాలు "కంకార్డ్" స్థానంలో కొత్తరకం ప్రయాణీకుల విమానాన్ని నిర్మించి మళ్లీ చేతులు కాల్చుకోవాలనుకోవడం లేదు. కంకార్డ్ వల్ల రెండు ప్రభుత్వాలు 200 కోట్ల డాలర్ల పెట్టుబడి ఖర్చులను "రైటాఫ్" చేయవలసి వచ్చింది. అయితే ఫ్రెంచి విమాన నిర్మాణ సంస్థ ఎయిరోస్పేషియేల్, బ్రిటిష్ విమాన నిర్మాణ సంస్థ బ్రిటిష్ ఎయిరోస్పేస్‌లు మాత్రం కొత్త రకం విమానం గురించి పరిశోధనలు జరపడానికి పూనుకుంటే తప్పదు! ఎడ్వాన్స్‌డ్-సూపర్ సోనిక్ ట్రాన్స్‌పోర్ట్ (ఎ.ఎస్.టి.) అనే పేరు గల ఈ కొత్త రకం విమానాలు వాణిజ్యపరంగా లాభంగా వుండగలవని తేలితే వీటి నిర్మాణాన్ని ప్రారంభిస్తారట! కొత్త విమానం కంకార్డ్ కన్నా రెండు రెట్లు ఎక్కువ దూరం వెడుతుంది. సుమారు రెట్లు ఎక్కువ మంది ప్రయాణీకులను తీసుకువెడుతుంది. సబ్‌సోనిక్-విమానాల ధరల కన్నా కొంచెం ఎక్కువ రెట్లు వీటికి వుంటాయి. ఇదిలా వుండగా అమెరికాకు చెందిన గల్ఫ్ స్ట్రీమ్ సంస్థ, సోవియట్ యూనియన్‌కు చెందిన టి.టి.-మశోయి డిజైన్ బ్యూరో కలిసి సూపర్‌సోనిక్ - బిజినెస్ జెట్ (ఎస్.ఎస్.బి.జె.)ను నిర్మించాలని అనుకుంటున్నాయి. ఈ విమానాలకు కావలసిన ఇంజన్లను బ్రిటిష్ రోల్స్ రాయిస్ సంస్థ, సోవియట్ బ్యూరో ఇంజన్ డిజైన్ సంస్థ కలిసి తయారు చేస్తాయట! - అప్పుడే మరి మూడు వరకల ఇంజన్ల గురించి ప్రయోగాలు ప్రారంభిస్తాయి. ఈ విమానంలో 42 నుంచి 18 వరకు ప్రయాణం చేయవచ్చు. దీని నిర్మాణానికి 500 మిల్లియన్ డాలర్లు ఖర్చవుతుంది. ఇది ధ్వనివేగాన్ని రెట్టింపు వేగంతో ప్రయాణం చేస్తుంది. గంటకు 1200 మైళ్లదూరం వెడుతుంది! ఇది కంకార్డ్ వేగం కన్నా పదిలు తాపం ఎక్కువ! ఇది ఏకధాటిగా 8045 కిలోమీటర్ల దూరం వెళ్ళగలదట! తూర్పు బరోపాలోను, పసిఫిక్ ప్రాంతంలోను పెద్ద పెద్ద వాణిజ్య, పారిశ్రామిక సంస్థలు మరాంటి విమానాల వాడకాన్ని అధికం చేయవలసి వస్తే ఈ కొత్త రకం విమానాలకి మంచి గిరాకీ ఏర్పడగలదనుకుంటున్నారు.

అమెరికాకు చెందిన లోయింగ్ విమాన సంస్థ మెక్‌డోనెల్ విమాన సంస్థ కలిసి అల్ట్రా సూపర్ సోనిక్ విమానాలను తయారు చేయడానికి పథకాలు వేస్తున్నాయి!

అయితే ఈ విమానాలు సృష్టించే సోనిక్ ధ్వని వల్ల ఓజోన్ పొరకు దెబ్బతగలకుండా వుండాలి. ఇది చాలా కష్టమయిన విషయం. ఎందుచేతనంటే అమితవేగంతో దూసుకుపోయే విమానాల నుంచి సోనిక్ శబ్దం తప్పకుండా వస్తుంది. ఈ శబ్దాన్ని వీలయినంత వరకు తగ్గించడానికి విమాన నిర్మాణ సంస్థలు ప్రయత్నాలు చేస్తున్నాయి. దీని కన్నా రసాయనిక కాలుష్య ప్రమాదం ఎక్కువగా వుంది.

భూమికి ఎగువన 70 వేల అడుగులు నుంచి ఇక్కడ అడుగుల వరకు వుండే ఓజోన్ పొర గుండానే కొత్త సూపర్‌సోనిక్ విమానం ప్రయాణం చేయవలసి వుంది. ఈ విమానం ఇంజన్ల నుంచి వెలువడే నైట్రోజన్ ఆక్సయిడ్స్ వల్ల ఓజోన్ పొరకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉంది. అందుచేత ఈ పొగను నివారించే పద్ధతులను కనుగొనవలసి వుంది. అమెరికా దాటీకు ఎలుగో నాటెక్స్ సంస్థ ఈ సమస్యను యిప్పుడు కూలంకషంగా పరిశీలిస్తోంది. కంకార్డ్ విమానాన్ని నిర్మించినప్పుడు ఓజోన్‌పొరకు దానివల్ల ప్రమాదం ఏర్పడుతుందని ఎవరూ ఊహించలేదు. అది 52 వేల నుంచి 55 వేల అడుగుల ఎత్తులో ఎగురుతూ నైట్రోజన్ ఆక్సయిడ్‌ని విపరీతంగా వదులుతూ ఓజోన్ పొరకు ఎనలేని నష్టాన్ని కలిగిస్తోందని ఆ తరువాత పర్యావరణ శాస్త్రవేత్తలు కనుగొన్నారు.

విశ్వదర్శనం

ఆఫ్రికన్ దేశాల అప్పు!

ఆఫ్రికాలోని 49 పర్యవసాన దేశాలలో ప్రతి పురుషుడు, ప్రతి స్త్రీ, ప్రతి శిశువు బయటి ప్రపంచానికి సగటున 440 డాలర్ల మేరకు బకాయిపడి వున్నారట! ఇది వారి వార్షిక తలసరి ఆదాయం కన్నా కొంచెం తక్కువట!

సమురు ఉత్పత్తి దేశాల సంస్థకు సంబంధించిన అంతర్జాతీయ అభివృద్ధి నిధి తాజా నివేదికలో ఈ విషయం వెల్లడయింది. మొత్తం ఈ 49 ఆఫ్రికన్ దేశాలు కలిసి ఇతరదేశాలకు చెల్లించవలసిన ఋణం 1988 సంవత్సరాంతానికి 24,100 కోట్ల డాలర్ల మేరకు వుందట! 1995 నాటికి ఇది 31,500 కోట్ల డాలర్లకు చేరుకోగలదని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఆఫ్రికన్ దేశాలు ఏటా 3,100 కోట్ల డాలర్ల మేరకు ఋణ తీర్మానాన్ని చేస్తున్నాకూడా అప్పు పరిమాణం పెరుగుతూనే వుంటుంది. నవోకాకు దక్షిణంగా వున్న 44 ఆఫ్రికన్ దేశాలు 1989లో 1,800 కోట్ల మేరకు ఋణ తీర్మానం చేయవలసి వుంది. కాని 1,100 కోట్ల డాలర్ల మేరకే అవి చెల్లించగలిగాయి. మిగతా అప్పులు తీర్చేదెప్పుడో! -వి.ఆర్

"బత"కోసం 56 వేలడాలర్లు!

జీవిత భాగస్వామి కోసం అందులోనూ రామచిలుక వంటి పక్షి భాగస్వామిని సంపాదించడం కోసం 56 వేల డాలర్లను ఎవరయినా ఖర్చు పెడతారా? కాని అరుదయిన పక్షులను సేకరించే వారు యింత మొత్తాన్ని ఖర్చు పెట్టడానికి ముందుకు వస్తున్నారు. బ్రెజిల్‌లోని బాహియా రాష్ట్రం అడవులలో పాడుగు తోక నీలిరంగు చిలుకలు యిదివరలో చాలా వుండేవి. యిప్పుడు ఒకే ఒక చిలుక బ్రతికి వుంది. దీనిని "స్పిక్స్ మకావా" చిలుకా అని స్థానికులు పిలుస్తారు. యిది చాలా అరుదయిన పక్షి! దీనికి "తోడు"గా ఆ జాతికి చెందిన మరో చిలుకను సంపాదించడానికి పక్షి సంరక్షణ సమితి ఎన్నో ప్రయత్నాలు చేసి విఫలమయి, చివరకు మరో పక్షితో దానికి జత కలిపింది. ఈ బలవంతపు దాంపత్యం ఎంత కాలం సాగుతుంది? అందుచేత అసలు జత కోసం అన్వేషణ ప్రారంభించారు. బ్రెజిల్‌లో అరుదయిన పక్షుల సేకరణదారుల వద్ద ఇలాంటి చిలుకలు 15 వరకు వున్నాయి. వాటిలో ఒక దానిని తమకు అప్పగించవలసిందిగా పక్షి సంరక్షణ సమితి విజ్ఞప్తి చేసింది. పక్షుల సేకరణదారులు తక్కువపిన్నారా? ఆ ఒక్క చిలుకను మీరేం చేసుకుంటారు? మాకు అమ్మి వేయండి! 56 వేల డాలర్ల వరకు చెల్లిస్తాం! అని ఎదురు బేరం పెట్టారు. ఇంతకూ అడవిలో వున్న నీలి చిలుకకు ఒంటరి తనం పోయేదెప్పుడో?

ఇరాన్ ఇరాక్ ఒప్పందమే ఖాయం అయితే

అమెరికన్ సేనలు కదిలేపనిలేదు

న్యూయార్క్, ఆగస్టు 19: : ఇరాక్ ఇరాన్‌అంతర్జ సాగుతున్న శాంతి పరిష్కార యత్నాలే కొనసాగి స్పష్టంగా ఒక సుస్థిర పరిష్కారం రూపొందలానికి ప్రారితీసే పక్షంలో సింధుశాఖ ప్రాంతంలో అమెరికన్ సేనల ఉనికి పరిగణనీయమైన సుదీర్ఘకాలం పొడిగించలడలవాటికి అది దారితీయవచ్చు.

ఇరాన్ మరొక అమెరికన్ అధ్యక్షుని లోల్తా కొట్టేంతే అవకాశం వుంది అని అమెరికా ప్రతినిధుల సభ సాయుధ సర్వీస్‌ల కమిటీ చైర్మన్ శ్రీ లెస్ ఆస్పిన్ బుధవారంనాడు అన్నారు. తొగడ (10 ఏళ్ళ కిందట) అమెరికన్ దౌత్య సిబ్బందిని ఇరాన్ పోటీ బందీల క్రింద నిర్బంధించినప్పుడు, జిమ్మీ కార్టర్ తన అధ్యక్ష పదవిని పోగొట్టుకొన్న మాట గుర్తుంచుకుని, విశ్లేషకులు గుర్తుచేస్తున్నారు. ఇప్పుడు ఇరాన్ పరిస్థితులు మారుతున్నట్లు అమెరికన్‌లు గ్రహించారు. అయితే టెహరాన్ ఇప్పుడు ఆ రీతిగా ఇరాక్‌కు ప్రతిగా వుండే పాత్ర వహించవలసి వస్తే, అలువంటి పాత్రను అమెరికా కూడా, అమెరికన్ సేనల ఉనికి సింధు శాఖలో కనీసం కొంతకాలం వరకైనా కొనసాగించవలసి వస్తుంది.

అమెరికన్‌లను పీడిస్తున్న మరో అంశం సమితి అధ్యక్షులను ఇరాకీలు ఉల్లంఘించటానికి వీలుగా, వారికి ఇరాన్ సహాయం పడుతుందేమో, అట్లా అది సహాయపడే అవకాశం వుండవచ్చు అనే విషయం. నబ్బన్ హాస్సేన్ ప్రధానంగా భయపడేది యుద్ధాన్ని గురించికాదు, అధ్యక్షుల గురించే అని, శ్రీ ఆస్పిన్ అంటున్నారు. ఇరాన్‌కువున్న సముద్ర తీరం కూడా తక్కువదికాదు. అదిగాక వేరే సమిధ్దులు, చాలా జటిలంగా ఏర్పడివున్నాయి, అనే అంశం కూడా గమనార్హం. ఇరాన్ ఇరాక్ ఒకరకంగా శాంతి కుదుర్చుకోని ఏకం అవుతాయేమో అనేది "పీడకలగా" అమెరికన్‌లను బాధించే అంశం. "ఇరాన్ మళ్లీ ఒక అమెరికన్ అధ్యక్షుడిని తలకిందులు చేసేట్లు వుంది."

అయితే ఇరాక్‌తో ఇరాన్ పొత్తు కుదురుచుకొంటుందా అనే విషయం కచ్చితంగా ఇప్పుడే చెప్పటం సాధ్యం కాదు, వాటి మధ్య మతపరమైన సున్నిత వ్యత్యాసాలు వుండటమేగాక, దీర్ఘకాలం శత్రుత్వాలు సాగించుకొన్నాయి. ప్రస్తుతానికి మాత్రం ఇరాక్‌తో సంధికి ఇరాన్ షరతులు పెట్టి చాలా లాభాలు పొందే అవకాశంవుంది. ఒకటి కువాయిట్‌ను ఇరాక్ ఆక్రమించటంవలన, చమురుకు అధిక ధరలు పొందటం (ఇరాన్ చమురు ఎగుమతిదారు) రెండవది ఇరాన్‌కు మరొక పరమ శత్రువు సౌదీ అరేబియాకు మరింత ముప్పు ఏర్పడటం కూడా లాభదాయకమే.

సౌదీ అరేబియా, బహ్రెయిన్, కతార్, యు. ఏ. ఇ. వీటన్నిటి బలం కలిపినా అవి ఎందుకూపని కిరాని నిస్సహాయ స్థితిలో వుంటాయి అని అమెరికన్‌లు పేర్కొంటున్నారు.

ఇరాన్‌ను క్రమంగా మంచి చేసుకొని ఆ ప్రాంతంలో అధికార సమతౌల్యం అమెరికా పునరుద్ధరించకపోతే, నిరవధిక కాలం అమెరికన్ సేనలు లేదా నౌకా బలాలు వుండిపోవలసి వుంటుంది.

కొత్తరకమైన సంబంధాలు ఏర్పాటు చేసుకోటం వీలుకాగలదేమో కనుక్కోటానికి బుష్ ప్రభుత్వం టెహరాన్‌కు స్విస్ తదితర వర్గాలద్వారా ఉపాయంగా కొన్ని సూచనల రీతి ప్రతిపాదనలను పంపుతున్నది. ఇరాక్ నెరిపిన్నట్టు వెంట ఇరానియన్‌లు తమ సేనలను అధిక సంఖ్యలో నెలకొల్పేట్లు చేయుగల్గితే, దానివలన కువాయిట్ రంగంలో ఇరాక్ సేనలను మళ్లించి వేయటానికి వీలు కాగలదని అమెరికన్ అధికార్లు ఆశిస్తున్నారు.

దక్షిణమధ్యరైల్వే

పనిపేరు: గుంతకల్లు ట్రాన్‌షిప్‌షెడ్ వద్ద నరకు ట్రాన్సిట్‌మెంట్, ఎగుమతి, దిగుమతిచేయుటకు, బోగ్గు, మాంగనీసు ఖనిజం యితర ఖనిజాలను మరియు మామూలు సరుకును నిర్వహణకు హేండ్లింగ్ కాంట్రాక్టు.

1-10-1990 నుండి లేదా అతర్వాత మరొక తేదీనుండి ఒక సంవత్సరంకాలం పై కాంట్రాక్టును యిచ్చుటకు నిర్ణీతపారములందు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. నిర్ణీతపారము మరియు కాంట్రాక్టుకు సంబంధించిన యితర మామూలు వివరములను స్వయంగా కొనుగోలుచేయదలచినపక్షంలో రూ.20/-+ వి.పి. అమ్మకంపన్ను క్రింద రూ.1-20 పైసలు మొత్తం పెట్టు ఒక్క33 రూ.21-20 పైసలు చెల్లించి దరఖాస్తుపెట్టుకొని, డివిజనల్ రైల్వే మేనేజర్ (కమర్షియల్) దక్షిణ మధ్య రైల్వే, గుంతకల్ కార్యాలయం నుండి 16-8-1990 నుండి పొందవచ్చును. టెండరు సెట్ పోస్టు ద్వారా పొందనోరే వ్యక్తులు రూ.31-20 లను మనియార్డరు పంపి పొందవచ్చును. టెండరుసెట్లు 6-9-90వాడు మ.3-00 గంటలవరకు అమ్మబడును. గడువు సమయందాటిన తరువాత సొమ్ము స్వీకరించబడదు.

1) టెండరుపారములు తారీచేయు అఖరుతేదీ:6-9-90 మ.3గం.
2) డివిజనల్ క్యాషియర్(సే) గుంతకల్లునకు దరావత్తుసొమ్ము చెల్లించుటకు అఖరుతేదీ:11-9-90 మ.12గం
3) టెండర్లు అందుకొనే అఖరుతేదీ:12-9-90 మ.12గం.
4) టెండర్లు తెరిచే తేది మరియు సమయం:12-9-90 మ.3గం.

డివిజనల్ రైల్వే మేనేజర్,
గుంతకల్లు.

PUB 333/90-91.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

మెమో నెం.E1/3800/89 తేది:30-6-1990

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరిచిన సుమారు ఎ.11-29 గుంటల విస్తీర్ణంగల భూమి ప్రజాహిత కార్యాలకు అంటే ఐడిఎ నివాసమై అవసరమై వుందని భూసేకరణ చట్టంలోని 3, 7 విభాగాలక్రింద కలెక్టరు కర్తవ్యాలను నిర్వహించి ఆ భూమిని సేకరించే నిమిత్తం ప్రత్యేక ఉపకలెక్టర్ భూసేకరణ (పరిశ్రమలు)కు నియమిస్తూ ఆ భూమిని సేకరించే నిమిత్తం ఉత్తర్వులను జారీచేయవలసిందిగా ఆదేశించడమైనదని ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు భూసేకరణ చట్టంలోని 6వ విభాగం క్రింద ఇందుమూలంగా ప్రకటిస్తున్నారు. ఆ చట్టంలోని 17వ విభాగపు 1(2)వ ఉపవిభాగం క్రింద చట్టంలోని 9వ విభాగపు (1)వ ఉపవిభాగంలో తెలియజేసిన నోటీసును ప్రకటించిన తేది నుండి 15 రోజులు ముగిసిన మీదట ఆ భూమిని స్వాధీనం చేసుకోవలసిందిగా కూడా ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ఆదేశిస్తున్నారు. ఆ భూమి ప్లానును ప్రత్యేక ఉపకలెక్టర్ భూసేకరణ (పరిశ్రమలు) కార్యాలయంలో వుంచబడినది. దానిని ఆఫీసు పనివేళలలో ఏ సమయంలోనైనా తనిఖీ చేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా:రంగారెడ్డి	మండలము:రాజేంద్రనగర్	గ్రామము:కాటేదన్
భూమివివరణ	సొంతదారు పేరు	బంజరులేదా
సూనాణి లేదా	లేదా	సాగుభూమి
మెట్ట,ఇనాంలేదా	ఆక్రమణదారు పేరు	తీసుకొనబడిన
సర్వేనం.లేదా		సుమారు
సైమాష్‌నం.		విస్తీర్ణం
48/57 మెట్ట పట్టా	అసైనీ గొల్లపోచయ్య	ఎ.5-34
48/59 మెట్టపట్టా	అసైనీ సుద్దాలపాపిరెడ్డి	ఎ.5-35
	మొత్తం	ఎ.11-29

ఎ.రామలక్ష్మణ్,
కలెక్టర్, రంగారెడ్డి జిల్లా.

DIPR 22-304/RR/AdI/C1/90.

ప్రకటన

సహకార సంఘముల డిప్యూటీ రిజిస్ట్రారువారి కార్యాలయము, గుడివాడ.
ఆర్.సి.నెం. 3675/83E
ది. 10-8-1990

[ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల చట్టము (1964)లోని సెక్షన్ 60 (1) క్రింద జారీ చేయబడిన నోటీసు]

శ్రీ యలమంచిలి వెంకట్రావు, మాజీ కార్యదర్శి, యలమర్రు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం

ప్రతివాది

పై నెంబరు సర్ ఛార్జీ విచారణ ముగింపు చేయుటకు ప్రతివాది ది. 28-8-1990 మంగళవారము పగలు 11 గంటలకు గుడివాడ విభాగ సహకార శాఖాధికారి కార్యాలయములో హాజరై సదరు సర్ ఛార్జి నోటీసులో ఉదహరించిన మొత్తములకు జవాబులు చెప్పుకొనుటకు తగిన ఆధారములతో ఋజువు చేసుకొనవలసినదిగా యిందుమూలముగా తెలియచేయుటమైనది. అట్లు హాజరుకాని యెడల ప్రతివాదిపై పై నెంబరు సర్ ఛార్జి ఫిటీషన్‌లో ఏకపక్షీయ ఉత్తర్వులు యివ్వబడునని యిందుమూలముగా తెలియచేయటమైనది.

(సం) ఎం.ఎస్. సుందరరావు
సహకార సంఘముల డిప్యూటీ రిజిస్ట్రారు
గుడివాడ

వాణిజ్యవీధి

ఆయిల్ మిల్లులపై దాడులు

బొంబాయి, ఆగస్టు 19: అదాయపుపన్నుశాఖ అధికారులు దేశవ్యాప్తంగా ఆయిల్ మిల్లులపై దాడులు జరిపి సోదాలు చేశారు. వంటనూనెల అక్రమ నిల్వలను పట్టుకునేందుకు ఈ దాడులు జరిగాయి.

అహ్మద్ ఆయిల్ మిల్స్, భాంజే ఆయిల్ మిల్స్, లిబర్టీ ఆయిల్ మిల్స్‌పై, వాటి యజమానుల ఇళ్లపై ఈదాడులు ఢిల్లీ, బొంబాయి, బెంగుళూరు, మద్రాసు తదితరచోట్ల జరిగాయి.

ధరలు తగ్గించాలని, వంటనూనెల అక్రమ నిల్వలను అరికట్టాలని ప్రభుత్వం హెచ్చరించిన తరువాత ఈ దాడులు జరిగాయి. పేరుశనగనూనె ధర టన్ను రు. 30వేలు దాటింది. ఇది ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ఠధరకన్నా ఎక్కువే. స్టాక్ పరిమితులు తగ్గించిన, బ్యాంకు పరపతి బిగించినా అదనపు వంటనూనెలు విడుదలచేసినా ధరలు తగ్గలేదు.

దాడులు, అక్రమ వంటనూనెల స్వాధీనాలు యింకా జరుగుతున్నాయని, కొందరు వ్యాపారుల ఇళ్లలో నగలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని, కొన్ని ఫ్యాక్టరీలను సీలుచేయడం జరిగిందని, చాలమంది ఉత్పత్తిదారులు, వ్యాపారులు, బ్లాక్‌మార్కెటీర్లు వంటనూనెలను పెద్ద ఎత్తున అక్రమంగా నిల్వచేశారని అదాయపు పన్నుశాఖ అధికారులు తెలిపారు.

మార్పులేని చమురుసరఫరా

బొంబాయి, ఆగస్టు 19: ఇరాక్ చమురు నౌకల రవాణాపై ఐక్యరాజ్యసమితి ఆంక్షలు విధించినప్పటికీ గల్ఫ్ ప్రాంతం నుండి మన దేశానికి దిగుమతి అవుతున్న ముడిచమురు సరఫరా పరిస్థితి యథావిధంగా కొనసాగుతోంది. కువైట్‌పై ఇరాక్ దాడి జరపడాన్ని నిరసిస్తూ ఐక్యరాజ్యసమితి ఇరాక్ చమురు ఎగుమతులపై ఆంక్షలు విధించిన విషయం పాఠకులకు తెలుసు.

గల్ఫ్ ఓడరేవుల్లో గల నౌకల్లో చమురు లోడింగ్ చేసే కార్యక్రమం ఎటువంటి ఆటంకం లేకుండా యథాతథంగా కొనసాగుతోందని, అలాగే చమురు నౌకలు స్వదేశానికి తిరిగి రావడం కూడా యథాతథంగా కొనసాగుతోందని భారత్ షిప్పింగ్ కార్పొరేషన్‌కు చెందిన ఉన్నతాధికారి ప్రకటించారు.

ఎర్ర సముద్రం ఓడరేవునుండి రెండు చమురు నౌకలు శుక్రవారం కొచ్చిన్, మద్రాస్ రేవులు చేరుకున్నాయి. గల్ఫ్ లోతట్టు ప్రాంతాల్లో మరో నాలుగు నౌకల్లో చమురు లోడింగ్ కార్యక్రమం కొనసాగుతున్నట్లు ఆ అధికారి తెలియజేశారు.

ఇరాక్-కువైట్ మండలం వెలుపలి గల్ఫ్‌లోతట్టు ప్రాంతంలోని రేవులలో భారత్ నౌకలు ముడిచమురు లోడింగ్ చేస్తున్నట్లు ఆ అధికారి చెప్పారు. మన దేశానికి చెందిన నౌకలేవీ గల్ఫ్ ప్రాంతంలో చిక్కుకుపోయి లేవని ఆయన స్పష్టంచేశారు.

గల్ఫ్ ప్రాంతం నుండి చమురు యథావిధిగా భారత్‌కు సరఫరా అవుతోందని ఆయన చెప్పారు. ఇరాక్ నుండి మనం చమురును దిగుమతి చేసుకుంటున్నప్పటికీ వాస్తవానికి చమురు లోడింగ్ ఇరాక్‌లోని ఓడ రేవుల నుండి కాకా ఎర్రసముద్రంలోగల ఓడరేవులనుండే జరుగుతున్న విషయాన్ని ఆ అధికారి ఈ సందర్భంగా ప్రస్తావించారు.

కువైట్‌పై ఇరాక్ దాడిచేసిన తరువాత ఇరాక్ చమురును లోడింగ్ చేయడాన్ని భారత్ నౌకలు నిలిపివేసినట్లు ఆయన చెప్పారు. ఈ దాడికి ముందు భారత్ ఇరాక్ నుండి 25 లక్షల టన్నుల చమురును దిగుమతి చేసుకునేదని అధికార వర్గాలు పేర్కొన్నాయి.

బంగారు దిగుమతికి అనుమతి

న్యూఢిల్లీ, ఆగస్టు 19: బంగారునగల ఎగుమతులను పెంపొందించేందుకు వీలుగ బంగారు దిగుమతిని అనుమతించేందుకు కేంద్ర ప్రభుత్వం రంగం సిద్ధంచేసింది. ముడి వజ్రాలను దిగుమతి చేసుకొని, వజ్రాల ఆభరణాలను ఎగుమతి చేయడం ద్వారా ఎలువైన విదేశీద్రవ్యాన్ని ఆర్జించినట్లుగానే బంగారాన్ని దిగుమతి చేసుకొని బంగారు నగల ఎగుమతులను పెంపొందించాలన్నది వుద్దేశం.

సానబట్టిన వజ్రాల ఎగుమతిని ప్రభుత్వం తగ్గించింది. ఇందువల్ల కోల్పోతున్న విదేశీద్రవ్యాన్ని బంగారునగల ఎగుమతులను పెంపొందించడం ద్వారా ఆర్జించాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. బంగారు నగల ఎగుమతిదారులు, వ్యాపారులను బంగారు దిగుమతి చేసుకునేందుకు అనుమతించాలనుకుంటున్నది, ఇందుకు కొంత వ్యవధి పట్టినప్పటికీ, ఆర్థికశాఖ సుముఖంగావుందని తెలుస్తోంది.

విదేశాలలో వజ్రాలు పొదిగిన నగలకు డిమాండ్ తగ్గింది. ఈ వ్యాపారంలో లాభంశాతం కూడా తగ్గింది.

క్రొత్తరకంఫ్లాస్క్

మద్రాసు, ఆగస్టు 19: ఈగిల్ ఫ్లాస్క్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ త్వరలో కొత్తరకం ఫ్లాస్క్‌ను మార్కెట్‌కు విడుదల చేస్తుంది. కొత్తఫ్లాస్క్ పేరు "మైక్రోథర్మ్" దీనికి విదేశాలలో మంచి గిరాకీ వుంటుందని భావిస్తున్నారు.

రు. 3 లేదా 4 కోట్ల పెట్టుబడితో మద్రాసు సమీపంలో ఈ కొత్తఫ్లాస్క్ ఫ్యాక్టరీని నెలకొల్పుతారని తెలుస్తోంది.

చలనచిత్రాలపై లాభాలు ఎక్కువ

మద్రాసు, ఆగస్టు 19: ఉత్తరాది చలనచిత్రాలపై పెట్టబడులపై 6 శాతం లాభాలు వస్తుండగా దక్షిణాది చలనచిత్రాల పెట్టుబడులపై 45 శాతం లాభాలు వస్తున్నాయని శ్రీ దిలీప్‌కుమార్ చెప్పారు. పిలింఫేర్ అవార్డుల ప్రధానోత్సవసభలో మాట్లాడుతూ ఆయన పైవిషయాన్ని వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

Proceeding E2/2153/89 తేది:6-7-1990

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరిచిన సుమారు ఎ.29-16 గుంటల విస్తీర్ణంగల భూమి ప్రజాహిత కార్యాలకు అంటే ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డువారిచే సామాన్య ప్రజలకు ఇండ్ల నిర్మాణం నిమిత్తం అవసరమై వుందని భూసేకరణ చట్టంలోని 3, 7 విభాగాలక్రింద కలెక్టరు కర్తవ్యాలను నిర్వహించి ఆ భూమిని సేకరించే నిమిత్తం అసిస్టెంట్ కలెక్టర్ నికారాబాద్ డివిజన్‌వారిని నియమిస్తూ ఆ భూమిని సేకరించే నిమిత్తం ఉత్తర్వులను జారీచేయవలసిందిగా ఆదేశించడమైనదని ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు భూసేకరణ చట్టంలోని 6వ విభాగం క్రింద ఇందుమూలంగా ప్రకటిస్తున్నారు. ఆ చట్టంలోని 17వ విభాగపు 1(2)వ ఉపవిభాగం క్రింద చట్టంలోని 9వ విభాగపు (1)వ ఉపవిభాగంలో తెలియజేసిన నోటీసును ప్రకటించిన తేది నుండి 15 రోజులు ముగిసిన మీదట ఆ భూమిని స్వాధీనం చేసుకోవలసిందిగా కూడా ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ఆదేశిస్తున్నారు. ఆ భూమి ప్లానును అసిస్టెంట్ కలెక్టర్, నికారాబాద్ డివిజన్ కార్యాలయంలో వుంచబడినది. దానిని ఆఫీసు పనివేళలలో ఏ సమయంలోనైనా తనిఖీ చేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా:రంగారెడ్డి	మండలము:తాండూరు	గ్రామము:షాయిపూర్
భూమివివరణ	సొంతదారు పేరు	తీసుకొనబడిన
సూనాణి లేదా	లేదా	భూసరిహద్దులు
మెట్ట,ఇనాంలేదా	ఆక్రమణదారు పేరు	తూ.న.ఉ.ద.
సర్వేనం.లేదా		విస్తీర్ణం
సైమాష్‌నం.		
6 మెట్ట పట్టా.	1.ముంతాజ్ అహ్మద్ తండ్రి హాజీన్ అహ్మద్‌నసార్ (పట్టాదారు) 2.మహ్మద్‌కుర్షిద్దిన్‌అలీ తండ్రి ఎమ్.ఎ.వహీద్ 3.మహ్మద్ ముక్తార్‌అలీ తండ్రి ఎం.ఎ.వహీద్ (ఆక్రమణదారు) కైమెంట్స్	ఎస్.డి.రికార్డు ప్రకారం 12-20
,, ,, 7	1.ముంతాజ్ అహ్మద్ తండ్రి హాజీన్ అహ్మద్‌నసార్ (పట్టాదారు) 2.మహ్మద్‌కుర్షిద్దిన్‌అలీ తండ్రి ఎం.ఎ.వహీద్ 3.మహ్మద్ ముక్తార్‌అలీ తండ్రి ఎం.ఎ.వహీద్ (ఆక్రమణదారు/కైమెంట్స్)	,, 14-05
,, ,, 8	1 పీరతిలక్కయ్య తండ్రి ఎల్లప్ప 2.పీరతి ఎల్లప్ప తండ్రి పుల్లప్ప 3. గొరిభూనప్ప తండ్రి చెన్నప్ప	2-31
	మొత్తం	29 16

ఎ రామలక్ష్మణ్
కలెక్టర్, రంగారెడ్డిజిల్లా

DIPR 22-304/RR/AdI/C1/90.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ఇరిగేషన్ & కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్

మెమో నెం.21655/Irr.IV.1/90-1 తేది:10-7-90

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరిచిన సుమారు ఎ.19-10 గుంటల విస్తీర్ణంగల భూమి ప్రజాహిత కార్యాలకు అంటే రామవరపూర్ దగ్గర ఎల్.బి ట్యాంకు బాగుచేయు నిమిత్తం అవసరమై వుందని భూసేకరణ చట్టంలోని 3, 7 విభాగాల క్రింద కలెక్టరు కర్తవ్యాలను నిర్వహించి ఆ భూమిని సేకరించే నిమిత్తం ఆర్.డి.ఓ చేవెళ్ల డివిజన్, రంగారెడ్డి జిల్లాను నియమిస్తూ ఆ భూమిని సేకరించే నిమిత్తం ఉత్తర్వులను జారీచేయవలసిందిగా ఆదేశించడమైనదని ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు భూసేకరణ చట్టంలోని 6వ విభాగం క్రింద ఇందుమూలంగా ప్రకటిస్తున్నారు. ఆ చట్టంలోని 17వ విభాగపు 1(2)వ ఉపవిభాగం క్రింద చట్టంలోని 9వ విభాగపు (1)వ ఉపవిభాగంలో తెలియజేసిన నోటీసును ప్రకటించిన తేది నుండి 15 రోజులు ముగిసిన మీదట ఆ భూమిని స్వాధీనం చేసుకోవలసిందిగా కూడా ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ఆదేశిస్తున్నారు. ఆ భూమి ప్లానును రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్, చేవెళ్ల డివిజన్ రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో వుంచబడినది. దానిని ఆఫీసు పనివేళలలో ఏ సమయంలోనైనా తనిఖీ చేసుకొనవచ్చును.

షెడ్యూలు

| జిల్లా:రంగార

సైన్స్-సైన్స్



బంగారు పండించే బయోటెక్నాలజి

ప్రాణికోటిని పట్టిపీడిస్తున్న ఆహారసమస్యను ఎంతో చాకచక్యంగా పరిష్కరించడంలో "సైన్స్" రంగంలో "బయోటెక్నాలజీ" విస్తృతంగా ఉపయోగపడుతున్నది. ఆహారంకూడా ఒకరకంగా శక్తివంతమైన ఇంధనమే. శక్తివనరులు క్షీణిస్తున్న ఈ సమయంలో నూతన శక్తి వనరుల అన్వేషణకు, అందుబాటులో ఉన్న శక్తివనరుల సామర్థ్యాన్ని పెంచేందుకు ఈ "బయోటెక్నాలజీ" ఎంతగానో సహకరిస్తోంది. జీవనప్రమాణాన్నాయిని ఇతోధికంగా పెంచడానికి ఈ "బయోటెక్నాలజీ" ఎంతగానో క్రమిస్తోంది.

బయోమాస్ సృష్టికర్త

జీవరసాయనిక ఇంధనాలను సంగ్రహించడంలోను, నత్రజని స్థిరీకరణ ప్రక్రియను పటిష్టం చేయడంలోను, కిణ్వనప్రక్రియను ప్రోత్సాహపరచి "ఆల్కహాల్"ను తయారు చేయడంలోను, వృక్షసంబంధమైన వ్యర్థపదార్థాలనుంచి "మీథేన్" వంటి అద్భుతమైన ఇంధనాలుగా ఉపయోగపడే "హైడ్రోకార్బన్" లను విస్తారంగా క్రోడీకరించడంలోను, "అంటీ బయాటిక్స్", "వ్యాక్సిన్స్", క్రిమిసంహారిణులు - మున్నగువాటిని నిర్దుష్టంగా రూపొందించడంలోను, "బయోమాస్" ఉత్పత్తిని విపరీతంగా పెంచడంలోను - ఈ "బయోటెక్నాలజీ" సామర్థ్యం ముడిపడి ఉంది. ఈ టెక్నాలజీలోని కొన్ని విభాగాల గురించి తెలుసుకుందాము.

జెనెటిక్ ఇంజనీరింగ్

మొదటిది "జెనెటిక్ ఇంజనీరింగ్". దానిద్వారా జన్యుస్థాయిలోనే మార్పులను కలుగజేసి మానవాభ్యుదయానికి అనుకూలించే విధంగా మొక్కలనుకాని, జంతువులనుకాని తీర్చిదిద్దుతారు. అయితే ఈ పద్ధతిని చెడుకు అన్వయించకపోతే రాగల పరిణామాలు సమస్త జీవరాశికి ముప్పును తీసుకొని వస్తాయి. ఈ "జెనెటిక్ ఇంజనీరింగ్" నేడు విశ్వవ్యాప్తంగా ఎంతో ప్రాముఖ్యాన్ని సంతరించుకొని ఉంది. తరువాతది కిరణజన్యసంయోగ క్రియావ్యవస్థకు సంబంధించినది. జీవరసాయనికాల మోతాదులను, వాటి తీరు తెన్నులను స్పష్టంగా గమనించి, వాటిలో తగిన మార్పులు కలుగజేసి, కిరణజన్య సంయోగక్రియయొక్క చర్యాశీలతను అత్యధికంగా పెంచి, సమస్త ప్రాణికోటికి ఆహారంగా కొనసాగే పిండిపదార్థాలను తయారుచేయడంలో ఆసక్తిని కనబరచే శాస్త్ర విభాగమిది. ఎంతగానో ప్రోత్సహించదగినది.

ఎంజైమ్ ఇంజనీరింగ్

"ఎంజైమ్ ఇంజనీరింగ్" విభాగం కూడా ఎంతో ఉత్సాహాన్ని రేకెత్తించే దేనే. జీవక్రియావ్యవస్థయొక్క చైతన్యం పెరగడానికికాని, తగ్గడానికికాని యీ "ఎంజైమ్"లే కారణమని పేరుగా చెప్పనక్కరలేదు. ఈ "ఎంజైమ్"ల గాఢతలోకాని, చర్యావేగంలోకాని మార్పులు కలుగజేసి ప్రతిపదార్థాకరమైన ఎక్కువ నిరోధకశక్తి, ఎక్కువ కాలం మనగలిగేశక్తి, ఎక్కువ మాంసకృత్తులను అందించేశక్తి ఉన్న ఆహారంగా ఉపయోగపడే మొక్కల తయారీనికాని, జంతువుల ఉత్పత్తిని కాని క్రమబద్ధం చేయవచ్చు. "ఆల్కహాల్"ను ఉద్పత్తంగా తయారుచేయడానికి వీలుగా కిణ్వనప్రక్రియావ్యవస్థను అత్యంత సునిశితంగా పరిశోధించేందుకు "బయోటెక్నాలజీ"లో ఒక ప్రత్యేకమైన శాస్త్రవిభాగం నిత్యనూతనంగా విరాజిల్లుతోంది.

ఇమ్యూనోటెక్నాలజి

రోగనిరోధకశక్తిని వృద్ధిచేస్తూ, క్రిమిసంహారకశక్తిని అధికంచేస్తూ వెలువడే ఎన్నో జీవరసాయనిక పదార్థాల ఉత్పత్తిని ఇవి "వ్యాక్సిన్"లు కావచ్చు. "అంటీబయాటిక్స్" కావచ్చు, సాధారణమైన ఔషధాలూ కావచ్చు- అభివృద్ధిపరచే "ఇమ్యూనోటెక్నాలజీ" అత్యంత ప్రధానమైనది.

ఆహార సేకరణకు బయోటెక్నాలజి

ఈ "బయోటెక్నాలజీ"ని ముఖ్యంగా ఆహారధాన్యాలను అత్యధికంగా సమకూర్చుకోవడానికి నేడు ఉపయోగిస్తున్నారు. గోధుమ, వరి, జొన్న మొదలైన పంటలయొక్క దిగుబడిని సాధ్యమైనంత ఎక్కువగా పెంచే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. నత్రజనిస్థిరీకరించి పంటల ధారణశక్తి ఉద్పత్తంచేసే చర్యలు ఎక్కువగా ప్రోత్సహించబడుతున్నాయి. "ఇథనాల్" తయారీలో, "మీథేన్" సంగ్రహణలో, సహజవాయువును నిలువచేయడంలో, విద్యుత్తును సౌరశక్తి నుంచి గ్రహించడంలో నేడు "బయోటెక్నాలజీ" ఎక్కువగా కృషిచేస్తున్నదన్న విషయం అందరికీ తెలిసిందే!

డాక్టర్ బాబు

మరోవివాదంలో టిపు సుల్తాన్

బొంబాయి, ఆగస్టు 19:

వలువివాదాలకు గురై చూటింగ్ సమయంలోనే అగ్ని ప్రమాదంలో వలువురి ప్రాణాలకు కారణమైన 'టిప్పుసుల్తాన్'సీరియల్ తిరిగి వివాదానికి కారణమవుతోంది. ఈ సీరియల్‌ను సమర్పిస్తున్న కంపెనీలపై ప్రేక్షకులు కొందరు పెద్దపెట్టున ధ్వజమెత్తుతున్నారు. ఈ పరిస్థితి బొంబాయిలో అధికంగా ఉంది.

తొందరగా మేలుకున్న పార్లేగ్లూకోజ్ బిస్కట్ల సంస్థ మాత్రం ప్రేక్షకుల ఆగ్రహజ్వాలనుండి బయటపడి అమ్మకాలు నిలువుకోగలిగింది. 'టిప్పు' సీరియల్ సమర్పిస్తున్న సంస్థల ఉత్పత్తులను కొనుగోలు చేయరాదని బొంబాయికి చెందిన సుమారు ఇక్షకుటుంబాలు నిర్ణయించాయి. వెంటనే ఆగస్టు 4న పార్లే సంస్థ ఒక ప్రకటన చేస్తూ తాము ఇకపై 'టిప్పు' సీరియల్‌కు ఎంత మాత్రం సమర్పకులము కామని ప్రకటించింది. పార్లేతోపాటు ఈ సీరియల్ సమర్పకులుగా ఉన్న 'విక్రాస్‌కాఫ్‌ఫ్రాస్ట్, షికాయిసోప్, పాన్‌పరాగ్'లు ఈ సంకటస్థితిని ఎదుర్కొనున్నాయి.

బొంబాయికి చెందిన హిందూ ఏక్‌జాత్, బొంబాయి మలయాళీ సమాజంలు 'టిప్పు' పై కత్తికట్టాయి. తమకు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్.యస్.యస్.) మూర్తి అని హిందూ ఏక్‌జాత్ బొంబాయి శాఖ అధ్యక్షుడు డాక్టర్ పారీష్‌శెట్టీ చెప్పారు.

తమకు నగరంలో 518 మంది సభ్యులు 20 బ్రాంచీలు ఉన్నాయని ఆయన వివరించారు. ఆర్.యస్.యస్. ప్రేరణ పొందిన కుటుంబాలు బొంబాయిలో ఇక్షవరకూ ఉన్నాయి. టిప్పుసుల్తాన్ సీరియల్ ప్రాయోజకసంస్థల ఉత్పత్తులను వారందరూ వివరం మానివేస్తారు-అని ఆయన హెచ్చరించారు.

ప్రస్తుతం ఉన్న సీరియల్స్‌లో 'టిప్పు' దూరదర్శన్‌కు అధిక ఆదాయం సమకూరుస్తోంది. ప్రాక్టర్ అండ్ గాంబిల్, విప్రో లిమిటెడ్, కొఠారి ప్రొడక్ట్సు ఈ సీరియల్‌కు పూర్తికాలం సమర్పకులుగా వ్యవహరిస్తున్నాయి. పార్లే ప్రోడక్ట్స్ లిమిటెడ్ ఎల్.ఎమ్.ఎల్. వెస్పా, ఎ.పి.ఎల్. లు స్వల్పకాలిక ప్రాయోజిత సంస్థలుగా ఉన్నాయి. వైద్యనాథ్‌సంస్థ 13 ఎపిసోడ్‌లు స్పాన్సర్ చేయాలని నిర్ణయించింది. ఇది నిన్నటి నుండి ప్రారంభమైంది.

తమవత్తిడి కారణంగా పార్లే స్పాన్సర్ షిప్‌కు రెన్యూవేసుకోదని హిందూ ఏక్‌జాత్, మలయాళీ సమాజాలు పేర్కొన్నాయి. అయితే పార్లే కంట్రాక్ట్ కేవలం ఆరు ఎపిసోడ్లకు మాత్రమేనని స్పాన్సర్‌చేయడం చాలా పెద్దతప్పుగా ఈ సంస్థలు భావిస్తాయని చెప్పాయి. రైల్ స్టేషన్ల వీధిమొగలు, కర్మాగారాలు మొదలైన చోట్ల ఈ సంస్థలు వ్యతిరేక ప్రదర్శనలు నిర్వహిస్తున్నాయి.

హింది, మరాఠీలలో ఇప్పటి వరకు 48,000 పాంప్లెట్లలను ఈ సంస్థలు పంచిపెట్టాయి. స్పాన్సర్‌ల ఉత్పత్తులను కొనవలదని ప్రజలకు ఈ సంస్థలు అభ్యర్థించాయి.హోర్డర్ల ద్వారా కూడా స్పాన్సరర్‌లపై వత్తిడి తేవడానికి ఈసంస్థలు ప్రయత్నిస్తున్నాయి.

ఈ సంస్థలతో పలు హిందూ సంఘాలు చేతులు కలిపే అవకాశం కనబడుతోంది. శివసేన, ఎ.బి.వి.పి., జి.ఎమ్.ఎస్. లు ఈ సంస్థలకు మద్దతునిచ్చేందుకు సుముఖత వ్యక్తం చేస్తున్నాయి. ఈ పాంప్లెట్ల గురించి ప్రస్తావించిన ప్రభుత్వం సీరియల్ ప్రసారం చేయాలనే నిర్ణయించింది. ప్రభుత్వ నిర్ణయానికి మేం పూర్తిగా కట్టుబడి ఉన్నాం అని ప్రొక్టర్ అండ్ గాంబల్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ అరుణ్ బేగులే చెప్పారు. ఈ సీరియల్ ద్వారా దూరదర్శన్‌కు వెలకు రు. 1.2 కోట్ల ఆదాయం లభిస్తోంది.

విశాలభారతం

దగాపడిన దళిత క్రైస్తవులు

న్యూఢిల్లీ, ఆగస్టు 19:

భారతదేశంలోని క్రిస్టియన్లు విక్షతకు గురిఅవుతున్నారని, హరిజనకులంలో పుట్టి క్రిస్టియన్ మతం మారుకున్నామనే నెపంమీద షెడ్యూల్డ్‌కులాలకు అందుతున్న సౌకర్యాలకు దూరంగా ఉంచడం దారుణమైన విషయమని ఇటీవల ఢిల్లీలో జరిగిన ప్రదర్శనలో పలువురు వక్తలు విమర్శించారు.

అఖిల భారత షెడ్యూల్డ్‌కులాలకు చెందిన క్రిస్టియన్ల హక్కుల సదస్సు నిర్వహించిన ఈ ప్రదర్శనలో దేశం మొత్తం నుండి క్రిస్టియన్లు పాల్గొన్నారు.

వెనుకబడినవర్గాలకు ఇస్తున్న కనీస సౌకర్యాలు వీరికి అందజేయకుండా 40 సంవత్సరాలుగా విక్షత చూపుతున్నారని వారు ఆరోపించారు.

1950లో రాష్ట్రపతి ఆదేశంలో కులాలకు సంబంధించిన వాస్తవంలో మతభావాలను ప్రవేశపెట్టడం ద్వారా మతం మార్చుకున్న షెడ్యూల్డ్‌కులాల క్రిస్టియన్లు విక్షతకు గురయ్యారని పలువురు వక్తలు విమర్శించారు. అయినప్పటికి 1956, 1980లలో వచ్చిన మార్పులవల్ల సిక్కుమతంలోని వాళ్ళకు, నియోబుద్ధిస్టులకు మాత్రం మినహాయింపు ఇచ్చారని కాని ఆ సమయంలో కూడా షెడ్యూల్డ్‌కులాల క్రిస్టియన్లను విస్మరించారని వారు పేర్కొన్నారు.

పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి మార్గరెట్ ఆల్వా దళిత క్రైస్తవుల హక్కులకు మద్దతు తెలిపారు. పాదరక్షలను తయారుచేస్తున్న ఒక దళిత క్రైస్తవునికి ముందుగా షెడ్యూల్డ్‌కులాలకు ఇచ్చే సౌకర్యాలను అందజేసి తదనంతరం ఆ వ్యక్తి క్రైస్తవుడని తెలిసినవెంటనే ఇచ్చిన సౌకర్యాలను వెనక్కి తీసుకున్న ఘటన తన దృష్టికి వచ్చిందని ఈ విధంగా దళిత క్రైస్తవులు రెండవజాతి పౌరులుగా చూడబడుతున్నారని శ్రీమతి ఆల్వా విమర్శించారు. అయినప్పటికి క్రైస్తవులను ఈ విషయంలో విక్షతకు గురుచేయవద్దని, షెడ్యూల్డ్‌కులాలు చేస్తున్న పనులే ఈ క్రైస్తవులు ఇప్పటికీ చేస్తున్నారని ఆమె పేర్కొన్నారు.

బలహీనవర్గాలపై నియమించిన అనేక కమీషన్లు దళిత క్రైస్తవులు అంటరానితనం, దారిద్ర్యం, నిరక్షరాస్యత, సాంఘిక ఆర్థిక అణిచివేత, దోపిడీలకు గురవుతున్నారని పేర్కొన్నాయని కాథలిక మత సంకేళ్ళ నుండి దళితక్రైస్తవులను విడిపించలేకపోయామని సదస్సు సహాయ కన్వీనర్ శ్రీ ఇసాక్‌మాన్ తెలియజేశారు.

1950 రాష్ట్రపతి ఆదేశంలో 3వ పేరాను తొలగించి షెడ్యూల్డ్‌కులాలతో పాటు తమకు కూడా అన్ని సౌకర్యాలను అందజేయాలని ప్రదర్శన అనంతరం మాజీ పార్లమెంట్ సభ్యుడు శ్రీ వలంపురిజాన్ నాయకత్వంలో ప్రతినిధివర్గం ప్రధానమంత్రిని కలిసి ఒక విజ్ఞాపనపత్రాన్ని సమర్పించింది.

భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఇంద్రజిత్‌గుప్తా దళిత క్రైస్తవుల ఆందోళనకు మద్దతును తెలియజేశారు.

క్రైస్తవమతం పుచ్చుకునేముందు అనుభవించిన హక్కులు, సౌకర్యాలను దళిత క్రైస్తవులు అనుభవించాలని, అటువంటి అవకాశం వారికి కల్పించాలని శ్రీ గుప్తా పత్రికలవారితో మాట్లాడుతూ తెలిపారు.

దళిత క్రైస్తవుల హక్కుల రక్షణకు గ్యారంటీ కల్పిస్తూ ప్రస్తుత పార్లమెంట్ సమావేశాలలోనే చట్టం తీసుకురావాలని ఆయన కోరారు.

ఇప్పటికే దళిత క్రైస్తవులవల్ల నిర్లక్ష్యం పెరిగింది. అలస్యం జరగకుండా వెంటనే వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని ఆయన కోరారు.

పాఠశాలల్లో పర్యావరణ విద్య

పాండిచ్చేరి, ఆగస్టు 19:

మొక్కలునాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రజలు తోడ్పడాలని పాండిచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీమతి చంద్రావతి పిలుపునిచ్చారు. పాఠశాలల్లో పర్యావరణ విద్యకు సంబంధించి అయిదురోజులపాటు శిక్షణనిచ్చే ఒక కార్యక్రమానికి ఆమె ప్రారంభోత్సవం చేస్తూ జనాభా విపరీతంగా పెరగడం వల్ల పర్యావరణం కాలుష్యమవుతోందన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు అమలైన మార్గాలను తెలుసుకోవడం ఎంతైనా అవసరమని ఆమె అన్నారు. వాతావరణంలో కాలుష్యాన్ని నివారించడానికి చర్యలు తీసుకున్నట్లు పాండిచ్చేరి విద్యాశాఖ మంత్రి శ్రీ ఎన్. మణిమారన్ తెలిపారు.

ఫ్రంట్ బలహీనతే కారణం

విద్యానగర్ (కర్ణాటక) ఆగస్టు18:

దృఢవైఖరిలేని మన విదేశీ విధానానికి ఫ్రంట్ ప్రభుత్వ బలహీనతే కారణమని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ.ఎన్. నాడ్గిల్ శనివారం ఆరోపించారు. ప్రభుత్వం తన అస్తిత్వం కోసమే సతమతమవుతున్నందున ప్రధానమైన విదేశీ విషయాలలో మనం గట్టిగా నోరుమెదపలేకపోతున్నామని ఆయన వ్యాఖ్యానించారు.

సౌత్‌జాన్ యువజన కాంగ్రెస్ పొలిటికల్ ట్రైనింగ్ క్యాంప్‌నుద్దేశించి ఆయన ప్రసంగించారు. గల్ఫ్ సంక్షోభంపై ప్రభుత్వం ఇప్పటి వరకు తనవైఖరి ఏమిటో స్పష్టం చేయలేదని ఆయన అన్నారు.

ఆసియాఆర్థికవ్యవస్థపదిలం

న్యూఢిల్లీ, ఆగస్టు 19:

ఇటీవల ప్రపంచంలో వచ్చిన పరిణామాలు ఆసియా ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయలేదు. లాటిన్‌అమెరికా, ఆఫ్రికాదేశాలు కొంత వరకు ఈ పరిణామాల వల్ల ఇబ్బందులెదుర్కొన్నప్పటికి ఆసియా ఆర్థిక వ్యవస్థ సజావుగానే సాగుతున్నది.

ఇటువంటి క్లిష్టపరిస్థితిలో కూడా ఎగుమతులు శాతాన్ని పెంచుకోవడంలో, ప్రపంచమార్కెట్‌లో పోటీని తట్టుకోవడంలో ఆసియా కృతకృత్యమయింది.

లాటిన్ అమెరికా, ఆఫ్రికా దేశాలలో కార్మిక అశాంతి ఎదుర్కోవాల్సి వచ్చింది. అదేసమయంలో ఆసియా ఖండంలో కార్మికులు సర్దుకుపోయే మనస్తత్వాన్ని కలిగి ఉండడంవల్ల ఆర్థికవ్యవస్థలు అదనపు దాడినుండి తప్పించుకోగలిగాయి. అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐ.ఎల్.ఒ.) ఇటీవల నిర్వహించిన సర్వేలో ఈవిషయాలు వెల్లడయ్యాయి.

ఆసియాదేశాలలో కార్మికవర్గం ఎక్కువ మేరకు ఇంకా అసంఘటితంగానే ఉండడంవల్ల పారిశ్రామిక చేత్తలకు అవెడతప్పింది.

భారత దేశంలో 30కోట్ల మంది కార్మికులుండగా సంఘాలలోచేరిన వారి సంఖ్య 60 లక్షలు మాత్రమే. 2కోట్ల 50 లక్షలమంది కార్మికులు సంఘటిత రంగంలో పనిచేస్తున్నప్పటికీ 60లక్షలమందిమాత్రమే కార్మికసంఘాలలో సభ్యులుగా ఉన్నారు.

మిగతా ఆసియాదేశాలలో కూడా పరిస్థితి ఇదే మాదిరినానే ఉన్నది. శ్రీలంకలో మూడోవంతు కార్మికులు సంఘాలలో సంఘటితమయ్యారు. సింగపూర్‌లో 15శాతం, మలేషియాలో 10శాతం కార్మికులు కార్మిక సంఘాలలోచేరారు.

ఇండోనేషియా, థాయిలాండ్‌లలో మొత్తం కార్మికులలో 4నుంచి 5శాతం వరకే కార్మిక సంఘాలలో సభ్యులుగాఉన్నారు.

భారతదేశంలోని పబ్లిక్‌రంగసంస్థలలో, రవాణారంగంలో కార్మికులే ఎక్కువ మంది కార్మికసంఘాలలో సంఘటితమయ్యారు.

దక్షిణాసియాలో పిలిప్పైన్స్‌లో తప్ప మిగతా దేశాలలో ఆర్థికవెనుకబడుతనం కొనసాగుతున్నది.

మరికొన్నిరాష్ట్రాలకు రిజర్వేషన్ వ్యతిరేక ఆందోళన

న్యూఢిల్లీ, ఆగస్టు 19:

రిజర్వేషన్ వ్యతిరేకాందోళన మరికొన్ని రాష్ట్రాలకు వ్యాపించింది. యు.పి., బీహార్, పశ్చిమ బెంగాల్‌రాష్ట్రాలలోను, ఢిల్లీకేంద్రపాలిత ప్రాంతంలో ప్రారంభమైన ఈ ఆందోళన ఒరిస్సా, రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్‌లకు కూడా పాకింది.

ఒరిస్సాలో ఆందోళన కారులు ప్రధాని శ్రీ వి.పి.సింగ్ గడ్డిబొమ్మను తగులబెట్టారు. సంబల్‌పూర్‌లో కాలేజీ విద్యార్థులు తరగతులు బహిష్కరించి, మండల్ కమీషన్ నివేదికను రద్దుచేయాలని కోరుతూ జిల్లామేజిస్ట్రేటుకు ఒక విజ్ఞాపనపత్రం సమర్పించారు.

ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో విద్యా సంస్థలన్నీ మూసివేయబడినవి. బస్సులు తిరగలేదు. రైళ్లను ఆపివేసే ప్రయత్నం చేసిన 50మంది ఆందోళనకారులను అరెస్టు చేశారు. రాజస్థాన్ రాజధానిలోను, పలుపట్టణాలలోను రిజర్వేషన్ వ్యతిరేక ఆందోళనకారులు బస్సులు రాకపోకలను నిరోధించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థినాయకులను అరెస్టు చేశారు. ముగ్గురిని బలిగొన్న బీహార్‌లో ఆందోళన కొంతవప్పబడింది.

బికనీరు, భరత్‌పూర్, జైపూర్‌లలో ఆందోళనకారులు రాకపోకలకు అంతరాయం కలిగించారు, జైపూర్ వైద్యవిద్యార్థులు రోడ్లపై అడ్డంకులు పెట్టారు. ప్రభుత్వరిజర్వేషన్ విధానానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

బీహార్‌లో స్వాతంత్ర్యదినోత్సవం నాడు 450మంది విద్యార్థినాయకులను అరెస్టు చేయగా మరికొంతమంది అజ్ఞాతంలోకి వెళ్లారు.

ఢిల్లీలో విశ్వవిద్యాలయ విద్యార్థులు తరగతులు బహిష్కరించారు. ప్రదర్శనలు జరిపారు. చాలా కాలేజీలు నిన్న మూతపడ్డాయి. 100 మంది విద్యార్థినులు పోలీసుప్రధానకార్యాలయం ఎదుట ప్రదర్శన జరిపారు.

ఇది యిలావుండగా విద్యాసంస్థలలోనూ, ఉద్యోగాలలోను ప్రస్తుతము వెనుకబడిన తరగతులకు వున్న రిజర్వేషన్‌లను మరో 10 వింద్లు పొడగించేందుకు ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం నిర్ణయించింది.

మండల్‌కమీషన్ సిఫార్సును అమలు జరిపేందుకు కేంద్రం గురువారం నోటిఫికేషన్ జారీచేసింది.

మాజీకాంగ్రెస్ ఎం.పి.హత్యవార్తపై ఉభయసభలలో గంద్రగోళం

న్యూఢిల్లీ, ఆగస్టు 19:

లోక్‌సభమాజీ సభ్యురాలు కాంగ్రెస్ కార్యకర్త శ్రీమతి మమత చెనర్జీ కలకత్తాలో 16న సి.పి.ఎం. కార్యకర్తలు దారుణంగా కొట్టడంతో17న మరణించారని తెలుపడిన వార్తల నిజానిజాలు తెలుపాలని కాంగ్రెస్ సభ్యులు కోరగా పార్లమెంట్ ఉభయసభలలో 17న గంద్రగోళం రేగింది.

మూడూలు సమయానికి అరగంట ముందుగా రాజ్యసభవాయిదా పడగానే శ్రీ రత్నేశ్వరప్రసాద్ సభవారికి శ్రీమతి మమత చెనర్జీ మధ్యాహ్నం 1-30 సి.లకు మరణించారని తెలిపారు.

లోక్‌సభ సభాపతి "రాజ్యసభలో ఏం జరిగిందో మనకనవసరం, అసలు ఈ వార్త కలెక్టరుద్వారా లేదా ప.బెం. ప్రభుత్వకార్యదర్శిద్వారా ధృవపడాలిగదా" అన్నారు.

ఇంతలో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ పి. ఉపేంద్ర కలకత్తాబంద్ సందర్భంగా గాయపడిన శ్రీమతి చెనర్జీ కోలుకుంటున్నారని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జ్యోతి బసుతో మాట్లాడామని ఆమె ఆరోగ్యం బాగానే వుందని ఆయన చెప్పారని వివరించారు.

కాని రాజ్యసభలో శ్రీ పాండే చెప్పిన విషయం సభలో ఉద్రిక్తతకు దారితీసింది. కాంగ్రెస్‌సభ్యులు ఆగ్రహంతో లేచి నుంచున్నారు. మంత్రులు సరయిన సమాధానం అందక నిస్సహాయస్థితిలో ఉండిపోయారు. ప్రభుత్వం వెంటనే సరయిన సమాధానం సభవారికి అందజేయాలని అంతవరకు సభను వాయిదా వేయాలని కాంగ్రెస్ సభ్యులు సూచించారు. ఉపాధ్యక్షులు శ్రీ రాకూర్ మాట్లాడుతూ శ్రీ పాండేచెప్పిన సమాధానం తీవ్రమయినదేనన్నారు. ప్రభుత్వం వెంటనే ప్రకటన చేయాలని కోరారు.

శ్రీ ఎ.జి. కులకర్ణి (కాం) ప్రభుత్వం ఒక కాంగ్రెసు వారి దారుణహత్యను తీవ్రంగా పరిగణించాలని కోరగా శ్రీ దినేష్ ఘోష్ (క-మా)నిజానిజాలు ముందు తెలుసుకోవాలన్నారు.

యమున తీర కాలనీల జోలికి పోము

న్యూఢిల్లీ, ఆగస్టు 19: యమునా నది ఒడ్డున ఉన్న పాత కాలనీలను ధ్వంసం చేయాలని కాని జప్తు చేసుకోవాలని కాని ఢిల్లీ పాలన సంస్థ ఎటువంటి విధాన నిర్ణయం తీసుకోలేదని పట్టణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ మురసోలిమారన్ శుక్రవారం రాజ్యసభకు తెలియజేశారు.

నది ప్రవాహం సాఫీగా సాగేందుకు నాసు ఒడ్డున భూమిని జప్తుచేసుకుంటున్నట్లు నోటీసు జారీ చేశారని, అంతేకాని ఒడ్డున ఎంతోకాలం క్రితం నిర్మించిన పాత కాలనీలను ధ్వంసం చేయాలని ఢిల్లీ పాలనా సంస్థ భూమి, భవనాల శాఖ ఎన్నడు ఉత్తర్వులు జారీ చేయలేదని ఆయన తెలిపారు.

పంజాబ్ శాసనసభ పునరుద్ధరణ?

చండిగఢ్, ఆగస్టు 19:

పంజాబ్‌లో రాజకీయాలలో అనూహ్యమైన మార్పులు సంభవించనున్నాయి. రద్దయిన పంజాబ్ అసెంబ్లీని పునరుద్ధరించడానికి తీవ్రమైన ప్రయత్నాలు సాగుతున్నాయి.

1987లో శ్రీ సూర్జిత్‌సింగ్ బర్నాలా మంత్రివర్గాన్ని రద్దుచేసిన అనంతరం కొన్ని నెలలకే శాసనసభను కూడ రద్దు చేశారు.

రద్దయిన పంజాబ్ శాసనసభ గడువు కాలం కూడ వచ్చేనెలతో ముగియడం మరింత ఆశ్చర్యమైన విషయం. గత శాసనసభ ఎన్నికలు 1985 సెప్టెంబర్‌లో జరిగిన విషయంవిదితమే.

మితవాద అకాలీ నాయకులైన తెజ్దేవ్ అప్రేందర్‌సింగ్, ఎస్.జి.పి.సి. చైర్మన్ శ్రీ గురుచరణ్‌సింగ్‌తోప్రోలు గత నెల రోజులనుండి పంజాబ్ శాసన సభను పునరుద్ధరించే విషయం కేంద్రనాయకులతో మంతనాలాడుతున్నారు. పంజాబ్‌లో రాజకీయ కార్యకలాపాలను ప్రారంభించవలానికి ఆదినా శాసనసభను పునరుద్ధరించాలని వారు కేంద్ర నాయకులకు నచ్చచెప్పుతున్నారు. శాసనసభను పునరుద్ధరించే విషయంలో వాణిజ్యశాఖ మంత్రి శ్రీ అరుణ్‌నెహ్రా చురుకైనపాత్ర నిర్వహిస్తున్నారు. తెజ్దేవ్ అప్రేందర్‌సింగ్, శ్రీ తోప్రో ఉభయులు ఈ విషయమై శ్రీ నెహ్రాతో ఇటీవల సుదీర్ఘ చర్చలు జరిపారు.

శాసనసభ పునరుద్ధరణకోసం ఒకవైపు ప్రయత్నాలు జరుగుతుండగా, న్యాయవేత్తలు దీనికి వ్యతిరేకంగా వ్యాఖ్యానిస్తున్నారు.

శాసనసభను పునరుద్ధరించడానికి రాజ్యాంగంలో ఎటువంటినిబంధన లేదని పంజాబ్, హర్యానా హైకోర్టు అభిప్రాయపడుతున్నది.

గతంలో పంజాబ్ శాసనసభను ఎటువంటి కారణాలులేకుండా రద్దుచేశారని, అందుకని శాసనసభను పునరుద్ధరించాలని అకాలీదళ్‌లోంగోవాల్ నాయకులు శ్రీ రంజిత్‌సింగ్‌ఖేరా నాయకత్వంలో న్యాయవాదులు ఆలోచిస్తున్నారు.

పంజాబ్‌లో శాసనసభను రద్దుచేసి, రాష్ట్రపతిపాలన విధించడం అక్రమమని దాఖలయిన అయిదు పేర్లేరు పిటిషన్లను హైకోర్టు విచారిస్తున్నది. సమీప భవిష్యత్తులోనే హైకోర్టు తీర్పు వెలువడగలదని భావిస్తున్నారు.

వచ్చేనెల 3నుంచి హర్యానా శాసనసభ సమావేశాలు

చండీఘర్, ఆగస్టు 19: హర్యానా శాసనసభ వర్షాకాల సమావేశం సెప్టెంబరు 3 నుంచి ప్రారంభం అవుతుంది. ముఖ్యమంత్రి శ్రీ హరియాణాసింగ్ అధ్యక్షతన నేటి ఉదయం జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.

కాశ్మీర్‌లో ఒకని కాల్చివేత

శ్రీనగర్, ఆగస్టు 19: కాశ్మీర్‌లోయలో శుక్రవారం రాత్రి రైన్‌వారిలో తీవ్రవాదులు ఒక వ్యక్తిని హత్య చేశారు. పుల్వామాలో ఒక పబ్లువిశ్రామ కార్యాలయానికి నిప్పుపెట్టారు.

మోతీబాగ్ ప్రాంతంలో ఎర్రపాలు ఒక వ్యక్తిని కాల్చి చంపారు. ఆ ప్రాంతంలో గస్తీ, తిరుగుతున్న భద్రతా దళాలకు సమీపంలో తెలియని వ్యక్తి మృతదేహం లభించింది.

బాబ్రీపై సింగ్‌వైఖరి: ముస్లిం సంస్థల హర్షం

న్యూఢిల్లీ, ఆగస్టు 19: ప్రధాని శ్రీ వి.పి.సింగ్ ముహ్మద్ ప్రవక్త జయంతి రోజున నెలవు ప్రకటించినందుకు, బాబ్రీ మసీదు-రామజన్మ భూమి వివాదంలో కోర్టు తీర్పుకు నిబద్ధులమై వుంటామని ప్రకటించినందుకు భారత ఇస్లామిక్ కౌన్సిల్, ప్రపంచ ఇస్లామిక్ కౌన్సిల్, అఖిల భారత ముస్లిం యువజన, విద్యార్థులు వేదికలు హర్షం వ్యక్తం చేశాయి.

అల్లర్ల వ్యతిరేక దళాన్ని స్థాపిస్తామనే వాగ్దానం సహా జనతాదళ్ ఎన్నికల ప్రణాళికలో చేసిన వాగ్దానాలన్నిటిని ప్రధాని నెరవేర్చాలని కరీమియా ముహ్మద్ మఖురి, షా ముహ్మద్ యూపీ, అనీస్ అహ్మద్‌లు చేర్చేడు ప్రకటనల్లో కోరారు.

ప్రధాని స్వాతంత్ర్యోత్సవంనాడు చేసిన ప్రకటన పట్ల ముస్లింలు హర్షం వ్యక్తం చేశారని అనీస్ అహ్మద్ అన్నారు.

ఉద్దూపై గుజ్రాల్ కమిటీ నివేదికను కూడా అమలువరచాలని ఆయన డిమాండ్ చేశారు.

మైనారిటీ కమిషన్‌కు చట్టపరమైన హోదా కల్పించాలని మౌలానా మఖురి కోరారు. ఈ విషయంపై ప్రస్తుత పార్లమెంటు సమావేశంలో ప్రభుత్వం వెంటనే బిల్లును ప్రవేశపెట్టాలని ఆయన కోరారు.

భారతీయుమహిళలపై కువైట్‌లోఅత్యాచారాలు

త్రివేంద్రం, ఆగస్టు 19:

ఇరాక్ సైనికులు కువైట్‌లో చేస్తున్న అరాచకాలకు భారతీయులు కూడా బలవుతున్నారు. ముఖ్యంగా మహిళలు ఇరాక్ సైనికుల కామదాహానికి గురయినట్లు ప్రత్యక్షసాక్షుల ద్వారా తెలిసింది.

కొంతమంది భారతీయ మహిళలను ఇరాక్ సైనికులు బలాత్కరించినట్లు సౌదీఅరేబియా నుండి ఇక్కడికి చేరుకున్న ఎలీన్ అనే మహిళ తెలిపింది.

ఇరాక్ దురాక్రమణ తర్వాత కువైట్ నుండి సౌదీఅరేబియాకు తప్పించుకొని వచ్చిన కొందరు తెలియజేసిన వివరాలను ఆమె విమానాశ్రయంలో విలేఖరులకు తెలియజేశారు. పొరుగింటిబిడ్డ

"నా నవలే నన్ను నడిపిస్తుంది"

ఘండికోట బ్రహ్మజీరావుతో ఇంటర్వ్యూ

రైల్వేలో అతిచిన్న ఉద్యోగంలో చేరి, అక్కడితో సంతృప్తిపడక స్వయం కృషితో ఉన్నత స్థానాన్ని అలంకరించినవారు శ్రీ ఘండికోట బ్రహ్మజీరావు. నిరంతర సాహిత్య పరిశీలన చేసి రెండువందల పైచిలుకు కథలు, వైవిధ్యంతో కూడిన చాల నవలలు రాశారు. 'తెలుగు కథానిక' మీద పరిశోధన చేసారు. త్వరలో 'సాహిత్య డాక్టరు' కాబోతున్న ఆ సాహితీమూర్తితో ఓ సాయంకాలం పూట చేసిన ఇష్టాగోష్టికి అక్షరరూపమే ఈ ఇంటర్వ్యూ.

ప్ర : మీరు సాహిత్య రంగంలోకి రావడానికి గల కారణాలు చెపుతారా?

అదొక పెద్ద కథ. నాకు చిన్నప్పటినుండి ఊహాగానాలు చెయ్యడం, కథలల్లడం, చుట్టూచేరినవాళ్లకి చెప్పడం చాల ఇష్టమైన విషయాలు. నాకు 10వ సంవత్సరం వయసు వచ్చిన దగ్గరనుంచి మా తాతగారు అమరాంధ్రాలు నేర్పించారు. ఆ రోజుల్లో అవి ఎందుకు చదువుతున్నామో తెలియదు. గుడ్డిగా వల్లించేవాడిని. నేను అరవ తరగతిలో ఉండగా 'గజదొంగ' అనే డిటెక్టివ్ నవల చదివాను. దీనిరచయిత సోమరాజు రామాజరావు అని గుర్తు. తరువాత వాడేవిడు అనే నవల చదివాను. దీన్ని వేగుచుక్క గ్రంథమాల వారు ప్రకటించారు. మా తాతగారు మంచివండితులు. ఎక్కువ పుస్తకాలు నాచేత చదివించేవారు. మానాన్నిగారు పాఠశాలల డిప్యూటీ ఇన్‌స్పెక్టర్. ఆయన కూడా నన్ను ప్రోత్సహించేవారు. నేను కేవలం పుస్తకాలు చదవడమే కాకుండా నాకు



నచ్చినవాటిని కాపీ చేసేవాడిని. అరకంగా నాకు రాత అలవాటయింది. చిన్నవాటి మాగురువులు భాషమీద అభిమానం కలిగించారు. నేను ఫిఫ్తుఫారంలో ఉండగా 'సైపర్ ఆఫ్ దహేమిల్టన్' అనే ఇంగ్లీషు పుస్తకాన్ని వ్యావహారిక భాషలోకి అనువదించాను. నీలకంఠరావుగారనే గురువుగారి కిచ్చాను. అదినాకు తిరిగి రాలేదు. స్కూలుపైనలు పాసైన తర్వాత, ఎ. వి. ఎన్. కాలేజీలో చేరాను. వాయునందనశర్మ, శ్రీనివాసాచారి, నరసింహారావు, సాధుచరణ్ నవానీ, నాకుండిన మంచి సాహితిమిత్రులు.

నవానీ చెప్పిన ఒక కథని (కళాచంద్) నాటకంగా మార్చి మా కాలేజీ మాగజైన్‌లో ప్రకటించాను. ఆ రోజుల్లో శ్రీ పాద గోపాలకృష్ణమూర్తి, విశ్వనాథ సత్యనారాయణవంటి వారు మాకాలేజి కొచ్చి చేసిన ఉపన్యాసాలు నన్ను ప్రభావితుడిని చేశాయి. వెంకటావధాని గారు మాగురువుగారు. వారి నమ్రత, పాండిత్యం, చాతుర్యం, నన్ను ప్రభావితుని చేసాయి. శర్మ, నేను అవధానిగారింటికి రోజు వెళ్లేవాళ్లం. ఆనాటి మా మిత్రుడు పన్యాల రంగనాథరావు ఈయన చాల చక్కగ ఉండేవాడు. మంచి పుస్తకాలు కొనేవాడు. పద్యాలు రాసేవాడు. ఆ పుస్తకాల నన్నిటిని మేంచదివేవాళ్లం. ఎ. వి. ఎన్. కాలేజీ గ్యాలరీలో కూర్చొని సముద్రంవైపు చూస్తుండేవాడిని. మాస్టర్ల పాఠాల కంటే ఆ సముద్రమే నన్ను బాగా కదిలించింది. అందుకే ఇంటరు తప్పాను.

ప్ర : మీ మొదటి నవల ఏది? దానికి ప్రేరణ ఏమిటి?

నేను ఇంటరు తప్పాను కదా. 1941 లో రైల్వే ఉద్యోగంలో చేరాను. మొదట్లో—కొన్నాళ్లు ఉద్యోగరిత్యా బెంగాలులో ఉన్నాను. అక్కడి పల్లెలు, వాతావరణం నన్ను బాగా కదిలించాయి. ఆ ప్రేరణతో 'పరుగులిడే చక్రాలు-ప్రవహించే జీవన వాహిని' వ్రాశాను. ఇది 8 సంవత్సరాల రచన (1957-65) దీనికి ముందే సుమారు 50 కథలు రాశాను. ఈ నవలలోని 'నరసింహం' నేనే అనుకోవచ్చు. అవన్నీ నా అనుభవాలే. మాఅమ్మగారి పుట్టిల్లు నరదివాడ. 'సంగాం' అక్కడికి దగ్గర. అందుచేత నానవలలో చాలా భాగం ఈ వాతావరణంతోనే నిండి ఉంటుంది.

ప్ర : నవలంతా ముందే ప్లాను చేస్తారా?

లేదు. నేను ఏనవలని ముందుగానే పూర్తి ప్లాన్ చెయ్యను. కొన్ని ప్రధాన పాత్రలని ఎలా నడపాలో ముందుగా ఆలోచించుకుంటాను. ఆయా పాత్రలలో కనీసం ఆరు నెలలు జీవిస్తాను. ఒక్క మాటలో చెప్పాలంటే నా నవలే నన్ను నడిపిస్తుంది. దాన్ని నేను నడిపించను.

ప్ర : మీకు కేవలం రైల్వే నవలా రచయిత అనే పేరుంది. మీ సమాధానం ఏమిటి?

అది నిజమే కావచ్చు. కాని అలాఅనేవాళ్లు ఒక సంగతి గుర్తుంచుకోవాలి. నాలాగ రైల్వేల గురించి తెలిసినవారు, రాసినవారు లేరు. నేను ఆశాఖలో చాల కాలం పనిచేశాను. స్వాతంత్ర్యానికి పూర్వం బ్రిటిష్ వాళ్లు మనవారిని చాల హీనంగా చూసేవారు. ఆ సంగతులన్నీ నాకు బాగా తెలుసు. నేను చాల శాఖల్లో పనిచేసిన కారణంగా నాకు అన్ని తరగతుల ఉద్యోగుల కష్టనష్టాలు బాగా తెలుసు. శ్రామికుల గురించి చెప్పనవసరం లేదు. వారందరితో నేను కలిసిగట్టుగా ఉండడం చేత వారందరు తమ కష్టాసుఖాలు నాతో చెప్పుకునేవారు. డ్రైవరు కీవితంగురించి తెలుసుకోవాలని ఒకసారి ఒక డ్రైవరుతోపాటు చాల నేపు ఇంజనులో ప్రయాణం చేశాను.

నాటిద ఈ విమర్శ ఉండనే 'నభ్యేంది నాగావళి' రాశాను. 1922 మొదలు 1935వరకు ఉన్న దేశపరిస్థితులు ఈ నవలా రచనలో నాకు బాగా ఉపకరించాయి. మాతాతగారి జీవితం ఇందులో ఎక్కువగా కనిపిస్తుంది. నాగావళినది ఏవీ ఋతువుల్లో ఎలాఉంటుందో ఈనవలలో కవితాత్మకంగా చెప్పాను.

నామొదటి కథల్లో రైల్వేల ప్రసక్తే లేదు. నేను రాసిన 'రైల్వే భాయి' కథ ఏ శరత్ చంద్రుడో రాసినంత బాగుందని చాలమంది అన్నారు.

ప్ర : రచయితకి నిబద్ధత ఉండాలా? అక్కర్లేదా?

ఇంటిగ్రిటి ఉండాలి. అదిలేకపోవడం దొంగతనం కంటెనేరం. నావిషయానికొస్తే నేను మానవతావాదిని. సంప్రదాయవాదిని హేతువాదినంటే బాగుంటుందేమో. నాకు మార్క్సిస్టు మిత్రులు చాలమంది ఉన్నారు.

ప్ర : మీ నవలలో సామాజిక స్పృహ ఉందా?

అది జీవితంలో ఒక భాగం. రచన ఏదో ఒక సందేశం ఇవ్వాలి. సమాజాన్ని విడిచి రచన చెయ్యడం అంటే నేలవిడిచి సాము చెయ్యడమే కదా!

ప్ర : మీరు ఎన్ని రకాల నవలలు రాశారు?

చాల రాశాను. 'విజయవాడ జంక్షన్' సస్పెన్స్ థ్రిల్లర్. 'పరుగులిడే చడ్డాలు' సామాజిక నవల. ఇక టెక్నిక్ విషయానికొస్తే ప్రేమమూర్తి చాల కొత్తది.

ప్ర : సెక్స్, క్రైమ్, థ్రిల్లర్‌లు రావచ్చా?

నవచ్చినవాటిని కాపీ చేసేవాడిని. అరకంగా నాకు రాత అలవాటయింది. చిన్నవాటి మాగురువులు భాషమీద అభిమానం కలిగించారు. నేను ఫిఫ్తుఫారంలో ఉండగా 'సైపర్ ఆఫ్ దహేమిల్టన్' అనే ఇంగ్లీషు పుస్తకాన్ని వ్యావహారిక భాషలోకి అనువదించాను. నీలకంఠరావుగారనే గురువుగారి కిచ్చాను. అదినాకు తిరిగి రాలేదు. స్కూలుపైనలు పాసైన తర్వాత, ఎ. వి. ఎన్. కాలేజీలో చేరాను. వాయునందనశర్మ, శ్రీనివాసాచారి, నరసింహారావు, సాధుచరణ్ నవానీ, నాకుండిన మంచి సాహితిమిత్రులు.

నవానీ చెప్పిన ఒక కథని (కళాచంద్) నాటకంగా మార్చి మా కాలేజీ మాగజైన్‌లో ప్రకటించాను. ఆ రోజుల్లో శ్రీ పాద గోపాలకృష్ణమూర్తి, విశ్వనాథ సత్యనారాయణవంటి వారు మాకాలేజి కొచ్చి చేసిన ఉపన్యాసాలు నన్ను ప్రభావితుడిని చేశాయి. వెంకటావధాని గారు మాగురువుగారు. వారి నమ్రత, పాండిత్యం, చాతుర్యం, నన్ను ప్రభావితుని చేసాయి. శర్మ, నేను అవధానిగారింటికి రోజు వెళ్లేవాళ్లం. ఆనాటి మా మిత్రుడు పన్యాల రంగనాథరావు ఈయన చాల చక్కగ ఉండేవాడు. మంచి పుస్తకాలు

నాకూడాడు. వచ్చినా వీటికి ఒక దశాబ్ది మాత్రమే గిరాకీ ఉంటుంది. 'అతి సర్వత్ర వర్జయేత్' అన్నారు కదా. ఇటువంటి వాటిలో అసహజత్వం ఎక్కువ. ఇవి అందించే సందేశం ఏమీ ఉండదు.

ప్ర : సంఘ సంస్కరణకి ఏరకమైన సాహిత్యం ఉపయోగపడుతుందని మీ అభిప్రాయం?

పుస్తకాలు చదివి ఎంతమంది బాగుపడ్డారో చెప్పండి రచనలు కేవలం ఉపదేశాత్మకాలే అవుతాయి. నవల కానీ కథ కానీ మనసును కదిలించాలి. అది మేలు చేస్తుందా లేదా అనేది సెకండరీ. నేనెప్పుడూ దీనిగురించి ఆలోచించిరాయను. అలాగే సినిమా కోసం నవలలు రాయడం కూడ మంచిపనికాదు.

ప్ర : పత్రికలు నవలా సాహిత్యానికి మేలు చేస్తున్నాయా?

పత్రికలు ఈ సాహిత్యానికి దెబ్బతీస్తున్నాయి. పేరు పొందిన రచయితలవే వేస్తున్నారు. సాహిత్యపు విలువలున్నవి వెయ్యడంలేదు. నవలలని నడిపిస్తున్నది రచయితలా? పాఠకులా? అన్నది నా ప్రశ్న.

ప్ర : రచనల్లో శృంగారానికి ఎంతస్థానం ఉండాలి?

శృంగారాన్ని చెప్పవలసినంతవరకే చెప్పాలి. ఎక్కువ కాకూడదు. ఇది కూరలో మసాలా వలె ఉండాలి. సమాజంగా ఉండాలి.

ప్ర : పోటీలకోసం రాసే నవలలు పకడ్బందిగా ఉంటాయా?

ఉంటాయి. నామాట కొస్తే నేను చాల నవలలు పోటీకే రాసాను. పోటీలు పెట్టబట్టే కొన్ని మంచి - నవలలు వచ్చాయి. రచయితకి పోటీయే పెన్నిధి. న్యాయనిర్ణయం. సక్రమంగా జరిగితే ఇంకా మంచి నవల లొస్తాయి.

ప్ర : మీ శ్రామిక శకటానికి ఆధారం ఏమిటి? పాత్రలు సజీవాలా? కల్పితాలా?

తెలుగువాళ్లు పైదేశంలో పడుతున్న కష్టాలు, వాళ్ల ఆవేదనలు దీనికి ఆధారం. కమ్యూనిటీ లైఫ్ ఎలా ఉంటుందో ఇందులో కనిపిస్తుంది మొత్తం ఆంధ్రదేశం ఖర్గ్‌పూర్‌లో కనిపిస్తుంది ఇందులోని చాల పాత్రలు సజీవాలే. ఈ నవల కోసం ఎందరినో ఇంటర్వ్యూలు చేశాను. వాళ్ల కష్టసుఖాలు తెలుసుకున్నాను.

ప్ర : నవలా రచనవల్ల మీకు సజీవ పాత్రలవల్ల ఇబ్బంది రాలేదా?

వచ్చింది. 'రాగలత'లో 'రాజరత్నం' పాత్రవల్ల కొంత ఇబ్బంది వచ్చింది. ఈ పాత్ర కళావంతుల జీవితాలని వివరిస్తుంది. అలాగే 'గులాబి ముళ్లు' రాసినపుడు కూడ కొన్ని సమస్యలొచ్చాయి. ఎవరి మనసును గాయపరచడం ఇష్టంలేక చాల విషయాలని తేల్చి రాశేసాను.

ప్ర : సుఖాంత, విషాదాంతాల్లో ఏరచన కష్టం?

చేతనైన వాడికి ఏదీ కష్టంగాదు. ట్రాజెడీ కాక పోతే పీల్లేనపుడే దాన్ని రాయాలి. మనసుకి హత్తుకునేటట్లు జాగ్రత్తగా రాయాలి దేన్నైనా.

ప్రశ్న: రచయితలే రచనలని ప్రచురించుకునే అవకాశం మనకి కలుగుతుందా?

పబ్లిషర్లు, ఎడిటర్లు మంచిరచయితలనైనా నట్టేం చుకోవడంలేదు. ఇదొక రకమైన సాహిత్యపు ఊచకోత. నవలారచయితలైనా సహకార సంఘాలుగా ఏర్పడి మంచినవలలని తమంతతాము ప్రచురించుకోవాలి.

ప్ర : నవలల్లో సినిమాల్లో స్త్రీ పాత్రలని చిన్న బుచ్చుతున్నారనే వాదం మీద మీ అభిప్రాయం?

ఇదొక రకంగా స్త్రీజాతి గొంతు నులమడమే. నేనివని చెయ్యలేదు. నా నవలల్లో స్త్రీలందరు ధైర్యవంతులే. వ్యక్తిత్వాన్ని నిరూపించుకున్నవాళ్లే. స్త్రీని అగౌరవించేవని ఎవడు చేసినా క్షమించలేను. స్త్రీ పురుషుల పరస్పర ఓపకాలే కాని ఇంకొకటి కాదు. స్త్రీ అబల కాదు.

ప్ర : మంచి రచయిత అంటే ఎవరు?

కథని సమర్థంగా నడపగలవాడే మంచి రచయిత. మిగిలినవన్నీ దానిలో అంతర్భాగాలే.

ప్ర : ప్రస్తుతం ఏమైనా రాస్తున్నారా?

'గాలివాన' అనే నవల రాశాను. 'ప్రతిమ' ఇంకా ప్రచురణకి నోచుకోలేదు. చారిత్రిక నవల రాద్దామని ఉంది. 5 సంవత్సరాలనుంచి పరిశోధన చేస్తున్నాను. పేరుపెట్టని బుద్ధిస్టు నవల సగం వరకు రాశాను. అది సుమారు 800 పేజీలు రావచ్చు.

ప్ర : మీనవలల్లో కథల్లో మీకు బాగా నచ్చిందేది?

చెప్పడం కష్టం. అవన్నీ ఒక కోవకి చెందినవి కావు. వువ్వుల్లో వేటి సౌందర్యం వాటివి. వైవిధ్యం ఉన్న నవలలు నావి.

ప్ర : రచయితలకి మీరిచ్చే సందేశం ఏమిటి?

క్షుద్రసాహిత్యాన్ని ఆపాలి. పాఠకుల అభిరుచిని మార్చాలి. వాళ్లకి కావలసిన మంచిని అందించాలి.

ఇంటర్వ్యూ: పి. జగన్నాధరావు

కవిత్వమొక తీరని దాహం

మౌనానికీ కూడా...

మౌనానికీ కూడా భాష వుంటుంది
మూగకి గొంతు వున్నట్టు,
అలోచనలకు రెక్కలు మొలిచినట్టూ
మౌనానికీ భాష వుంటుంది.

భూమి పొరల్లో దాగిన జీవన శిధిలాల లాగ
గుండె పొరల్లోని భావ శిలాజాల
మౌనానికీ భాష వుంటుంది.

చెట్టునీ, పొలంగట్టునీ, పంటచేలనీ
నీలి మబ్బుల్నీ, ఇంద్రధనుస్సుల్నీ
నింగినీ, నేలనీ, సమస్త ప్రకృతినీ
నీ కలంలోకి ఆవాహన చేసి
కాగితమ్మీద వొంపిన అక్షర సముదాయ
మౌనానికీ భాష వుంటుంది.

తన మెడలో మాంగల్యానికి మురిసి
తన సుకుమార కోమల దేహం
అగ్నికి అహుతిచ్చిన అటవిక దృశ్యాన్ని
నవజీవన దృశ్యంగ ఫిల్మీకరించి
జాతి ప్రజల కంటి పొరలపై ప్రదర్శింపబడిన
మూకీ చిత్ర చలన మౌనానికీ
తప్పకుండా భాష వుంటుంది.

కంటి కొసల అనాచ్ఛాదిత నిట్టూర్పుల
సందేశాల సంకేతాలకీ
వాహనాల జాజ్ మ్యూజిక్ రణగొణ ధ్వ
రోడ్డు వారగా విరాగిలా నడుస్తున్న
నిరుద్యోగి ఆలోచనల డిగ్రీల మౌనానికీ
భాష వుంటుంది.

అతను కసితో విసిరిన సిగరెట్ పీకగానూ
మ్రోడైన వేయ్యేళ్ల అజ్ఞాన వృక్షం
మళ్లీ చిగురించినప్పుడు
మరణాసన్న వర్షీయసి
నవ యౌవనిలా సింగారించినప్పుడు
మౌనాన్ని బ్రద్దలు చేసి
కంఠ స్వరాలు విప్పేదెవడు
చేతులు చాచి కౌగిలించుకొనెదెవడు
మౌనం అర్థాంగీకార ఆమోదం కాదు
మౌనం తుఫాను ముందరి ప్రశాంతత
మౌనం ప్రేలుడుకి ముందరి గంభీరత

-చందోలు చంద్ర

దేశ దేశాల కవితా రహస్యం హిందీ కవిత

సాగరముద్ర

సాగరం మీద
ఉదాసీనమైన ఛాయపడుతూంది
నా మనస్సులో
అదే దాహం కదులుతూంది

అల మీద అలమీద అల;
ఎక్కడా మార్గమేదీ కనిపించట్లేదు
జాము దాటిపోయింది
మరి చూపు అక్కడే నిల్చిపోయింది

ముడి మీద-
దాన్ని విప్పాలనే
కోర్కె లేదు, మాకు నేర్పులేదు

మళ్ళీ చీకటి అలుముకుంది;
జలం స్థిరం - సమీరం స్థిరం;

తీవ్రవాంఛ, అస్పష్టంగా వుంది
నిప్పు రవ్వలు వెదజల్లుతూంది

మూలం:
అజ్ఞేయ్

అను: హెచ్. హీరాలాల్

సమీక్ష

స్వీకారం

సింహాల కథ-డాక్టర్ మహీధర నళినీమోహన్
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, ప్రచురణ, 36 పేజీలు, 1/8డెమీ, రు. 10-00.

ఏనుగుల కథ-డాక్టర్ మహీధర నళినీ మోహన్
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, ప్రచురణ, 36 పేజీలు, 1/8డెమీ, రు. 10-00.

దక్షిణాయనం-నాటిక, అర్. పట్టేశ్వరరావు
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, ప్రచురణ, 40 పేజీలు, 1/8క్రౌన్, రు. 4-00. పై నాలుగు పుస్తకాల ప్రతులకు : విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, 4-1-435, విజ్ఞానభవన్, బ్యాంకు స్ట్రీట్, హైదరాబాద్-500 001, విశాలాంధ్ర బుక్ హౌస్, అన్ని శాఖలు.

పాదరేణువు-పద్యకావ్యం-డాక్టర్ శ్రీరామారావు
24+vi పేజీలు, 1/8 డెమీ. వెల : లయము, ప్రతులకు: డా. శంకర శ్రీనివాస్ గీతా క్లినిక్, ఏలూరు, ప.గో.జిల్లా

హస్త సాముద్రిక సర్వస్వం-
శార్వరి పబ్లిషింగ్ హౌస్, తిరుపతి 256 పేజీలు, 1/8 డెమీ, 40 రూపాయలు : శార్వరి పబ్లిషింగ్ హౌస్, 20-శివజ్యోతినగర్, తిరుపతి-517 507.

పోతన భాగవతము-సరళ గద్యానుసహితము, సప్తమ స్కంధము, జంధ్యాల వేంకటేశ్వరశాస్త్రి.
తిరుమల తిరుపతి దేవస్థానములు 236+xx పేజీలు, 1/8, డెమీ, రు. ప్రతులకు : కార్యనిర్వహణాధికారి, తిరుమల దేవస్థానములు, తిరుపతి-517 507.

మారుతున్న విలువలలో ప్రేమ: కౌన్సెల్ విశ్లేషణ

ప్రకృతితో మానవుడు సాగించే నిరంతర పోరాటంలో ఎప్పుడూ విజయాలే సాధ్యంకావు. అతని అపజయాలు ఒక నైరాశ్యాన్ని ప్రోదిచేస్తూ వుంటాయి. నిస్పృహలూ అవరిస్తూ ఉంటాయి. లోకంలో ప్రతీది మార్పు పొందక స్థిరరూపంగానే వుంటుందనే భావాన్ని నైరాశ్య పరిస్థితులు కలిగిస్తూ వుంటాయి. శబ్దగతమైన భావం సైతం శబ్దం వలెనే పరిణామ రహితమేనపిస్తుంది.

ప్రధానంగా జ్ఞానం విద్యాభ్యాసంపై ఆధారపడి పెంపొందుతుంది. భౌతిక వాస్తవికతలోని అంతర్భాగాల గురించిన అస్పష్టత జ్ఞానం వల్ల తొలగుతూ వుంటుంది. ఈ జ్ఞానాభివ్యక్తినే మనం ప్రత్యయమని పిలుస్తున్నాం. ప్రత్యయమంటే వివిధ వస్తువుల గురించిన స్థూలమైన సమాచారం అన్నమాట. ఉద్దేశించిన వస్తు తత్వాన్ని ప్రత్యయం పూర్తిగా వర్ణించలేకపోవచ్చు. ఏలానా వస్తువులు ఏలానా తత్వం కలవనీ విశదీకరించనకపోవచ్చు. కాని ఒక అనిర్దిష్ట పరిజ్ఞానం-మనకనుల ముందుగల వస్తువుల గురించి మాత్రం తక్షణం ప్రజ్వలిస్తుంది. ఈ ప్రజ్వలనం వస్తువు మూర్తి దాలుస్తున్న క్రమంలోనే మన మనస్సులో స్ఫురిస్తుంది.

నేలపై నడిచే తనకన్న చిన్న జంతువులన్నీ తనకు ఆహారమేనన్న స్థురణ కుక్కకు సహజాతంగానే అభిస్తుంది. దాని ఆహార పదార్థాలను మఘం ఎలుకలనీ, పిల్లులనీ, కుందేళ్ళ నీ పేర్లు పెట్టుకొని వ్యవహరిస్తూంటాం. ఈ వైవిధ్యమెరుగని కుక్క అజ్ఞానాన్ని చూసి నవ్వుకుంటూంటాం. కాని కుక్క మాత్రం వివిధ జంతువులకు వివిధమైన పేర్లు పెట్టుకొని మనసులో సైతం వ్యవహరించదు. కాని తాను పేరాడే జంతువు ననుసరించి ఒడువూ సంవిధానం వుపయోగించి చాతుర్యంతో దానిని పట్టి తినడానికి పూనుకుంటుంది.

మనుషుల్లో సైతం చూపు, పరిచయమూ దూరమయ్యే కొద్దీ అంతరిక విభేదం విస్పష్టమవుతుంది. పరిచయం గాఢమయ్యే కొద్దీ వైవిధ్యం విస్పష్టమవుతూ వుంటుంది. ఈ స్థాయీ భేదం జంతువులకుండదు.

ప్రేమ గురించి సామాజిక అభిప్రాయాలు విచిత్రంగా వుంటాయి. ప్రేమ అనేది విశ్వలమైందనీ, స్వచ్ఛస్థటికంగా మనస్పూదయాలలో మెదుస్తూ వుంటుందనీ ఆదర్శవాదంతో భావించడంకద్దు. కాల్పనిక కవుల ప్రభావంలో తలమునకలైన వాళ్లమైతే చెప్పవలసినదేముంది? ఆదర్శవాద నవలల పాఠకులమో, సినీ చిత్ర ప్రేక్షకులమో అయితే యీ ప్రేమ గురించి మనం మరీ ప్రమాదంలో పడిపోతాం. ప్రేమను స్వర్గద్వారంగా చిత్రించుకుంటాం. లేదా వీరఫౌతికవాదుల మైతే ప్రేమ కేవలం శరీర గత కామవాంఛ మాత్రమేనని సింప్లిఫై చేసుకుంటాం.

కాని మనస్తత్వవేత్తలు-ప్రేమ అనేది ఒక సహజాతమనీ, అది ఒక తీవ్ర ప్రతిస్పందనమనీ, ఒక నిశ్చిత ప్రవర్తనాశీలం కలదనీ, ఒక అంతరిక ప్రేరణాత్మకమనీ నిర్వచిస్తారు. మనోవిశ్లేషణలో ప్రేమ ఒక ద్రవ్యాత్మక మనోశక్తిగా నిర్ణయిస్తారు. అది 'లిబిడో' అనే మనోభాగం నుంచి ఉద్భూతమై కామ వాంఛగా పరిణామం చెందుతుందంటారు. స్వయం సిద్ధమానసికాంతర్భాగమే లిబిడో. ఈ లిబిడో సామాజిక మర్యాదలకు లోబడి సంయమనం చెందుతుంది. విషక్షల వల్ల అదుపు చేయబడుతుంది.

ప్రేమ అనే మాటను మనమొక నిర్దిష్టార్థంలో నియమితమొనర్చుకుంటే-అది వివాహ వ్యవస్థతో పాటుగా పరివర్తన పొందడం కనిపిస్తుంది. వివిధ చారిత్రక దశలతోపాటు దానిరూపం సైతం సంవదితం కావడం అర్థమవుతుంది. వస్తుతః చూస్తే-మానవుల మానసిక ఆవేశాధాతువులకు మనమిచ్చిన రూపకల్పనయే ప్రేమగా అవగతమవుతుంది. అన్ని భాషలలోని పదప్రయోగాలూ సాధారణంగా ఈ నిర్వచనంతో ఏకీభవిస్తాయి.

"నేను ప్రేమిస్తున్నాను" అనే అభివ్యక్తిని అటు సామాజికంగానూ, యిటు వైయక్తికంగానూ సర్వామోదకలా మార్గంలోనే ప్రయుక్తం చేయబడుతుంది. వైయక్తిక పరిధిలో మానసికరైంగి కావేశాల ఏకస్థాయినే అభిలషించడం జరుగుతుంది. ఫ్రాయిడ్ అనుయాయులు యిలాగే వివరిస్తారు. కాని మార్క్సికవాదులు ప్రేమను దైవానికి పర్యాయపదంగా ఉన్నతీకరిస్తూంటారు. ఈ నిర్వచనమేయథార్థమైతే ప్రపంచాన్ని ప్రేమే గుండ్రంగా పరిభ్రమింప చేస్తోందనుకోవాలి. కాని అంతకన్న యథార్థమైన విషయమేదంటే-సమాజమే ప్రేమ చుట్టూ ప్రదక్షిణం చేస్తోందన్నది.

ఒక వస్తువు అస్తిత్వానికీ-దాని యథార్థ స్వరూపానికీ వుండే సంబంధం వంటిదే ప్రేమ సంబంధం కూడా. దానిని సైతం గతితర్కం విశ్లేషించగలుగుతుంది. భావవాదులు చెప్పేటట్లుగా ప్రేమ అనేది ఒక అనిర్వచనీయ బ్రహ్మపదార్థమేమీకాదు. ప్రేమ మనుషుల శారీరక మానసిక సంబంధి మనుషులు సమాజబద్ధులు. సమాజం ఆర్థిక వస్తూత్పత్తినే ప్రధానధ్యేయంగా వుంచుకొని సాగుతుంది. ఆలోచన ఆచరణను నడుపుతుంది. కాని అచరణే చైతన్యాన్ని ప్రాదుర్భవింపచేస్తుంది. కనక యీ రెండూ కలుస్తూ పేర్పడుతూ సాగుతాయి. సంఘర్షిస్తూ ఒకదానితో పేరొకటి పారస్పర్యం నెరపుతూంటాయి.

ఈ సంఘర్షణలో ఏదో ఒకటి రెండోదాన్ని త్రోసి రాజనే స్థితి ఏర్పడదు. సమాజ పరిణామంలో, అంటే సమాజ క్రమ వికాసంలో-ఆలోచన-ఆచరణ-చైతన్యం అనే త్రి గుణాలు నిరంతరాయంగా అభివృద్ధి చెందుతాయి. మానవ జీవితం యిటు సదాజిజ్ఞాసపై ఆధారపడి జ్ఞాన సముపార్జన చేస్తూ వుంటుంది. అటు ఆర్థికోత్పత్తి విధానాలను మెరుగుపరచుకుంటూ పురోగమిస్తుంది. సమాజంలో ఈ రెండూ అంతర్లీన శక్తులుగానే పెంపొందుతాయి.

ప్రేమ ఒక అధిభౌతిక పదార్థమనీ, అది ఆత్మశక్తితో అవతరిస్తుందనీ నమ్మేవారికి-ప్రేమ సైతం ఆర్థికోత్పత్తి ననుసరించి క్రమ వికాసం పొందుతుందేదే అనేమాట నవ్వుతాలుగా కనిపిస్తూ వుంటుంది. ఆర్థికోత్పత్తి భూమికనుంచే ప్రేమ సైతం ఉత్పాదకమవుతుందనే సత్యం మోటుమాటగా భావవాదులకు వివిపిస్తుంది. కాని నిజానికి మనం మన పార్థివ శరీరాలతోనే ప్రేమిస్తున్నాం. పాదార్థిక సముదాయాన్నే భోజనంగా మార్చుకుంటున్నాం. భౌతిక శరీరం అనే ప్రాతిపదిక లేనపుడు శ్రమ శక్తి మృగ్యమే. ప్రేమ శక్తి అగోచరమే! వాస్తవికానుభవాన్ని కేవల ప్రత్యయంగా మార్చుచూచేవారే ప్రేమను దైవీకరణ చేస్తుంటారు.

గాఢంగా ప్రేమించుకొనే యిరువురి స్థితిని మనమీ పరీక్షల ద్వారానే పోల్చుకోగలుగుతున్నాం. ఐతే యీ పోల్చుకోవడం అనభివ్యక్తంగా సాగుతుంది. ఆ యిరువురూ ఒక పారస్పర్యబంధంతో బ్రతకాలనుకుంటున్నారు. ఒకే ఆర్థిక ప్రాతిపదికపై సామాజిక జీవులుగా జీవించాలను కుంటున్నారు. ఇదీ పిండితార్థంగా ఆ జంటపై మనకు కలిగే అభిప్రాయం! ఆ యిరువురి మధ్యగల ప్రేమ సంబంధాన్ని జీవశాస్త్ర దృష్ట్యా అవగాహన చేసుకోదలిస్తే-అది లైంగిక సంబంధాల పరిమితిలోనే సృష్టనడుతుంది. ఈ జీవానుబంధం మాత్రం, సామాజిక ఆర్థికోత్పత్తి విధానం కన్న పూర్వం నుంచీ సాగుతున్నదే! జంతువుల గుంపుకు సమాంతరంగా ఆహార సేకరణ దశనుంచీ సంతానోత్పత్తి సహజాతంగా స్థిరపడేవుంది. స్వజాతి పునస్సృష్టి జీవికి ప్రాథమిక లక్షణమే!

అయితే అదిమ వైయక్తిక స్వరూపంలో ఆహారాన్వేషణ సాగుతున్నదశలోనే జీవనప్రదాతగా ఆర్థికోత్పత్తి కోసం అన్వేషణ ప్రారంభమైంది. స్వజాతి అభివృద్ధి ప్రారంభమైంది.

ఇటు సమాన్యుల అభిప్రాయంలోగాని, అటు తాత్త్వికుల చింతనలోగాని ప్రేమకు గట్టిపునాదులే ఏర్పడ్డాయి. తరతరాలుగా ప్రేమభావం గుర్తింపబడుతూనేవుంది. ప్రేమే లేకపోతే దంపతుల లైంగిక బంధం స్థిరంగా మనగలడం సాధ్యం కాదనే విశ్వాసం సామాన్యులలో వుంది.

ఐతే ప్రేమ బహుముఖీనమైనది. దాంపత్య జీవితాన్ని బంధించగలిగే దొక్కటే ప్రేమకాదు. మనిషినీ మనిషినీ గాఢంగా పెనవేసే స్నేహం కూడా ప్రేమకు పర్యాయరూపమే. కుటుంబ సంబంధాలను, ముఖ్యంగా తల్లితండ్రులను సంతానం పట్ల పెనవగలిగేది ప్రేమే. పాలకులకు పాలితుల పట్ల కలిగేదయగాని, గురువుకు శిష్యులపట్ల కుదిరేవాత్సల్యంగాని, పెంపుడు జంతువులకు తమ సంతానంపైనా- తమ యజమానిపైనా వుండే మమకారంగాని ప్రేమకు పర్యవసానాలే!

ప్రేమకు గల బహుముఖాల నడుమ సున్నతమైన విభేదం లేకపోలేదు. కాని విశాలార్థంలో ప్రేమగానే స్థూలంగా వ్యవహరింపబడుతుంది. మానవజాతి క్రమ వికాసంలో రూపొందించుకొన్న మతాలన్నీ ప్రేమను గురించి గాఢంగానే భావన చేశాయి. మానవుల అవచేతనలో వుండే ప్రేరణాత్మక సంబంధాలను ప్రతికాత్మకంగా పవిత్రీకరించే కృషికి మతాలన్నీ అంకితమవుతూ వచ్చాయి. మతాలన్నీ తరచుగా దేవుని గురించీ, ఆత్మవిమోచనం గురించీ, స్వర్గ నరకాల గురించీ ప్రస్తావిస్తూనే ఉన్నాయి. మార్క్సికవాదం ప్రేమే దైవం అనే స్థాయికి మతాన్ని ఆయత్తం చేసింది.

కాని ప్రేమ అనే మానసిక ఆవేశం ఆర్థికాంశాల ప్రేరణతోనే పెంపొందుతూంటుందనే సత్యాన్ని మతాలు విస్మరించాయి, లేదాదాచి పెట్టాయి. అయినా మతాల స్థితిగతుల్నీ-పెంపుతుంపుల్నీ నిర్ధరించేది సైతం ప్రేమ కావడం విచిత్రమే!

ప్రతియుగంలోనూ మానవ జాతి గుణాత్మకంగా సాధించే విలువలు-యిటు మానసిక ఆవేశాలతోనూ, అటుసాంకేతిక విజయాలతోనూ సంబంధం నెరపుతూనే వుంటాయి.

సాధారణ భౌతిక లక్షణాలలో మనిషి కూడా-ఇతర జంతువుల వంటివాడే! అతని ప్రవర్తనా శీలాలు-అనుభవాలననుసరించి సునిశిత మవుతూ వచ్చాయి. బాహ్యావాస్తవికత పట్ల నిరంతర జాగరూకత కలిగించాయి. తద్వారా జంతు జీవనం కన్న ఎంతో ఉత్తమ సాంఘిక జీవితాన్ని సాధించాయి.

ఈ క్రమ వికాసాన్నే అధ్యయనం అనవచ్చు. మానవుల సామూహిక అధ్యయనం ప్రేమపూరితంగా సాగుతుంది. ఇతరులతో కలిగే పరస్పర ప్రేరణేత్సాకాలవల్ల వికసనం పొందుతుంది. మానవ జాతి

కరెంట్ కొరతే మా సమస్య

వ్యవసాయానికి కరెంట్ ఇవ్వకపోవడమే నకిరేకల్ నియోజకవర్గంలో అతి పెద్ద సమస్య అని ఆ నియోజకవర్గం నుంచి శాసనసభ్యుడిగా సి.పి.ఎం తరఫున ఎన్నికైన శ్రీ నర్రా రాఘవరెడ్డి చెప్పారు. తమ నియోజకవర్గంలోని ఐదు మండలాలలో రెండున్నర వేల వ్యవసాయిక కనెక్షన్లు దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని ఆయన ఒక ఇంటర్వ్యూలో తెలిపారు. వీటిలో సుమారు 1800 దరఖాస్తులు మంజూరైనప్పటికి ఈ సంవత్సరం 125 కనెక్షన్లకే వర్క్ ఆర్డర్ ఇచ్చారని చెప్పారు. నల్గొండ జిల్లాలో మొత్తం 20 వేల దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా 14 వేలు మంజూరైనాయని వాటిలో 1500 కనెక్షన్లను మాత్రం ప్రస్తుత సంవత్సరంలో ఇస్తున్నారని తెలిపారు.

వ్యవసాయ కనెక్షన్లకోసం దరఖాస్తు చేసుకున్న వారిలో బలహీనవర్గాల వారు ఎస్.సి, ఎస్.టి.లవారు ఉన్నారని వివరించారు. చాలా భాగం బావుల జీవనాధార పథకాల కింద మంజూరైనవే నని చెప్పారు. సంవత్సరానికి నాలుగు వేలు మంజూరుచేసే ప్రభుత్వం వేయి బావులకైన విద్యుత్ సరఫరా చేయకపోవడమేమిటని ఆయన ప్రశ్నించారు. గతంలో ఒక్కో సంవత్సరం ఆరువేలు, పదివేలు పోగైన కనెక్షన్లు ఇచ్చేవారని ఇప్పుడు 1500 కూడా ఇవ్వడంలేదని అన్నారు. ఈ బావులకు కనెక్షన్లు ఇస్తే మూడువేల కుటుంబాలకు ఉపాధి లభిస్తుందని కుటుంబానికొక ఉద్యోగం ఇస్తామనే ప్రభుత్వం ఉపాధి ఉన్నవారిని ఎందుకు ఎండ దెబ్బతున్నదని ఆయన అన్నారు. నియోజకవర్గంలో మొత్తం 480 ట్రాన్స్‌ఫార్మర్లు ఉండగా అందులో 160 ఓవర్‌లోడ్ అయి వున్నాయని చెప్పారు. ఇందువల్ల లోవోల్టేజి సమస్య ఏర్పడి మోటార్లు తరచు కాలిపోతున్నాయని తెలిపారు. కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లను 24 గంటల్లోగా మార్చాలనీ, కాని ఒక్కోసారి వారం, రెండు వారాల చొప్పున సమయం పడుతున్నదని అన్నారు. కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లను కాంట్రాక్టర్లు సరిగా మరమ్మత్తు చేయకపోవడంవల్లకూడా సమస్య ఏర్పడుతున్నదని చెప్పారు.

మూసీప్రాజెక్టు ఫలించనిస్వప్నం

మూసీ ప్రాజెక్టుక్రింద సుమారు 15 వేల ఎకరాలకు సాగునీరు ఇస్తామని చెప్పి నిర్మిస్తే ఇప్పుడు రెండువేల ఎకరాలు కూడా నీరుసరిగారావని ఆయన అన్నారు. మొదట రెండు పంటలు వేసుకోవాలని అన్నారని మళ్లీ వర్షం

వస్తే వేసుకోమని అన్నారని తెలిపారు. గొరారం ప్రాజెక్టుక్రింద కూడా పంటలపాగు ఇదేవిధంగా ఉందని మూసీ నుంచి ఈ చెరువుకు నీరు తెచ్చే కాల్వ అక్కడక్కడ తెగిపోవడంవల్ల ఆశించిన ప్రమాణంలో పంటలకు నీరు అందడంలేదని అన్నారు. సాగర్ ఎడమకాల్వ క్రింద నాలుగైదు ఊర్లకు లిఫ్ట్ ఇరిగేషన్ సౌకర్యం వుందని అయితే ఆ పథకాలు కూడా సరిగా పనిచేయకపోవడంవల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు.

రోడ్ల విషయానికి వస్తే వాటి పరిస్థితి కూడా బాగాలేదని తెలిపారు. మూసీ ప్రాజెక్టు - ఆయకట్టుక్రింద 150 కిలోమీటర్ల రోడ్లు బాగోగులను ఇరిగేషన్ శాఖ వారు పట్టించుకోవడంలేదని అర్ అండ్ బి వారిని అడిగితే నిధులు ఇస్తామని అంటున్నారు తప్ప ఇవ్వడంలేదని చెప్పారు. పంచాయతీరాజ్ రోడ్లు 300 కిలోమీటర్లు ఉండగా వాటి నిర్వహణ కూడా సరిగాలేదని అన్నారు.

అప్గ్రేడ్ ప్రయిమరీ అనాధపాఠశాలలు

తమ నియోజకవర్గంలో చెక్కు ప్రాథమిక పాఠశాలలను అప్గ్రేడ్ ప్రయిమరీ పాఠశాలలుగా మార్చినప్పటికీ వాటిలో తగినంత మంది ఉపాధ్యాయులను నియమించలేదని చెప్పారు. తెలుగు, హిందీ పండితులకు, పి.ఇ.టి.లకు స్పెషల్ టీచర్లను నియమించారని అయితే ఆ తరువాత వారిని రెగ్యులరైజ్ చేసి వేరే ప్రాంతాలలో నియమించారని తెలిపారు. ఇదేమంటే పాఠశాలల్లో ఈ సబ్జెక్టులకు టీచర్లు లేరని, ఎడవతరగతి ఉండే చెక్కు పాఠశాలలు ఇద్దరు ఉపాధ్యాయులతో నడుస్తున్నామని చెప్పారు. సెకెండరీ గ్రేడు వారిని చెప్పమంటున్నారని వారికి ఇదివరకటి లెక్కలే అర్థంకావని అన్నారు. ఈ సమస్య గురించి విద్యాశాఖ కార్యదర్శి పాఠశాల విద్యా డైరెక్టర్‌కు ఎన్నిసార్లు చెప్పినా ఫలితం సున్నా అని ఆయన చెప్పారు. ఆపరేషన్ బ్లాక్ బోర్డు పథకంలో ప్రణాళిక క్రింద కొందరు ఉపాధ్యాయులను నియమించారని వారికి ఆర్థికంగా జీతాలు రాకపోతే పాఠాలు ఏం చెబుతారని అన్నారు. ఇకపోతే పాఠశాలల్లో స్వీపర్లను పార్ట్‌టైం వేతనంలో నియమించారని వీరి వేతనాలకు, చాక్‌పీసులకు, ఉప్పర్లకు, ఇచ్చే కంటింజెన్సీ గ్రాంటు ఏమాత్రం సరిపోవడంలేదని చెప్పారు. స్వీపర్లకు మొదట 75 రూపాయలు, ఆ తరువాత 150, 250 రూపాయలు చొప్పున చెల్లించాలని ఉత్తర్వు ఇచ్చిన ప్రభుత్వం పెంచిన మొత్తానికి అనుగుణంగా కంటింజెన్సీ గ్రాంటును పెంచాలని కోరితే పట్టించుకోవడంలేదని చెప్పారు.

రక్షితనీటి సరఫరా పథకాల విషయానికొస్తే చాలా గ్రామాలకు పథకాలను మంజూరు చేసినప్పటికి అవి అమలు జరగడంలేదని తెలిపారు. ప్రభుత్వం కొన్ని గ్రామాలను సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించి కేంద్రం ఇచ్చిన నిధులను వినియోగించేందని చెప్పారు. అయితే అదనపు పరిస్థితుల వర్షాభావంవల్ల సమస్యాత్మక గ్రామాలసంఖ్య తెరిగిపోతుందని తెలిపారు.

పోస్టుమార్టంసౌకర్యం లేని నకిరేకల్!

నకిరేకల్ నాలుగు మండలాలకు కేంద్రమైనప్పటికీ అక్కడ ఆస్పత్రిలో పోస్టుమార్టం సౌకర్యంలేదని చెప్పారు. అందువల్ల [illegible] చేయించడానికి [illegible] పోలీసులకు [illegible] తీసుకెళ్లి [illegible] కోల్పోవలసి వస్తుందని [illegible] త్రిలో సదుపాయం కల్పించాలని గత పదేళ్లనా విజ్ఞప్తి చేస్తున్నప్పటికీ ఫలితం లేదని చెప్పారు. ఆస్పత్రులలో సిబ్బంది కూడా సరిగా ఉండరని మందులు సరిగా కేటాయించి ఉన్నప్పటికీ సిబ్బంది తో సరిగా పని చేయించుకోవడం అవసరమని తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీబోర్డు

మాజీ తాత్కాలిక కార్మికుల సీనియారిటీ జాబితా ప్రచురణ.

నాగార్జునసాగర్ హైడ్రోఎలక్ట్రిక్ స్కీమ్ కాంట్రాక్ట్స్‌లో యిదివరకు కాజువల్ లేబర్‌గా పనిచేసిన వారి నుండి అర్హులైన మరియు తగిన అభ్యర్థులను నాగార్జునసాగర్ పవర్‌హౌస్ మరియు రైట్ కెనాల్ పవర్‌హౌస్‌లలో గల ఖాళీ రెగ్యులర్ ఉద్యోగాలలో భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవిద్యున్మండలి నిర్ధారించింది. నాగార్జునసాగర్ హైడ్రోఎలక్ట్రిక్ స్కీంలు కాంట్రాక్ట్‌నకు చెందిన పేట్ల ఆఫీసులందు లభించిన రికార్డుల ప్రకారం మరియు W.P.No.2555/82, W.A.No.S/390/85/481/85 మరియు 973/85ల పరిధిలోకి వచ్చే మేరకుగల మాజీ కాజువల్ కార్మికుల జాబితా యీ క్రింద యివ్వబడింది.

క్రమ సంఖ్య	పేరు	తండ్రిపేరు	మొదటి ఒప్పందం తేది	పనిచేసిన మొత్తం రోజులు
	సర్వశ్రీ			
1	జి.మహేష్	జి.రాములు	16-2-77	828రోజులు
2	జి.నాగరాజు	జనప్ప	1-11-77	720రోజులు
3	పై.ఆంథోని	పై.యూనస్	16-5-76	690రోజులు
4	ఎ.వరప్రసాద్	ఎ.రోసయ్య	4-1-77	620రోజులు
5	పి.సత్యనారాయణ	రామచంద్రయ్య	4-1-77	620రోజులు
6	జి.జె.సుందరరావు	జి.నరేర్	1-8-77	487రోజులు
7	శ్రీమతి ఎస్.దానం మయమ్మ	భర్త నారాయణ రెడ్డి	1-1-78	482రోజులు
8	జి.సత్యనారాయణ	జి.నారాయణ	1-1-78	476 1/2 రోజులు
9	పి.హెచ్.బక్కయ్య	తిరుపాలయ్య	16-4-78	461రోజులు
10	టి.సత్యనారాయణ	టి.మోహన్	1-3-77	451రోజులు
11	టి.రామారావు	విశ్వనాథన్	16-9-77	434రోజులు
12	తె.యస్.పి.కుమార్	తె.నారాయణరావు	1-1-78	428రోజులు
13	ఓంప్రకాశ్ సింగ్	బల్.బీర్ సింగ్	1-1-78	415రోజులు
14	తె.సోమేశ్వరరావు	తె.అప్పలనాయుడు	16-3-78	391రోజులు
15	జి.లక్ష్మణ	తె.సత్యం	1-10-77	388రోజులు
16	స్రీపంద్రయ్య	కుమరన్న	2-4-79	378రోజులు
17	పి.అర్జునరావు	సుబ్బారావు	1-78	377రోజులు
18	మహమ్మద్‌యూనస్	కుమరన్న	1-78	371 ,,
19	ఎస్.సీతారామమూర్తి	లక్ష్మీనారయణ	1-5-79	367 ,,
20	ఎస్.తె.సుభాని	ఎస్.తె.సత్తార్	3-78	362 ,,
21	ఎమ్.యాదగిరి	రాములు	15-2-79	358 ,,
22	ఎస్.సుదర్శన్ రావు	వరశింహం	1-9-77	350 ,,
23	ఎస్.తె.సుల్తాన్	ఖాజీమోహిద్దీన్	18-4-78	349 ,,
24	మహ్మద్‌గఫార్	ఖాశిం	1-1-78	340 ,,
25	జి.జగ్గారావు	అప్పన్న	16-3-78	333 ,,
26	టి.రాధాకృష్ణమూర్తి	టి.రామానుజయ్య	1-1-77	320 ,,
27	వి.విజయకుమార్	బాబురావు	16-4-78	324 ,,
28	తె.చిట్టిబాబు	తె.రంగారావు	1-8-77	320 ,,
29	[illegible]	[illegible]	10-3-78	308 ,,
30	ఎం.అప్పలనాయుడు	ఎం.పోతురాజు	1-6-78	301 ,,
31	ఆర్.వెంకటనారయణ	పాపయ్య	16-5-78	299 ,,
32	టి.సూరిబాబు	శాంతయ్య	16-4-78	298 ,,
33	డి.రాజేదాసు	అంకలు	1-6-78	293 ,,
34	పి.అహ్మద్	హుస్సేన్ ఖాన్	16-7-78	291 ,,
35	టి.ఎల్.నారయణ	రామయ్య	1-6-78	286 ,,
36	జె.కృష్ణ	జె.రాములు	19-11-76	270 ,,
37	కె.రంగారెడ్డి	కె.సి.ఎస్.ఎస్.రెడ్డి	4-4-78	268 ,,
38	వి.ఎంద్రయ్య	వి.సత్యయ్య	16-8-78	267 ,,
39	ఎస్.మైకేల్	కనకరత్నం	1-1-78	264 ,,
40	శ్రీమతి సరోజ	భర్త సుబ్బయ్య	16-8-79	263 ,,
41	ఎమ్.నాగయ్య	చిన్న కేశవులు	1-7-78	262 ,,
42	ఎస్.వాన్‌సాబ్	సయ్యద్ ఖాశింసాబ్	16-3-78	261 ,,
43	టి.ప్రభాకరరావు	రాజారావు	2-8-78	254 ,,
44	మహ్మద్ ఇబ్రాహీంషరీఫ్	మహ్మద్‌షరీఫ్	1-11-77	241 ,,
45	టి.ఆంజనేయులు	పి.నారయణ	4-4-78	235 ,,
46	సి.హెచ్.రామచంద్రయ్య	లింగయ్య	1-9-78	235 ,,
47	సి.హెచ్.కృపారావు	సి.హెచ్.రామకోటి	10-79	221 ,,
48	పి.జె. జోసఫ్	జాన్	1-7-76	217 ,,
49	ఎస్.వెంకటేశ్వర్లు	ఎస్.రాములు	21-11-78	214 ,,
50	జి.నోవింద	గంగన్న	16-4-78	209 ,,
51	ఎమ్.అజయ్య	అనంతయ్య	16-10-78	198 ,,
52	జి.రాధాకృష్ణమూర్తి	సుబ్బారావు	8-2-80	198 ,,
53	పి.అప్పలనాయుడు	అప్పన్న	1-5-79	193 ,,
54	తె.వెంకటరావు	అప్పస్వామి	16-7-78	193 ,,
55	ఎలోకనాథం	డనియల్	27-10-78	186 ,,
56	పల్లా పెరుమాల్	అల్‌సేమ	1-8-78	177 ,,
57	వి.ఎ.వి.శర్మ	వి.సూర్యనారాయణ	16-7-78	170 ,,
58	ఎమ్.శివరాంకృష్ణ	లక్ష్మయ్య	20-11-79	167 ,,
59	ఎస్.నరసింహులు	ఎస్.రామయ్య	1-3-79	158 ,,
60	టి.మహేంద్రరెడ్డి	టి.వెంకట నరసింహారెడ్డి	16-2-80	136 ,,
61	తె.ఎల్.నాదరాజు	తె.మల్లయ్య	1-3-80	136 ,,
62	ఎస్.సుందు	ఎల్లయ్య	1-3-79	128 ,,
63	పి.కోటయ్య	వెంకయ్య	10-2-79	128 ,,
64	పి.నరేష్‌బాబు	పి.లజరూస్	18-2-77	120 ,,
65	పై.ఇ.ఆర్.ప్రసాద్	పై.యూనస్	16-4-80	90 ,,
66	మహ్మద్ అబ్దుల్ రషీద్	అబ్దుల్ వహీద్	1-3-79	90 ,,
67	ఎ.వి.ఎస్.మూర్తి	పాపయ్యశాస్త్రి	10-5-80	85 ,,
68	పి.గోవింద్		1-5-79	82 ,,
69	పి.సుధాకర్	పి.జి.కృష్ణమూర్తి	16-1-79	77 ,,
70	ఆర్.ఆదినారాయణ	ఆర్.పోచయ్య	16-6-80	66 ,,
71	[illegible]	తాతయ్య	5-6-80	61 ,,
72	జి.సింగంశివరావు	జి.సుబ్బయ్య	16-6-80	56 ,,
73	కృష్ణమూర్తి	వన్నాసిరావు	16-8-80	16 ,,
74	[illegible]	[illegible]	16-6-77	13 ,,

ఈ నోటిఫికేషన్ తాదితా నుండి తమరేమైన అక్షేపణలున్న పక్షంలో వీరి మూలంగా తాదితా ప్రచురించిన తేది నుండి 15 రోజులలోగా తెలియజేయాలని పైవారి మాజీ కాజువల్ లేబర్‌ను కోరడమైనది. ఆ తేది తర్వాత అందుకొన్న అక్షేపణలు పరిశీలించబడవు.

సం/-
సూపరింటెండింగ్ ఇంజనీర్,
ఆపరేషన్ & మెయింటెనెన్స్,
NSHES:పైలాన్,
నాగార్జునసాగర్.

విద్యుచ్ఛక్తిని ఆదాచేయండి-మీకుమరింత సేవచేయడానికి మాతోసహకరించండి

Lr.No.DM(GSII)5(1)/1255/90.



మేయర్ పరిశీలనలో సికింద్రాబాద్ ప్రజల సమస్యలు

ఉప్పల్, ఆగస్టు 19:

సికింద్రాబాద్‌లోని ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి ఎం.సి.హెచ్. కార్యాలయానికి శుక్రవారం మధ్యాహ్నం వస్తున్నట్లు కబురు చేసినా, తాను వచ్చే సమయానికి కార్యాలయంలో ఎవరూ లేకపోవడంతో నగర మేయర్ శ్రీ అలంపల్లి పోచయ్య ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

ఆయన కార్యాలయానికి రాగా మహిళా ఉద్యోగులు నెలరోజులుగా మంచినీరు దొరకక ఇబ్బంది పడుతున్నట్లు చెప్పడం చారు. వీలైనంత త్వరలో మంచి నీరు సరఫరా జరిగేట్లు చూడగలనని ఆయన హామీ యిచ్చారు.

సికింద్రాబాద్‌లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంలో నగరపాలకసంస్థ విఫలమైందని కార్పొరేటర్లు పేర్కొనడంతో గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి.

సికింద్రాబాద్‌లోని ఈతకొలనులో గత 6 సంవత్సరాలుగా 300 రూపాయల చేతపం మీద పనిచేస్తున్న కోచ్‌లను పర్మనెంట్ చేయవలసినదిగా జి.జె.పి. కార్పొరేటర్ శ్రీ వెంకటరమణి కోరారు. సికింద్రాబాద్ పరిధిలో పనులు చేస్తున్న లక్షలాది రూపాయలను ఇక్కడ ఖర్చు చేయకుండా, పాత నగరానికి తరలించడంలో అంతర్యమేమిటని కార్పొరేటర్లు మేయర్‌ని నిలదీశారు.

జాతీయసమైక్యతా దినం ఆగస్టు 15

ఆదోని, ఆగస్టు 19:

స్వాతంత్ర్య దినోత్సవాన్ని జాతీయ సమైక్యదినంగా పాటించి,ఆరోజు కార్మికులకు సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేసినట్లు సి.ఐ.టి.యు. కార్యదర్శి శ్రీ వి. శ్రీహరి, కార్యదర్శి శ్రీ ఎం.వి. నర్సూర్ విలేకరుల సమావేశంలో తెలిపారు.

రాజీవ్‌జన్మభూమి, బాబ్రీ మసీదు నిర్మాణంలో నెలకొన ఉరికే అవకాశం వున్నదనీ, దేశంలో అశాంతిని రెచ్చగొట్టడానికి మతతత్వ శక్తులు ప్రయత్నిస్తున్నాయని వారు తెలిపారు. ఈ ప్రమాదాన్ని నివారించి, కార్మికులు అప్రమత్తులై దేశ సమైక్యత, మతసామరస్యాన్ని కాపాడటానికి కృషి చేయాలని వారు తెలిపారు.

8వేల రేషన్‌కార్డుల రద్దు

ఆదోని, ఆగస్టు 19:

ఆదోని పట్టణం, పరిసర గ్రామాలలో 8 వేల అనర్హులకార్డులు రద్దు చేసినట్లు ఎం.ఆర్.ఓ. శ్రీ అబ్రహాం తెలిపారు. అర్హులకు కార్డులు రద్దు చేస్తే, వారు తిరిగి దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన వివరించారు.

రవీంద్రనగర్ సమస్యలు

లాలాపేట, ఆగస్టు 19:

నగర కార్పొరేషన్‌లోని రవీంద్రనగర్ డివిజన్ పరిధిలో నున్న నానుమామ్‌నగర్, వివేకానగర్, బరియల్‌గ్రౌండ్, ఇమకబావి, చింతల బస్తీలలో నివసించే వేలాది మంది బలహీనవర్గాల ప్రజలు కనీససౌకర్యాలు లేక ప్రతి రోజు ఇబ్బందుల వెదుర్కొనవలసివస్తున్నదనీ, నగర హరిజన, గిరిజన బలహీనవర్గాల సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీ ఎం.బాలరాం తెలిపారు.

ఈప్రాంతాలలో సరైన డ్రైనేజి సౌకర్యాలు లేక దోమలు వ్యాప్తి చెంది రోగాలతో ప్రజలు సతమత మౌతున్నా, కార్పొరేషన్ అధికారులకు ఎన్నిసార్లు స్థానిక ప్రతినిధులు విజ్ఞప్తులు చేసినా, పట్టించుకోవటంలేదని శ్రీ బాలరాం ఆవేదన చెందారు.

ఈ ప్రాంతంలోని పార్శిల్‌బస్తీ కొరకు 2 ఇళ్లకు రూపాయల ఓ.డి.పి నిధుల ఇర్చుతో పనులు కొన్ని చేసినప్పటికీ సమస్యలు తీరలేదని ఆయన అన్నారు.

ఈ ప్రాంతంలో డ్రైనేజి కొరకు వేసే పైపులు చిన్నవి కావటంతో మురుగునీరు రోడ్లమీదకు ప్రజలారబడటం, వీధి దీపాలు సక్రమంగా వెలుగకపోవటం, వెలిగినా లోవోల్టేజితో బాధలు పడటం జరుగుతున్నదని ఆయన తెలిపారు. దాదాపు 300 కుటుంబాలు నివసించే ఈ ప్రాంతంలో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు మంజూరై సంవత్సరం కావస్తున్నా దానిని ఏర్పాటు చేయలేదన్నారు.

కార్పొరేషన్‌లో 50 కుటుంబాలకు ఒక నల్లా ఏర్పాటు చేయాలన్న నిబంధనలున్నా, అమలులో మాత్రం అది సున్నాగానే మిగులుతున్నారని ఆయన అన్నారు. కార్పొరేటర్ బడ్జెట్ క్రింద కొన్ని పనులు, ఓ.డి.పి నిధులతో కొన్ని పనులు చేపట్టవలసి వున్నా అవి జరగటంలేదని ఆయన వివరించారు.

ఈ ప్రాంతంలోని ప్రజల సమస్యలను దృష్టి ప్రాతిపదికమీద వెంటనే పరిష్కరించటానికి తగిన చర్యలు తీసుకోవాలని శ్రీ బాలరాం అధికారులకు విజ్ఞప్తి చేశారు. (పం)

కంటోన్మెంటులో పేదలకుఇండ్లు

బోయినపల్లి, ఆగస్టు 19:

సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలలో ఉన్న ప్రభుత్వ ఖాళీ స్థలాల్లో ఈ ప్రాంతంలో నివసిస్తున్న వివిధ వర్గాలకు చెందిన పేద ప్రజలకు ఇండ్ల స్థలాలను ఇచ్చి ఇళ్ళు కట్టించి ఇచ్చేందుకు తాను రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరటం జరిగిందని శాసనసభ్యులు శ్రీ డి.నర్సింగరావు చెప్పారు.

నియోజకవర్గంలోని బోయినపల్లిలో జరిగిన ఒక బహిరంగసభలో మాట్లాడుతూ ఆయన పైవిధంగా చెప్పారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలు ఎంతో వెనుకబడి వున్నాయని అన్నారు. ఆయా ప్రాంతాల అభివృద్ధికి తాను నిర్విరామంగా కృషి చేస్తున్నానని శ్రీ నర్సింగరావు చెప్పారు. ఈ ప్రాంతంలో మంచినీటి సమస్యను తీర్చటానికి రాష్ట్ర ప్రభుత్వంమీద వత్తిడి తెచ్చి రెండుచోట్ల మంచినీటి కుళాయిలు ఏర్పాటు చేయించానని తెలిపారు. గతంలో తె.తె. ప్రభుత్వం హయాంలో ప్రభుత్వ భూమిలో పేద ప్రజలకు పట్టాలు ఇచ్చినప్పటికీ దానిలో అనేక అవకతవకలు జరిగాయనీ, దాని విషయంలో జిల్లా కలెక్టర్‌తో చర్చించి పేదలకు న్యాయం జరిగేట్లు చూడగలనని హామీ ఇచ్చారు. ఈ ప్రాంతంలోని రజకుల కుటుంబాల సంక్షేమానికి దోభీ ఘాట్‌లు నిర్మించటానికి గట్టిగా కృషి చేస్తానని చెప్పారు. ప్రజలు తమ సమస్యలను స్థానిక నాయకుల ద్వారా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించటానికి కృషి చేస్తానని ఆయన అన్నారు.

కంటోన్మెంట్‌లోని పేద ప్రజలు ఎంతోకాలంనుండి ఇళ్ళు కట్టుకుని నివసిస్తున్నా, వారికి కనీససౌకర్యాలులేక నానా ఇబ్బందులు పడుతున్నారని దాని విషయంలో శాసనసభ్యులు గట్టిగా కృషి చేసి పేద ప్రజలను ఆదుకోవాలని యువజన కాంగ్రెస్ నాయకుడు శ్రీ ఎం.మహేందర్‌రెడ్డి అన్నారు. నాయకులు కార్యకర్తలు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు. (పం)

టి.వి.
20-8-1990
సోమవారం

ఉ. 6.00	ఉన్నతవిద్యా కార్యక్రమాలు
7.00	తిరుమలప్రసాదాలు
9.00	తెలుగుస్కూల్
12.00	ఉన్నతవిద్యా కార్యక్రమాలు
1.00	మధ్యాహ్నప్రసాదాలు
5.30	నృత్యం
6.00	కరెంట్ ఎఫైర్స్
6.30	వనమాలవిద్య
6.45	వ్యవసాయదారుల కార్యక్రమం
7.00	స్పాన్సర్డ్ సీరియల్
7.30	వార్తలు
7.45	నాటిక

జాతీయకార్యక్రమాలు

8.30	సమాచార్
9.00	గుల్ గుల్ గుల్లం
9.30	డిస్కోస్
9.50	సండే సమాచార్
10.00	ఆజ్ కల్ (హిందీలోకరెంట్ ఎఫైర్స్)
10.30	ఎంట్రమెంట్ వార్తలు
10.40	సంగీతం
11.10	ప్రగతిపథంలో హైదరాబాద్‌లోప్రోగ్రామ్
10.30	[illegible]
11.10	[illegible] హైదరాబాద్ "బి"

ఆకాశవాణి
20-8-90
సోమవారం

హైదరాబాద్ "ఎ"

ఉ. 5.55	వందేమాతరం, మంగళధ్వని, దేశభక్తిగీతం
6.10	భక్తిరంజని
6.30	మహనీయుల మహితోక్తులు
7.15	చదువుకుందాం
8.30	శాస్త్రీయసంగీతం
11.40	ఉన్నతపాఠాలు విద్యార్థులకోసం తెలుగు అభ్యాసపాఠాలు
మ. 12.05	లఘుసంగీతం
సా. 6.30	గ్రామీణులు
8.00	జానపదగేయాలు
రా. 9.30	కర్ణాటకసంగీతం
10.40	[illegible]
11.10	[illegible]
	[illegible]
ఉ. 6.30	[illegible]
7.10	[illegible]
7.15	[illegible]
8.00	[illegible]
9.15	[illegible]
మ. 1.30	[illegible]
సా. 6.45	[illegible]
8.05	[illegible]
9.00	[illegible]
9.20	[illegible]
10.30	[illegible]
11.00	[illegible]

తిమ్మాపూర్ సర్పంచ్ హత్యతో, సి.పి.ఐ.కి సంబంధం లేదు

హన్మకొండ, ఆగస్టు 19:

కరీంనగర్‌జిల్లా తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ మోహనరెడ్డి హత్యకేసుతో సి.పి.ఐ.కి ఏలాంటి సంబంధమూ లేదనీ ఇందుర్తి శాసనసభ్యులు శ్రీ దేశిదిన మల్లయ్య తెలిపారు.

ఇటీవల హన్మకొండ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ విషయం వెల్లడించారు.

"ఖాళీలుభర్తీ చేయాలి"

హైదరాబాద్, ఆగస్టు 19:

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం 8 నెలల్లో సాధించిన ప్రగతి పేరుతో విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి నియామకాలపై నిషేధం ఎత్తివేసినట్లు పేర్కొన్నారని, కాని నిషేధం తొలగించే ప్రసక్తిలేదని పరిశీలనలో వున్నట్లు సాంకేతిక విద్యాశాఖ మంత్రి, కార్మికశాఖ మంత్రి తెలిపారని, రాష్ట్ర ఓ.సి. యూత్ ప్రధాన కార్యదర్శి శ్రీ బద్దెల శ్రీనివాస్‌గౌడ ఒక ప్రకటనలో విమర్శించారు. రాష్ట్రంలో వివిధ కార్పొరేషన్‌లు ప్రభుత్వరంగ సంస్థలలో ఖాళీలోనున్న ఉద్యోగాలను రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా భర్తీ చేయాలనీ, ఉద్యోగులపై ఉన్న నిషేధాలు ఎత్తివేసి ఒక లక్ష నిరుద్యోగులు, ఉద్యోగాలు పొందేలా చర్యలు తీసుకోవాలని అయన విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

నీటిపారుదలశాఖచే అమోదింపబడిన భూసంపాదనముసాయిదా మరియు ప్రకటన

ప్రభుత్వఉత్తర్వునెం.580
తేది:16-7-90

ఈ క్రింది షెడ్యూలులో విర్దిష్టపరచిన జిల్లా మహబూబ్‌నగర్‌జిల్లా కొల్లాపూర్ మండలం గ్రామములోవున్న ప్రజాహిత కార్యాలకు అంటే అప్రోచ్‌రోడ్ల నిర్మాణం నిమిత్తం అవసరమైనట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించినందున 1923, భూసేకరణ (సవరణచట్టం) 1923లో 38వ చట్టం ద్వారా సవరించిన విధంగా ఉండే 1894, భూసేకరణ చట్టంలోని 4వ విభాగపు(1)వ ఉపవిభాగం లోని నిబంధనల మేరకు ఆ విషయమును గురించి అందుకు సంబంధించిన వారందరికి తెలుపునిమిత్తం ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది. ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు, చట్టంలోని 4వ విభాగపు(2) ఉపవిభాగం ద్వారా లభ్యమైన అధికారాలను వినియోగించేందుకు ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్, భూసంపాదన వసర్తిను ఆయన నియమించి, పనివారికి ఇందుమూలముగా అధికారమిస్తున్నారు.

ఆ చట్టంలోని 17వ విభాగపు (4)వ ఉపవిభాగం క్రింద ఈ విషయములో సత్వరమే చర్య తీసుకోవలసిన అవసరంవున్న దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గారు చట్టంలోని 5-ఎ విభాగపు నిబంధనలు ఈ విషయానికి వర్తించరాదని ఇందుమూలంగా ఆదేశిస్తున్నారు.

ప్రభుత్వమెమొరాండం.
10470/T4p-II(2)/90-1
తేది:16-7-90

ఈ క్రింది షెడ్యూలులో విర్దిష్టపరచిన సుమారు 8-04 ఎకరాల విస్తీర్ణం గల భూమి ప్రజాహిత కార్యాలకు అంటే అప్రోచ్‌రోడ్ల నిర్మాణము నిమిత్తం అవసరమైనట్లు భూసేకరణచట్టంలోని 3, 7 విభాగాలక్రింద కలెక్టర్ కర్తవ్యాలను నిర్వర్తించేందుకు ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ భూసంపాదనశాఖ వసర్తిని నియమిస్తూ ఆ భూమిని సేకరించే నిమిత్తం ఉత్తర్వులను జారీచేయవలసిందిగా ఆదేశించబడినదని ఆంధ్రప్రదేశ్ గవ

ంధ్రభారతిలో శనివారంనాడు సినీనటి, శ్రీమతి హేమమాలినికి వంశీ బర్కిలీ అవార్డు బహూకరిస్తున్న శ్రీ సుబ్బరామిరెడ్డి. చిత్రంలో వంశీరామరాజు, డాక్టర్ సి.నా.రె. శ్రీమతి రాజకుమారి వున్నారు.

అసెంబ్లీ వెంటనే ఏర్పాటుచేయండి!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 19: రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితిని, రైతులకు జరుగుతున్న అన్యాయాలు, ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు, తుఫాను సహాయక కార్యక్రమాలను చర్చించడానికి ప్రభుత్వం వెంటనే శాసనసభను సమావేశపరచాలని తెలుగుదేశం పార్టీకి చెందిన నలుగురు నాయకులు డిమాండ్ చేశారు.

తెలుగుదేశం లెజిస్లేచర్ పార్టీ కార్యాలయంలో శాసనసభలో తెలుగుదేశం పార్టీ ఉపనాయకులు శ్రీయుతులు కోటగిరి విద్యాధరరావు, ఎం.రఘుమారెడ్డి, పార్టీ ఉపాధ్యక్షుడు శ్రీ ఎల్.బి. దుక్కు, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ.మాధవరెడ్డి ప్రభృతులు ఈరోజు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్(ఐ) ప్రభుత్వం గత ఎనిమిది నెలల నుంచి వాగ్దానాల ప్రభుత్వంగానే మిగిలిపోయిందని, ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు, హామీలను ఒక టికూడా అమలుచేయకుండా వాటితో సంబంధం లేకుండా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన డాక్టర్ చెన్నారెడ్డి ప్రభుత్వం అధికారం కోసం ప్రాకులాడుతుంది తప్ప ప్రజల తక్షణ అవసరాలనుగాని, క్షీణిస్తున్న శాంతిభద్రతల పరిస్థితినిగాని రైతులసమస్యలనుగాని, అసెంబ్లీ ఆమోదించిన బడ్జెట్ మొత్తాలను ఖర్చుచేయడం లాంటి అంశాలను పట్టించుకోవడంలేదని వారు విమర్శించారు.

ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి మంత్రివర్గంలో చేసిన నిర్ణయాలనుగాని, శాసనసభలో చేసిన ప్రకటనలనుగాని అమలు చేయడంలేదని, మంత్రివర్గంలో రైతుల సహకారరుణాలమాఫీ విషయంలో ప్రభుత్వవిధానాన్ని స్పష్టం చేయకుండా మాజీ ప్రధాని, కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు శ్రీ రాజీవ్ నిర్ణయానికి వదిలిపెట్టడం చూస్తుంటే ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డికి మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాలను స్వతంత్రంగా అమలుజరిపే వ్యక్తిత్వంలేని పరిస్థితి నెలకొని వున్నదని వారు అన్నారు.

ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డిపై ఆయన మంత్రివర్గ సహచరులు చేస్తున్న విమర్శలుబట్టి చూస్తుంటే వారిపై పర్యవేక్షణకు నేహక్కు డాక్టర్ చెన్నారెడ్డికి లేనట్లుగా కనిపిస్తున్నదని. ముందు ప్రభుత్వంలో తన సహచరులను (తన ఇంటిని) చక్కదిద్దుకుని ఆ తరువాత అయినా ప్రజల సమస్యలను పరిష్కరిస్తే మంచిదని లేకపోతే ప్రజలు ఏ విషయంలో ఏ విధంగా స్పందించాలో ఆ విధంగా స్పందిస్తారని వారు తెలిపారు.

ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి గత ఎనిమిదినెలల నుంచి ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని ప్రభుత్వం శాసనసభలో చెప్పింది ఒకటి, పత్రికలలో ప్రకటించిన ప్రకటనలలో మరొకటి చేస్తున్నది. ఇంకొకటి అసలు వాస్తవాలు ఏమిటో ప్రజలకేకాదు ఆయన మంత్రివర్గసహచరులకే అయోమయంగా ఉందని తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు.

రాష్ట్రంలో బలహీనవర్గాల ఇళ్ళస్థలాలపై ఆంక్షలను ఎత్తివేసి ఈ ఏడు 2లక్షల గృహాలను నిర్మిస్తామని, స్వయం ఉపాధి పథకాలకు 25 కోట్లను ఖర్చుచేస్తున్నామని ప్రభుత్వం పత్రికల ద్వారా ప్రకటనలు చేసిందితప్ప ఆచరణలో ఏమీ చేయలేదని వారు అన్నారు.

పేదప్రజలకు నిర్దేశించిన కిలో రెండు రూపాయల పథకాన్ని అమలు జరుపుతామని కాంగ్రెస్‌పార్టీ తన ఎన్నికల ప్రణాళికలో ప్రజలకు హామీ ఇచ్చి అందుకు విరుద్ధంగా ఈ పథకాన్ని సీరుకార్చడానికి కిలో బియ్యంధరను మూడు రూపాయలకు పెంచడానికి ప్రయత్నిస్తున్నదని, గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఈ పథకాన్ని అమలు జరుపుతున్నప్పుడు అప్పటి ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ ఈ పథకం అమలుపై విమర్శలు కురిపించి కేంద్రప్రభుత్వం కిలో బియ్యం 1.85 పైసలకు సరఫరా చేస్తుండగా తెలుగుదేశం ప్రభుత్వం 2 రూపాయలకు అమ్ముతున్నదని బురదచల్లారని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మూడు రూపాయలకు విక్రయించడానికి ప్రయత్నిస్తుంటే శ్రీ రాజీవ్‌గాంధీ ఏమీ మాట్లాడడం లేదని వారు అన్నారు.

కృష్ణానది మిగులుజలాలను 2000 సంవత్సరాల వరకు వినియోగించుకునే హక్కు ఆంధ్రప్రదేశ్‌కు ఉన్నదని బచావత్ అవార్డు పేర్కొన్నప్పుడు మైనూర్‌లో మూడు రాష్ట్రాలకు చెందిన ముఖ్యమంత్రుల సమావేశం ఎందుకు ఏర్పాటు చేయవలసివచ్చిందని వారు ప్రశ్నించారు.

ఎగ్జిబిషన్ క్లబ్‌లో ముషాయిరా ప్రారంభిస్తున్న లోకాయుక్త జస్టిస్ ఎ. సీతారామరెడ్డి. చిత్రంలో మాజీ స్పీకర్ శ్రీ జి.నారాయణరావు, సియాసత్ పత్రిక సంపాదకుడు శ్రీ అబిద్ అలీఖాన్ వున్నారు.

'నెలలునిండినా' మంత్రులుసున్నా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 19: రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు జరిగి మిమ్మిది నెలలు కావస్తున్నప్పటికీ ఇంతకాలం మంత్రివర్గ నిర్మాణమే పూర్తి కాకపోవడం, దీనివల్ల 11 జిల్లాలకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యంలేకుండా పోయిందని ఆరోపించారు. రాష్ట్రశాఖ అధ్యక్షులు శ్రీ వెంకయ్యనాయుడు విమర్శించారు. అక్కడ ఏర్పాటు చేసిన ఒక పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఆయన ప్రసంగించారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గతంలో మెజారిటీ ఇచ్చి గెలిపించినప్పటికీ కాంగ్రెస్‌లోని అంతర్గత రాజకీయాలు ప్రజలకు ఇబ్బందులు తప్పడంలేదని రాష్ట్ర జనాభాలో సగం మందికి మంత్రివర్గంలో ప్రాతినిధ్యం కల్పించలేకపోవడానికి కారణమేమిటో చెప్పగలిగేలకు సంజాయిషీ చెప్పగలగాలని శ్రీ వెంకయ్యనాయుడు డిమాండ్ చేశారు. "ముఖ్యమంత్రిని కొందరు మంత్రులు 'నంతా'నా అభివర్ణిస్తూ ధిక్కరిస్తారు. కొందరు ముఖ్యమంత్రిపైనే ఆరోపణలు చేస్తూ లేఖలు వ్రాస్తారు, ఇంతవారిపై చర్య తీసుకునే అధికారం సి.ఎం.కులేదు" అంటూ శ్రీ నాయుడు విస్మయం వ్యక్తం చేశారు. పరిపాలనాపరమైన నిర్ణయానికి రాజీనామాలేదనడంవల్ల వ్యాఖ్యానిస్తూ [illegible]

తీసుకెళ్ళి ఓటమి పాలయ్యారని ప్రస్తుతం కాంగ్రే అదే దారిలో పయనిస్తోందని ఆయన విమర్శించారు.

చిన్నా చితకా అన్ని శాఖలతోపాటు హోమ్, ఇరిగేషన్, విద్య, వైద్యం వంటి ప్రధానమైన శాఖలుకూడా సి.ఎం. తన వద్దే ఉంచుకోవడంవల్ల ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఒకే వ్యక్తి ఇన్ని శాఖలను నిర్వహించడం అసాధ్యమని శ్రీ వెంకయ్యనాయుడు అభిప్రాయపడ్డారు.

ఖమ్మం జిల్లాలో ఇటీవల 300 మంది మలేరియా సోకడంతో మరణించినప్పటికీ ముఖ్యమంత్రి ఆ ప్రాంతంలో పర్యటించ లేదని అలాగే ఎదురుమొండిలో వడవ ప్రమాద స్థలాన్ని కూడా సందర్శించడానికి మంత్రులకు సమయంలేకుండాపోయిందని ఆయన విమర్శించారు.

ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డి అమెరికానుండి తిరిగి వచ్చిన తరువాత తుఫాను ప్రాంతాల్లో పునరావాస కార్యక్రమాలను గురించి సమీక్షించడంగాని, ఆ ప్రాంతాల్లో పర్యటించడంగాని జరగలేదని, సహాయ కార్యక్రమాలతో తమ పని ముగిసిందని ప్రభుత్వం భావిస్తోందని శ్రీ నాయుడు ఆరోపించారు.

ఇంతవరకు తుఫాను ప్రాంతాల్లో ఖర్చు చేసినదెంతో ప్రభుత్వం ప్రకటించలేదని, ఈ విషయాన్ని స్వయంగా కేంద్ర మంత్రి శ్రీ నితీష్‌కుమార్ పార్లమెంట్‌లో చెప్పారని శ్రీ నాయుడు గుర్తు చేశారు.

ఇళ్ళ స్థలాలకోసం భూపరిమితిపై విధించిన నిబంధనలను ఎత్తివేసినప్పటికీ తగిన నిధులు లేకపోవడంతో ప్రస్తుతం స్థలాల కొనుగోళ్ళేవీ జరగవని జిల్లా కలెక్టర్ తాజా ఉత్తర్వులు జారీ చేశారని శ్రీ నాయుడు తెలిపారు.

విద్యుత్ కనెక్షన్లకు సంబంధించి ఇంతవరకు కొత్తగా ఒక్క కనెక్షన్‌కూడా ఇవ్వక పోవడంవల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఈ సమస్యల సంగతి ఇలా వుండగా ముఖ్యమంత్రికి సన్మానాల సందడిలో కొనసాగుతోందని, మంత్రులు పనిచేయడం మానేశారని, మంత్రులు కాదలుచుకున్నవారే సమాధానాలు చెబుతున్నారని రాష్ట్రంలో పూర్తిగా అస్తవ్యస్త అయోమయ పరిస్థితి నెలకొన్నదని శ్రీ వెంకయ్యనాయుడు విమర్శించారు.

మహబూబ్‌నగర్ సమస్యపై ప్రభుత్వం న్యాయవిచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. మండల కమిషన్ నివేదికపై ఆందోళన చేస్తున్న రిజర్వేషన్ వ్యతిరేక ఉద్యమకారులు తమ ఆందోళనకు స్వస్తి పలకాలని శ్రీ నాయుడు విజ్ఞప్తి చేశారు. మన రాష్ట్రంలో ఇంతకుముందునుంచే వెనుకబడిన తరగతులవారికి రిజర్వేషన్లు వున్నాయని అందుకే ఆందోళన అవసరంలేదని ఆయన అన్నారు.

వెంకయ్యనాయుడుచురక

షక్షపాతం,షక్షవాతం

రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాల వారిపై పక్షపాతవైఖరితో ప్రవర్తిస్తోందని ఆయన ఆరోపించారు.

ఇదిలా వుండగా మరోవైపు ప్రభుత్వం ప్రధాన సమస్యల విషయంలో పనిచేయని స్థితికి వచ్చి పక్షవాతంతో బాధపడుతోందని శ్రీ నాయుడు సమర్థించారు.

తీర్పును సవాల్ చేస్తాం

విశాఖపట్నం, ఆగస్టు 19: (నవావర్త):నగర మేయర్ ఎన్నికపై హైకోర్టులో సవాలు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఈ మేరకు స్థానిక స్వపరిపాలన శాఖ నుండి ఆదేశాలు టెలిఫోను ద్వారా వచ్చినట్టు విశ్వసనీయంగా తెలిసింది.

తీర్పులో ప్రభుత్వం అనుసరించిన పద్ధతిపై ట్రిబ్యునల్ అభ్యంతరం తెలిపి చేసిన తప్పులను ఎత్తి చూపింది. అప్పీల్ చేయకపోతే చేయని తప్పులను అంగీకరించినట్లవుతుందని, ఈ తీర్పుపై అప్పీలు చేయవలసిందిగా టెలిఫోను ద్వారా ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది.

మేయర్ పదవికి పోటీచేసిన బి.జె.పి అభ్యర్థి శ్రీ పి.వి. చలపతిరావు ఎన్నికలు జరిపిన విధానాన్ని ప్రశ్నిస్తూ మేయర్, కౌన్సిలర్ పదవులకు మళ్లీ ఎన్నికలు జరిపవలసిందిగా ఎలెక్షన్ ట్రిబ్యునల్ ఆదేశాలు కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు.

ఈ దరఖాస్తుపై వివారణ జరిపిన ఎన్నికల ట్రిబ్యునల్ అనేక తప్పులను ఎత్తి చూపింది. ఎన్నికల జాబితా తయారి సరిగా లేదని పేర్కొంది, గత కౌన్సిల్ అయిదు సంవత్సరాలు ముగియకుండా ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చారని, ఓటర్ల జాబితాపై అభ్యంతరాలకు ఇచ్చిన గడువు వారంరోజులు చాలని, బడ్డీకొట్లు, కిరాణాకొట్లవారిని ఓటర్ల జాబితాలో చేర్చారని ట్రిబ్యునల్ తప్పు పట్టింది. ఓటర్లుగా గుర్తింపుకు ఇచ్చిన ఫోటోలను ధృవీకరించలేదని, వ్యక్తిని గుర్తించే గుర్తింపు ఉదహరించలేదని, ఎన్నికలకు ఒక రోజు ముందు కూడా ఓటర్ల గుర్తింపు కార్డులు ఇచ్చారని ట్రిబ్యునల్ పేర్కొంది.

సెక్షన్ 24 (33) ప్రకారం ఇచ్చిన నోటిఫికేషన్ల మధ్య తగినంత వ్యవధి ఇవ్వలేదని ట్రిబ్యునల్ తప్పులు ఎత్తి చూపింది. మేయర్ ఎన్నిక చెల్లదంటూ తీర్పు ఇచ్చింది. కౌన్సిలర్లను పిటిషనర్ పార్టీలుగా చూపలేనని, వారి ఎన్నికను సవాలు చేయటంలేదని ట్రిబ్యునల్ పేర్కొంది. మేయర్ శ్రీ డి.వి. సుబ్బారావు మేయర్ ఎన్నికలపై వచ్చిన తీర్పుపై స్పందిస్తూ చేసిన రాజీనామాను కౌన్సిల్ ఆమోదించవలసి వుంది.

ఈ నెల 25వ తేదీన జరుగనున్న కౌన్సిల్ సమావేశంలో మేయర్ రాజీనామాను చర్చకు పెట్టే అవకాశం వుంది. ఈ రాజీనామాను కౌన్సిల్ అంగీకరించకపోతే మేయర్ సుబ్బారావు హైకోర్టుల్లో ఈ తీర్పును సవాలు చేసే అవకాశం వుంది. వాస్తవానికి ట్రిబ్యునల్ తీర్పులో మేయర్ సుబ్బారావునైనా ఎలాంటి వ్యక్తిగత ఆరోపణలు లేవు. తీర్పు విధానాలకు సంబంధించి వున్నదిగానే మేయర్ ఎన్నిక చెల్లదని ట్రిబ్యునల్ పేర్కొంది. న్యాయస్థానం ఇచ్చిన తీర్పు ఒక్క మేయర్‌కు వ్యతిరేకంగానే ఇచ్చిన తీర్పు కాదని, మొత్తం కార్పొరేటర్‌లకు వ్యతిరేకంగా ఇచ్చిన తీర్పు అని తెలుగుదేశం కార్పొరేటర్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

గురువారం ట్రిబ్యునల్ తీర్పు కేవలం మేయరుకు మాత్రమే వర్తించదని, మొత్తం కౌన్సిల్‌కు వర్తిస్తుందని, కాగా మేయర్ ఒక్కరే నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయనవసరం లేదని, రాజీనామా ఉపసంహరించుకోవాలని రాజీనామా చేసిన మేయర్ శ్రీ జి.వి. సుబ్బారావును 17 మంది తెలుగుదేశం కార్పొరేటర్లు కోరారు.

నేతాజీ అస్థికల మాట కట్టిపెట్టండి

న్యూఢిల్లీ, ఆగస్టు 19: జపాన్ నుండి నేతాజీ అస్థికలను తెప్పించాలన్న కేంద్రం యోచనను నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఫౌండేషన్ విమర్శించింది. నేతాజీ అదృశ్యంపై తాజాగా దర్యాప్తు చేయాలని కోర్టు ఆదేశించినా మరణించారంటూ తప్పుడు ముద్ర వేస్తోందని అది పేర్కొంది. జైపూర్‌లో శ్రీ నందలాల్ శర్మ స్థాపించిన నేతాజీ ఫౌండేషన్ ప్రతినిధి శ్రీ జి.ఎల్. సరీక్ ఈ మేరకు ఒక ప్రకటన చేశారు. నేతాజీ అస్థికలనే మాట అవాస్తవమని ఆయన అభిప్రాయపడ్డారు. ఏవిమాన ప్రమాదంలోనూ నేతాజీ మరణించనపుడు అస్థికలుండటమేమిటని శ్రీ సరీక్ తోసివ్వచ్చారు. కాబట్టి ప్రభుత్వం అలాంటి ప్రయత్నాన్ని మానుకోవాలని ఆయన కోరారు. 1986లో రాజస్థాన్ హైకోర్టు నేతాజీ అదృశ్యంపై తాజా దర్యాప్తుకు ఆదేశించినా ప్రభుత్వం చర్య తీసుకోలేదని శ్రీ సరీక్ విమర్శించారు.

26న ఫీల్డ్ అసిస్టెంట్ల సమావేశం

అనంతపురం, ఆగస్టు 19: ఫీల్డ్ అసిస్టెంట్ల వేతన వ్యత్యాసాలను పరిశీలించడం, సమస్యల పరిష్కారానికి జరిగే ఫీల్డ్ అసిస్టెంట్ల సమావేశం ఈనెల 26న హైదరాబాద్ గన్‌ఫౌండ్రీలోని ఎస్.జి.టి హోంలో ఏర్పాటు చేస్తున్నట్లు ఈ సమావేశంలో అఖిలభారత ఎస్.టి.సి, ఎస్.టి, మైనారిటీ షెడ్యూల్డ్ రేషన్ అధ్యక్షులు శ్రీ అబుల్ హసన్ పాల్గొంటారని రాష్ట్ర వ్యాప్తంగా వున్న ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రతినిధులు సమావేశానికి రావలసిందిగా అనంతపురం జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం కన్వీనర్ శ్రీ వి.రంగనాయకులు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ప్రధానికి అభినందన

అనంతపురం, ఆగస్టు 19: మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని జాతీయసెలవుదినంగా ప్రకటించిన భారత ప్రధాని శ్రీ వి.పి.సింగ్‌ను టి.ఎన్.టి.యు.సి. పట్టణ అధ్యక్షులు శ్రీ రహిమొద్దీన్ అభినందించారు.

ఎంతోమంది ప్రవక్తల జన్మదినాన్ని జాతీయసెలవురోజుగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం మహమ్మద్ ప్రవక్తను విస్మరించడంవల్ల తమ విచారాన్ని ప్రకటన చేస్తూ, నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం అన్ని విధాల దేశంలోనే ముస్లింలను గుర్తించి గౌరవించింది రహిముద్దీన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఉగ్రవాదుల అరెస్టు

పండీచేరీ, ఆగస్టు 19: గతరాత్రి పంజాబ్‌లో ఒక వ్యక్తి మృతి చెందారు. ఇద్దరు ఉగ్రవాదులను అరెస్టు చేశారు. తరన్‌తరన్ జిల్లాలోని ఖాదూరుసాహెబ్ గ్రామంలో తూటాలతోవున్న గుర్తుతెలియని వ్యక్తి మృతి దేహాన్ని కనుగొన్నారు.

విశాఖజిల్లాలో భారీవర్షాలు

విశాఖపట్నం, ఆగస్టు 19: (నవవార్త): విశాఖజిల్లాలో 13 నుండి 15వ తేదీ వరకు కురిసిన వర్షాలు జిల్లా ప్రజలను, యంత్రాంగాన్ని భయభ్రాంతులను చేసింది. జిల్లాలోని తాండవ, మేఘాద్రి గడ్డ రిజర్వాయర్లలో నీరు వరద మాదికలను చేరుకుంటున్నాయని, ముంపుకు గురి అయ్యే పల్లప్రాంతాల ప్రజల సురక్షిత ప్రాంతాలకు వెళ్ళవలసిందిగా తగు సమయంలో జిల్లా కలెక్టరు ప్రకటన చేశారు. మట్టి అడుసుతో నిర్మించిన గృహాలు, పురాతనగృహాలలో వుంటున్న ప్రజలు వాటిని ఖాళీచేసి మంచి గృహాలకు తరలి వెళ్లవలసిందని కూడా హెచ్చరికలు చేశారు. జిల్లాలోని వరహానది పరవళ్ళు త్రొక్కింది. కాగా నాట్లు వేసుకున్న రైతులు ఆందోళనకు గురి అయ్యారు. ఈనది ప్రవాహంలో ఏటికొప్పాక దార్ల పూడి గ్రామాలమధ్య రాకపోకలు నిలిచిపోయాయి. అందువల్ల షుగర్ ఫ్యాక్టరి కార్మికులకు ఇబ్బంది కలిగింది.

శారదానది చివరిభాగంలో వున్న గ్రామాల ప్రజలు భయభ్రాంతులు చెందారు శారదానది. కూడా వర్షాలకు పురకలు వేసింది. తుఫాను వరదలకు పడిన గండ్లు ఇంతవరకు పూడ్చని కారణంగా రాంబిల్లి, యస్. రాయవరం ప్రాంతంలోని జంపపాలెం, పోమలింగపాలెం, కొత్తపాలెం మొదలైన గ్రామాల ప్రజలు ఎక్కువ భయానికి గురి అయ్యారు.

తాండవ రిజర్వాయర్‌లో నీటి మట్టం ప్రమాదస్థితికి పెరిగింది. కాగా నీరు విడిచిపెట్టడంతో తాండవనదిలో నీటి ప్రవాహం జోరు పెరిగింది. ఈ రిజర్వాయర్ ప్రమాద మార్కు 380 అడుగులు కాగా ఇప్పుడు 378.25 అడుగులకు చేరడంతో రిజర్వాయర్‌లో నీరు విడిచిపెడుతున్నారు. మండల రెవిన్యూ అధికారులను జిల్లా యంత్రాంగం అప్రమత్తం చేసింది. గ్రామాల పరిస్థితిని రెవిన్యూ అధికారులు అంచనావేస్తున్నారు.

పల్లప్రాంతాలు వరదలభయంతో ఉండగా నబ్బవరం మండలంలాంటి వర్షాధార మెట్టభూములకు ఈ వర్షాలు మేలు చేశాయి. ఈ మండలంలో సుమారు 300 యకరాలలో మాత్రం నాట్లు వేశారు. ఈ వర్షాలకు పొలాల్లో నీరుచేరి నాట్లు వేసేందుకు అవకాశం కలిగింది.

ఇది ఇలా వుండగా ఈ అధిక వర్షాలువల్ల గంటేలకు నష్టం కలిగింది.

వర్షాలు 15 తేదీనుండి తెరిపి ఇవ్వడంతో రైతులు ఊపిరి పీలుస్తున్నారు.

ఏమయినా ముసురుపడితే జిల్లాలోని లోతట్టుప్రాంత ప్రజలకు, రైతులకు భయంగానే వుంది. మేనెల తుఫాను వరదలగండ్లు పూడ్చని కారణంగా ఈ పరిస్థితి మరింత భయానకంగా తయారయింది.

నకిలీ నక్సలైట్ పట్టివేత

పాడేరు, ఆగస్టు 19:(నవ వార్త): పాడేరు పరిసర ప్రాంతాలలో నక్సలైట్లమని బెదిరించి బంగారం, నగదు దోచుకుంటున్న యువకులలో ముగ్గుర్ని ఒ.పి.జి. ఆర్. కార్యకర్తలు పట్టుకున్నారు. అయితే గ్రామస్తుల అమాయకత్వంవల్ల వారిలో ఇద్దరు పారిపోగా ఒకర్ని మాత్రం పోలీసులకు అప్పగించారు.

హుకుంపేట మండల ఇందులపుట్ట గ్రామంలో ఈనెల ఏడో తేదీన రాత్రికొందరు యువకులు ప్రవేశించారు. "మేం అన్నలం మీ దగ్గర ఉన్న డబ్బు, బంగారం ఇవ్వండి" అని బెదిరించారు. వారితో వాగ్వివాదానికి దిగారు. ఈలోగా ఆ గ్రామానికి చెందిన ఒ.పి.జి.ఆర్. కార్యకర్తలు వచ్చి నకిలీ నక్సలైట్లను చుట్టుముట్టారు. వీరిలో ముగ్గురు మాత్రం దొరికారు. మిగతావారు పారిపోయారు.

దొరికిన ముగ్గుర్ని చెట్టుకు కట్టి కొందరు గిరిజనులను కాపలా ఉంచి తెల్లవారేక పోలీసులకు అప్పగించాలని నిర్ణయించామని ఒ.పి.జి.ఆర్. కార్యదర్శి శ్రీ ఎస్.వి. రమణ తెలిపారు. ఈ ముగ్గురులో కొర్రా నన్నాసిరావు, పొంగి రామయ్య అనేవారు కావలా గిరిజనుల అమాయకత్వం అనరాదా చేసుకొని సిగరెట్లు త్రాగుతాం కబ్బు తొలగించమని కోరి వారు కబ్బు తొలగించిన వెంటనే పారిపోయారు. మిగిలిన గొల్లోరి మోహనరావును పోలీసులకు అప్పగించారు.

మహిళల అభ్యున్నతిసాధనకు ఇతోధికకృషి

విలకలగూడ, ఆగస్టు 19: [illegible] ప్రపంచంలో సైన్సాజ్ఞానికంగా పెరిగిన [illegible] చంద్రమండలంమీద కాలు [illegible] ఆధునికసమాజంలో మానవ [illegible] కంప్యూటర్‌యుగంలో అడుగు [illegible] సమాజస్థాపనకు, అభివృద్ధి మూలమైన మహిళ అభ్యున్నతి సాధించనిదని ఏదీలేదని పికిలాంధ్రా మహిళా మోర్చా అధ్యక్షురాలు [illegible] శ్రీ లీలాకుమారి అన్నారు.

"మహిళలు-వారిసమస్యలు" అనే అంశంపై ఏర్పాటుచేసిన ఒక కార్యక్రమంలో [illegible] అమె పైవిధంగా చెప్పారు. [illegible] సమాజంలో జరిగే అభివృద్ధి గురించి తెలుసుకోలేని దుస్థితిలో [illegible] మహిళలున్నారని ఆమె ఆవేదన [illegible]. మహిళల సంక్షేమం కొరకు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ప్రవేశపెట్టి అమలుపరుస్తున్న వివిధ పథకాలను ప్రతి మహిళా కార్యకర్త ఇతర మహిళలకు తెలియజేయాలని ఆమె కోరారు.

నేటి సమాజంలో అనేకమంది మహిళలు ఎదుర్కొంటున్న భయంకరమైన సమస్యకు మూలం వారిలో చదువు లేకపోవటమేనని, నిరక్షరాస్యులైన స్త్రీలు సమస్యలను ఎదుర్కొనటానికి సాహసించలేరని ఆమె తెలిపారు.

అధిక విద్యావంతులైన మహిళలు అన్ని రంగాలలో అరితేరి పురుషులతో సమానంగా పోటీపడగలుగుతున్నారని ఆమె వివరించారు.

గ్రామీణ ప్రాంతాలలో స్త్రీలు, పురుషులతో సమానంగా కష్టించి పనిచేసినప్పటికీ, అటు గృహయజమాని, ఇటు యాజమాన్యాలు స్త్రీ, పురుష భేదంతో వేతనాలు తక్కువ చెల్లిస్తున్నారని ఆమె వివరించారు.

మహిళల సంక్షేమం కొరకు గత తెలుగుదేశం ప్రభుత్వం మహిళా ప్రాంగణాలు ఏర్పాటుచేసి, వివిధ కుటీరపరిశ్రమలను స్థాపించి శిక్షణనిచ్చి స్త్రీల అభ్యున్నతికి పాటుపడిందని ఆమె అన్నారు.

8వ ప్రణాళికలో స్త్రీలకు అధిక ప్రాధాన్యత కల్పించాలని, కేంద్ర, రాష్ట్రప్రభుత్వ సంస్థలలోను, ప్రైవేట్ సంస్థలలోను స్త్రీలకు 50శాతం ఉద్యోగాలను కల్పించాలని బ్యాంకులు అధికశాతంలో స్త్రీలకు చేయూతనివ్వాలని ఆమె కోరారు.

ఈ సమావేశానికి స్థానిక మహిళా మండలి విభాగాలకు చెందిన మహిళలు, ప్రముఖులు, మహిళా కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరైనారు. (కం)

తమిళుల ప్రాణరక్షణకు విజయ్‌కాంత్ దీక్ష

మద్రాసు, ఆగస్టు 19: [illegible]లంకలో భద్రతాదళాలు అమాయకులను చంపివేస్తున్నందుకు నిరసన [illegible] ప్రముఖ సినీనటుడు విజయ్ [illegible]తోపాటు 500మంది ఆదివారం [illegible] నిరాహారదీక్ష చేశారు.

[illegible]లంకలోని తమిళుల ధన, ప్రాణ అవసరమైనవస్తువులు తీసుకోవాలంటు ప్రధాని శ్రీ వి.పి.సింగ్‌కు [illegible] చేశారు.

ఆపరేషన్ 'రాక్‌బోర్డ్'

([illegible] పేజీ తరువాయి)

[illegible]యకుసెందుకు హిమాలయా [illegible] కన్యాకుమారివరకూ జరిగే [illegible]లార్సిన విషయం దాదాపు [illegible]మంది డిఇటిలు వారికి [illegible] అందకుండానే అందిన [illegible] పైగా పైకం చెల్లించిన [illegible]లు సరఫరాదారులపేర్లపై [illegible] చేసి నిజంగా అందిన తరువాత ఇవ్వచ్చులే అన్న ధీమాతో [illegible]కాలు చేసినట్లయిందని అంటు[illegible]

[illegible]లయం స్థాయిలో ఈ వ్యవహారాన్ని కార్యదర్శి చాలా పట్టుపట్టినట్లు తెలిసింది. సరఫరాదారు [illegible]ర్డు తెక్కెతే జరిగేదేమిటా అని [illegible] ఇంగారుపడుతున్నారని విని[illegible]

మోటార్ రేస్ ప్రారంభం

(ఆంధ్రపత్రిక క్రీడాప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 19: ఆంధ్రప్రదేశ్ మోటార్‌స్పోర్ట్స్‌క్లబ్ ఆధ్వర్యంలో 325 కిలోమీటర్ల మోటార్ రేస్‌ను నేటి ఉదయం రాష్ట్రక్రీడలు, యువజన సర్వీసుల మంత్రి శ్రీ హనుమంతరావు ప్రారంభించారు.

ఈరేస్‌లో మొత్తం యాభై ఒక్క మంది ద్విచక్రవాహనాలరైడరు అయిదుమంది నాలుగు చక్రాల వాహనరైడర్లు పాల్గొంటున్నారు. నేటి ఉదయం గేట్‌వే బంజారాలో ఫ్లాగ్ ఆఫ్‌చేసి శ్రీ హనుమంతరావు రేసు ప్రారంభించారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాలలోని గతుకుల రోడ్లమీద వాహనచోదకులు రైడ్ చేయవలసివుంటుంది.

ప్రతిష్టాకరమైన ఈ పోటీలను హోటల్ గేట్‌వే బంజారా, ప్రూటీ, టైటాన్ వాచ్ కంపెనీలు స్పాన్సర్ చేశాయి. సాయంత్రం ఆరుగంటలకు రేసుపూర్తయే అవకాశం వుంది.

ఉపరాష్ట్రపతికి ఆర్వీ, సింగ్‌ల జన్మదినశుభాకాంక్షలు

న్యూఢిల్లీ, ఆగస్టు 19: ఉపరాష్ట్రపతి డా.శంకర్‌దయాళ్‌శర్మ 72వ జన్మదినం సందర్భంగా రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్, ప్రధాని మంత్రి శ్రీ వి.పి.సింగ్ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

రాష్ట్రపతి మౌలానా అజాద్‌రోడ్‌లోని శంకర్‌దయాళ్‌శర్మ నివాసానికి వెళ్ళి ఆయనకు పుష్పగుచ్చంతోపాటు స్వీట్లు ఇచ్చారు.

అనేకమంది కేంద్రమంత్రులు, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ అర్జున్‌సింగ్, పార్లమెంట్ సభ్యులు శ్రీ శర్మకు శుభాకాంక్షలు తెలిపారు.

గుజరాత్ గవర్నర్ శ్రీ మహిపాల్‌సింగ్, ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ కృష్ణకాంత్, మధ్యప్రదేశ్ గవర్నర్ శ్రీ కున్వర్ లలీ అహ్మద్‌ఖాన్ టెలిఫోన్‌లో శ్రీ శర్మకు శుభాకాంక్షలు తెలిపారు.

హెచ్.యు.జె. నూతనకార్యవర్గం

హైదరాబాద్, ఆగస్టు 19: హైదరాబాద్ జర్నలిస్టుల యూనియన్‌కు జరిగిన ఎన్నికలలో శ్రీ

ఉప్పల్ పనులకు కౌండర్ల ఆమోదం

ఉప్పల్, ఆగస్టు 19: సోమవారం జరిగిన ఉప్పల్ మున్సిపల్ మాసాంతర సమావేశంలో 19 లక్షల 9 వేల 335 రూపాయల మేరకు ఉప్పల్ మున్సిపాలిటీలోని 24 వార్డులలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడానికి కౌండర్లకు ఆమోదం తెలిపారు. చైర్మన్ శ్రీ ఎం. శివారెడ్డి అధ్యక్షత వహించారు.

వీధిదీపాల నిమిత్తం, ఎస్.డి. ఇతర చార్జీలు ఎ.పి.ఎస్.ఇ.బి. ఉప్పల్ కార్యాలయం అధికారులకు 35 వేల 535 రూ. చెల్లించుటకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది.

15వ వార్డులో మురికికాలువ నిర్మించుటకు 47 వేలు, షాబాద్ బండలు వరుచుటకు 50 వేలు, 19వ వార్డులో మెటల్‌రోడ్డు వేయుటకు 49 వేలు, 24వ వార్డులో మెటల్‌రోడ్డుకు 46 వేలు, ఇంకొక రోడ్డుకు 47 వేలు కేటాయించాలని కౌన్సిల్ నిర్ణయించింది.

24వ వార్డులో స్లాబులు, కల్వర్టు నిర్మాణం చేపట్టడానికి 35 వేలు, 19వ వార్డులో షాబాద్ బండలు వరచడానికి 25 వేలు, ఇంటి నెం. 1-141 నుండి 1-27 మరియు 1-30/A వరకు మొరం మట్టివరుచుటకు 40 వేలు, 13వ వార్డులో మురికి కాలువ నిర్మాణానికి 40వేలు, స్టార్మ్‌వాటర్‌డ్రైన్ నిర్మాణానికి 5వేలు 16వ వార్డులోని షేక్ మురికికాలువ నిర్మాణానికి 32 వేలు, ఇదేవార్డులోని మురికి కాలువల మరమ్మత్తులకు 50 వేలు కేటాయిస్తూ కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించింది.

17వ వార్డులోని మురికి కాలువను మరమ్మత్తు చేయించుటకు 35 వేలు, 13వ వార్డులో షాబాద్‌బండలు వరుచుటకు 22 వేలు, 18వ వార్డులో స్పెషల్ సెక్షన్ వి.షేప్‌కాలువ నిర్మించుటకు 36 వేలు, 18వ వార్డులోని ఆర్.సి. సి.స్లాబులు వేయుటకు 50 వేలు, 21 వార్డు పాత రామంతపురంలో గ్రావెల్ వరుచుట, ఇతర మురికి కాలువను రిపేరు చేయించుటకు 26 వేలు. కేటాయించారు.

ఇదేవార్డులోని భరత్‌నగర్‌కాలనీలో వి.షేపు కాలువ నిర్మాణానికి 24 వేలు, షాబాద్ బండలు వేయించుటకు 50 వేలు, స్టార్మ్ వాటర్ డ్రైన్ నిర్మించుటకు 38 వేలు, మెటల్‌రోడ్డు వేయుటకు 50 వేలు కేటాయించుటకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది.

22వ వార్డులోని నవరంగుగూడలో వి.షేపు కాలువ నిర్మాణానికి 25 వేలు స్పెషల్ సెక్షన్ మురికికాలువ నిర్మాణమునకు 39 వేలు, 23 వ వార్డులోని రామంతపురంలోని మధురానగరు నందు మొరంమట్టివరుచుటకు 38 వేలు, కాలువనిర్మాణానికి 42 వేలు, 23వ వార్డులోని గణేష్‌నగరు నందు వి.షేపుకాలువ, స్టార్మ్‌వాటర్ డ్రైన్ నిర్మాణానికి 50 వేలు, 14వ వార్డులోని లక్ష్మీనారాయణకాలనీయందు గ్రావెల్ వరుచుటకు 13 వేలు, 15వ వార్డులో రాజేంద్ర నగరు నందు రోడ్డు క్రాసింగుల వద్ద (ఆర్.సి.సి.) స్లాబులు, కల్వర్టులు నిర్మించుటకు 42 వేలు, 1వ వార్డులో మెటల్‌రోడ్డు వేయుటకు 32 వేలు, 4వ వార్డులో గుడివరకు స్టార్మ్‌వాటర్ డ్రైన్ నిర్మించుటకు 50 వేలు, 2 వ వార్డులో మెటల్‌రోడ్డు వేయుటకు 19 వేలు, హబ్సిగూడయందు 3వ వార్డులో (ఆర్.సి.సి.) స్లాబులు వేయుటకు 35 వేలు కేటాయించారు.

5వ వార్డులోని చిలుకానగరు యందు (ఆర్.సి.సి.) స్లాబులు వేయుటకు 15వేలు, 3వ వార్డులో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమ వివరాలు తెల్పకున్నా 43 వేలు కౌన్సిల్ ఆమోదించడం జరిగింది.

5వ వార్డులో స్టార్మ్‌వాటర్ డ్రైన్ నిర్మాణానికి 45 వేలు, 3వ వార్డులోని స్ట్రీట్ నెం.8 వరకు వి.షేపు మురికి కాలువ నిర్మాణం 15 వేలు, 6వ వార్డులో మెటల్‌రోడ్డు వేయుటకు 28 వేలు, ఇంకొక రోడ్డు వేయుటకు 13 వేల ఐదువందలు.

7వ వార్డులో మెటల్ రోడ్డుకు 23 వేలు, (ఆర్.సి.సి.) స్లాబులు వేయుటకు 19 వేలు, 3వ వార్డులో వి.షేపు కాలువకు 15 వేలు, 6వ వార్డులో రోడ్డుకు 2 8 వేలు, ఇంకొకమెటల్ రోడ్డుకు 13 వేల ఐదువందలు, 7వ వార్డులో షాబాద్ బండలు, మెటల్‌రోడ్డుకు 23 వేలు, (ఆర్.సి.సి.) స్లాబులు వేయుటకు 19 వేలు.

8వ వార్డులోని రోడ్డుకు 14 వేల మూడువందలు, వివిధ బస్తీలలో షాబాద్ బండలు వరుచుటకు 40 వేలు కేటాయించారు.

పబ్లిక్‌లాట్రిన్ వద్ద నుండి మహిళామండలి వరకు మెటల్‌రోడ్డుకు 44 వేలు, 9వ వార్డులో శివంగుడి నుండి రామాలయం ఎదురు వరకు షాబాద్ బండలు వరుచుటకు ఆర్.సి.సి. స్లాబు నిర్మించుటకు 38 వేల ఐదువందల రూపాయలు, ఇదేవార్డులోని లాట్రిన్ చుట్టూ షాబాద్ బండలకు 48 వేలు, 10వ వార్డులో షాబాద్ బండలకు 23 వేల ఆరువందలు, మురికికాలువ, (ఆర్.సి.సి.) స్లాబులకు 15 వేలు, మరుగుదొడ్డి చుట్టూ మెటల్‌రోడ్డు వేయుటకు 21 వేల రెండువందలు, 11వ వార్డులోని వివిధ బస్తీలలో షాబాద్ బండలకు 31 వేల ఐదువందలు, మెటల్‌రోడ్డుకు 25 వేలు కేటాయింపారు.

12వ వార్డులో పి.డబ్ల్యూడి మెయిన్ రోడ్డు వరకు మురికి కాలువ నిర్మించుటకు 50 వేలు, 4వ వార్డులో బ్యాంక్ కాలనీ రోడ్డు వేయుటకు 37 వేలు, 11వ వార్డులో కాలువనిర్మాణానికి 33 వేల తొమ్మిదివందలు 1-39 నుండి సీళ్ళ ట్యాంకు, 14-82 వరకు డబ్ల్యూ.బి.ఎం. రోడ్డు వేయుటకు 28 వేల ఆరువందలు, 14వ వార్డులో వలబస్తీలలోని రహదారులపై మొరంమట్టి వరుచుటకు 20 వేలు, గణేష్ ఇంటి నుండి ప్రస్తుత మున్న బి.టి.రోడ్డు వరకు మెటల్‌రోడ్డు వేయుటకు 16 వేల ఏడువందలు, 6వ వార్డులో వివిధ బస్తీలవద్ద (ఆర్.సి.సి.) స్లాబులు వేయుటకు 13 వేలు కేటాయించారు.

ఉప్పల్ కలాన్‌పురపాలక సంఘ కార్యాలయము రామంతపురం వారు కార్యాలయముల భవన మరమ్మత్తులకు 10 వేలు కేటాయించాలని కౌన్సిల్ నిర్ణయించింది.

ప్రతివార్డులలో జరిగే వివిధ అభివృద్ధి కార్యక్రమాలను అధికారులు తనిఖీ చేయాలని, అయావార్డు కౌన్సిలర్లు కూడ ఒక కంట కనిపెట్టాలని, కంట్రాక్టర్లు అక్రమవహిస్తే కౌన్సిలర్లు, అధికారులు చైర్మన్ దృష్టికి తేవాలని, అక్రమాలకు పాల్పడిన వారి కంట్రాక్టు రద్దు చేయగలమని ఉప్పల్ మున్సిపల్ చైర్మన్ శ్రీ ఎం. శివారెడ్డి, వైస్ చైర్మన్ శ్రీ సి.హెచ్. లక్ష్మీనారాయణలు తెలిపారు.

ప్రతి 15 రోజుల కొకసారి అధికారులు, కంట్రాక్టర్లు చేస్తున్న పనుల వివరాలను చైర్మన్‌కు, వైస్ చైర్మన్‌కు తెలుపాల్సిన బాధ్యత మున్సిపల్ కమీషన్ శ్రీ సి. జనార్దన్‌రావుపై వుందని పలువురు కౌన్సిలర్లు పేర్కొన్నారు.

నింబోలి అడ్డా టి.డి.పి. అడ్‌హాక్ కమిటి

ఆలేర్, ఆగస్టు 19: తెలుగుదేశం పైకమాండ్ తనను నగర అడహాక్ కమిటి సభ్యుడ్గా నియమించినందుకు పార్టి పటిష్టతకు అవిశ్రాంతంగా కృషి చేస్తానని నగర అడహాక్ కమిటి సభ్యులు శ్రీ కె. సురేష్‌యాదవ్ చెప్పారు.

హిమాయత్‌నగర్ కార్యాలయంలో జరిగిన నింబోలి అడ్డా డివిజన్ కార్యకర్తల సమావేశంలో ఆయన ప్రసంగించారు.

సమావేశంలో నింబోలిఅడ్డా డివిజన్ అడహాక్ కమిటిని ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా శ్రీ టి. జగన్నాథం, ప్రచార కార్యదర్శిగా శ్రీ యు. నిరంజన్‌సింగ్, సభ్యులుగా శ్రీ సుభాష్‌చంద్రబోస్, శ్రీ శ్రీనివాస్, శ్రీ ఎం. ప్రేమ్‌రావు, శ్రీ కె. బాబురావుయాదవ్, శ్రీ యం. రాజేంద్రలు ఎన్నికయ్యారు.

'తెలుగు' ప్రాంగణంలో "ఇండియాటుడే"

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 19: 'ఇండియా టుడే' తెలుగు సంచికను ఈనెల 20 తేదీన మార్కెట్‌లోకి విడుదల చేయనున్నట్లు తెలుగు ఎడిషన్ చిఫ్ క్యూటివ్ ఎడిటర్ శ్రీ ప్రభు చావ్లా తెలిపారు.

ఈ తెలుగు ఎడిషన్‌లో కేవలం ఇంగ్లీషుపత్రికలోని అనువాదాలే కాకుండా ప్రాంతీయంగా రాష్ట్రానికి చెందిన తెలుగు సాహిత్యం, కళలు, సినిమా, గెస్ట్‌కాలమ్స్, చిన్న కథలు, రాష్ట్రసాంఘిక ఆర్థిక అంశాలపై వార్తలు అందించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఈ తెలుగు సంచికలో 'మార్స్' నంధ్ర ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డి పాలనపై జరిపిన ప్రజాభిప్రాయ సేకరణ వార్త వ్యాసాన్ని కూడా ప్రచురించారు. అలాగే 'బాగ్దాద్ గజదొంగ' సద్దామ్ హుసేన్, ఇరాక్ వ్యవహారంపై మరో ప్రత్యేక వ్యాసం, శ్రీ గిరుగు రాజేశ్వరరావు 'ఉన్న పక్షులు' కథానిక మొదలైన అంశాలు కూడా ఈ పత్రికలో చోటు చేసుకున్నాయి.

ఈ 'ఇండియాటుడే' తెలుగు సంచికకు శ్రీ రాజేంద్ర సంపాదకులుగా వ్యవహరిస్తున్నారు. ఆయన గతంలో 'ఆంధ్రప్రభ' వారపత్రికకు ఎడిటర్‌గా పనిచేశారు.

ఇంగ్లీషులో 'ఇండియాటుడే' పదిహేనేళ్ళ క్రితం ప్రారంభమై కేవలం ఐదేళ్ళలోనే మిగిలిన పత్రికలను అధిగమించింది. 1986లో మొదటిసారిగా ప్రాంతీయభాషల్లో కూడా ఈ పక్షపత్రికను ప్రచురించాలని నిర్ణయించి హిందీలో వెలువరించడం జరిగింది. అటు తరువాత 'హిందీ'లో పత్రిక విజయం సాధించడంతో తమిళ, మళయాళ భాషల్లో కూడా ప్రాంతీయ ఎడిషన్లు ప్రారంభించారు. ప్రస్తుతం 'తెలుగు'లోనూ ఇండియాటుడే ప్రచురించాలని సంకల్పించి రేపు మార్కెట్లో విడుదల చేస్తున్నారు. అన్నిటిలాగే ఈ 'తెలుగు' ప్రయోగం కూడా విజయవంతమవుతుందని శ్రీ చావ్లా విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

ప్రయివేటురంగంలో విద్యుత్తు, వైద్యం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 19: విద్యుత్తు, వైద్య ఆరోగ్య రంగాల్లో ప్రైవేటురంగాన్ని మరింతగా ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి డా.ఎం.చెన్నారెడ్డి అన్నారు. అన్నీ ప్రభుత్వరంగంలోనే కేంద్రీకృతం కారాదని, దీని వల్ల ఆర్థికంగా భారం పెరుగుతుందని చెబుతూ అందుకే ప్రైవేటురంగానికి అవకాశం కల్పించి ప్రోత్సహించవలసిన అవసరం వుందని ఆయన అభిప్రాయపడ్డారు. నేడిక్కడ రంగారెడ్డిజిల్లా షామీర్‌పేట గ్రామంవద్ద వందకోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న బ్రహ్మాండమైన మెడిసిటీ (వైద్యమహానగరం)కి ఆయన శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ 'ఆటమిక్ ఎనర్జీ సెంటర్లు' సొంతం ప్రైవేటురంగంలో ప్రారంభించాల్సిన అవసరం వుందని చైర్మన్ శ్రీ పి.కె.అయ్యంగార్ అభిప్రాయం వ్యక్తం చేశారని డా.రెడ్డి గుర్తుచేశారు. అయితే ప్రైవేటురంగంలో నడిపే ఆస్పత్రుల్లో పూర్తిగా వ్యాపారదృక్పథంతోనే వ్యవహరించరాదని ఆయన సూచించారు.

సుదీర్ఘకాలం పరాధీనతలో మగ్గినందువల్ల మనదైన ఆయుర్వేద విజ్ఞానం లుప్తమైపోయిందని, శతాబ్దాల జానిసత్వం మన ప్రాచీన సంస్కృతి పేర్లను తుంచేసిందని డా.రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

విజ్ఞానం 'ఎయిర్‌కండీషన్డు గదులవర్గాలకే పరిమితం కాకూడదని సమాజంలోని అన్నివర్గాలకు విజ్ఞానం' అందించగలిగినప్పుడే ప్రగతి సాధ్యమని ఆయన పేర్కొన్నారు.

దేశంలో దురదృష్టవశాత్తు తగినంత వైద్య ఆరోగ్య సౌకర్యాలు కల్పించలేకపోయామని డా.రెడ్డి అభిప్రాయపడ్డారు. కాపిటేషన్‌ఫీజులను మొదటగా మన రాష్ట్రంలోనే రద్దుచేయడం జరిగిందని మిగతా రాష్ట్రాల్లోనూ రద్దుచేసినప్పటికీ అది పేరే రూపాల్లో కొనసాగుతోందని మనదగ్గర ప్రజల్లో దానిపట్ల గట్టి వ్యతిరేకతాభావం వుండడంతో రద్దు ఖచ్చితంగా అమలు జరుగుతోందని డా.రెడ్డి అన్నారు. అయితే ప్రైవేటుసంస్థలు ఆర్థిక వెసులుబాటు లేనిదే మనలేవు గనుక దీనికై ఏదోమార్గం చూడాలని ఆయన అభిప్రాయపడ్డారు.

ఎన్.ఆర్.ఐ.లు ఎదుర్కొంటున్న ఇబ్బందుల్ని గురించి ప్రస్తావిస్తూ గతంలో శ్రీ రాజీవ్‌గాంధీ పలురంగాల్లో ప్రైవేటురంగంపట్ల ఉదారవాద వైఖరి అవలంభిస్తూ వచ్చారని అలాగే ప్రభుత్వం మారిన తర్వాత శ్రీ సింగ్ ప్రభుత్వం కూడా అదే వైఖరిని కొనసాగిస్తోందని డా.రెడ్డి అన్నారు. ఇకపై ఎన్.ఆర్.ఐ.లు రెడ్ టేపిజం వంటి సమస్యలను ఎదుర్కోవాల్సిన అవసరం వుండదని ఆయన హామీ ఇచ్చారు. మెడిసిటీ నిర్మాణంలో అన్ని విషయాల్లోనూ రాష్ట్రప్రభుత్వం సహకారం అందిస్తుందని డా. రెడ్డి వాగ్దానం చేశారు.

ప్రముఖవైద్యులు శ్రీ పి.సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ జాప్యం జరగకపోతే మరో 18 నెలల్లో ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేస్తామని చెప్పారు. తాము 'మెడిసిటీ'ని వ్యాపారదృక్పథంతో ప్రారంభించడంలేదని పేద, బడుగువర్గాలప్రజలకు సైతం వైద్యసౌకర్యాలు కల్పించేందుకే మెడిసిటీని తలపెట్టామని శ్రీ సుధాకర్‌రెడ్డి వివరించారు.

ఈ సభలో శ్రీయుతులు రామ్‌తత్నేజా, వి.ఎల్.దత్, పి.జగన్‌మోహన్ రెడ్డి, ఎం.కె. అగ్రవాల్, మాలకొండారెడ్డి, స్వర్ణచందురి, మానిక్ ఆర్నే తదితర ప్రముఖులు ప్రసంగించారు.

మెటార్ రేస్‌ను ఆదివారంనాడు ప్రారంభిస్తున్న క్రీడలశాఖ మంత్రి శ్రీ వి. హన్మంతరావు.

హైదరాబాద్ ఎస్.బి.ఐ. నూతన జి.ఎం. సేథియా

హైదరాబాద్, ఆగస్టు 19: స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్.బి.ఐ.) హైదరాబాద్ విభాగానికి జనరల్ మేనేజర్ (ప్లానింగ్)గా శ్రీ ఒ.పి.ఎం. సేథియా కొత్తగా పదవీబాధ్యతలను స్వీకరించారు.

గతంలో శ్రీ సేథియా లొంబాయిలోని ఎస్.బి.ఐ. కాపిటల్ మార్కెట్స్ లిమిటెడ్ మార్కెటింగ్, ఇంటర్నేషనల్ ఫైనాన్స్ జనరల్ మేనేజరుగా పని చేశారు.

1960లో ప్రొబేషనరి ఆఫీసరుగా బ్యాంక్ ఉద్యోగంలో ప్రవేశించిన శ్రీ సేథియా ఎన్నో ఉన్నతపదవులను నిర్వహించారు.

త్రిపురనేని ట్రస్టు

హైదరాబాద్, ఆగస్టు 19: భావదిద్దవం కోసం, సాంఘికన్యాయం కోసం పోరాడిన త్రిపురనేని రామస్వామి ఆశయాల సాఫల్యానికి ట్రస్టీ ఏర్పడింది.

ఈ ట్రస్టీకి చైర్మన్‌గా పార్లమెంట్‌సభ్యులు ప్రొఫెసర్ పి.లక్ష్మన్న, ప్రెసిడెంట్‌గా డా. వాసిరెడ్డి సీతాదేవి, మేనేజింగ్‌ట్రస్టీగా కోటపాటి మురహరిరావు, సభ్యులుగా జొన్నలగడ్డ రామారావు, బత్తినేని భుజంగరావు, రానెల సాంబశివరావు నియమితులయ్యారు.

ప్రజలకుఅందుబాటులో పోలీస్‌కమీషనర్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 19: నగర పోలీస్ కమిషనర్ శ్రీ సురేంద్రనాథ రావు ప్రజలకు అందుబాటులో ఉండేందుకు ప్రతిరోజు మధ్యాహ్నం రెండు గంటల వరకు పాతనగరంలోని పురానా హవేలీలోని కమిషనర్ కార్యాలయంలో ఉంటారు.

సాయంత్రం పదహారు గంటల వరకు నగరంలోని పోలీస్ కంట్రోల్‌రూంలో ఉంటారు. ఆయావేళల్లో బంటనగరాల ప్రజలు కమిషనర్‌ను కల్సి వారి విజ్ఞప్తులు, సలహాలు అందజేయువచ్చని పోలీస్ శాఖ పౌరసంబంధాల శాఖాధికారి నేడొక ప్రకటనలో తెలిపారు.

బి.సి. రిజర్వేషన్ల అమలులో కేంద్రానికి చేయూత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 19: వెనుకబడిన తరగతులకు కల్పించిన రిజర్వేషన్ల అమలులో కేంద్రప్రభుత్వానికి సహాయసహకారాలు అందిస్తామని రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంఘం ప్రకటించింది.

రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంఘం అధ్యక్షులు, పార్లమెంటు సభ్యులు శ్రీ టి. బాలాగౌడ్, ప్రధాన కార్యదర్శులు శ్రీయుతులు జి. నరసింహులుయాదు, ఎస్. సత్యనారాయణ, జి. రామమూర్తి, కె. ప్రకాశరావు, కోశాధికారి శ్రీ కె. వి. కేశవులు ప్రభృతులు శనివారం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ దేశంలో వెనుకబడిన తరగతులకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో 27 శాతం రిజర్వేషన్లను కల్పించినందుకు ప్రధాని శ్రీ వి.పి. సింగ్‌ను అభినందించారు.

రాజకీయసంస్థలు, స్థానికసంస్థలలో అన్నిస్థాయిలలో 27 శాతం చట్టబద్ధమైన రిజర్వేషన్లను కల్పించాలని, ఇందుకు రాజ్యాంగాన్ని సవరించాలని వారు కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంఘం కార్యవర్గ సమావేశంలో ప్రధాని శ్రీ వి.పి.సింగ్ వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ల విషయంలో తీసుకున్న నిర్ణయం సాహసోపేతమైనదని నాయకులు శ్లాఘించారు.

వెనుకబడిన తరగతులకు విద్యా, రాజకీయపరమైన రిజర్వేషన్లను కల్పించకపోయినట్లయితే ఈ తరగతుల వారు సాంఘికంగాను, విద్యాపరంగాను అభివృద్ధి చెందలేని ఈ సమావేశం అభిప్రాయపడింది.

వెనుకబడిన తరగతులవారికి కల్పించిన రిజర్వేషన్లను సమర్థవంతంగా అమలు చేయడానికి అవసరమైన ప్రభుత్వయంత్రాంగాన్ని, అధికారాలను కల్పించవలసిందిగా కార్యవర్గ సమావేశం ప్రధానికి విజ్ఞప్తి చేసింది.

అన్నిస్థాయిలలో రిజర్వేషన్లను అమలు చేయని అధికారులకు కఠినమైన శిక్షలు విధించాలని ఈ సమావేశం కేంద్రానికి విజ్ఞప్తి చేసింది.

వెనుకబడిన తరగతుల సర్వతోముఖాభివృద్ధికై మండల్ కమీషన్‌లోని ఇతర సిఫార్సులను కూడా అమలు చేయవలసిందిగా కార్యవర్గం ప్రధానికి విజ్ఞప్తి చేసింది.

రాష్ట్రంలో వెనుకబడిన తరగతులకు మరో పదేళ్ళపాటు రిజర్వేషన్లు పొడిగించాలని నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డిని కార్యవర్గ సమావేశం అభినందించింది.

సికింద్రాబాద్ హరిహర కళాభవన్‌లో శనివారంనాడు హేమమాలిని నాట్యకేళి

లైబ్రరీలో నిలబడి చదవాల్సిందేనా?

ఉప్పల్, ఆగస్టు [illegible] తిలక్‌నగర్ మునిసిపల్ డివిజన్ [illegible] టి.ఆర్.టి. క్వార్టర్స్‌లోని గ్రంథాలయ శాఖలో రీడర్స్‌కు కనీస సౌకర్యాలు లేకపోవడంవల్ల పాఠకులు విల్చోని చదవాల్సిస్తోందని కూర్చోడానికి కుర్చీలు, బల్లలు ఎక్కువగా లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొనాల్సివస్తోందని రీడర్స్ తెలిపారు.

నగర గ్రంథాలయంశాఖ అధికారుల ఈ శాఖ గ్రంథాలయం అభివృద్ధి [illegible] ట్టకపోవడంతో కేవలం 300 పుస్తకాలు మాత్రమే వున్నాయని వాటిలో కొన్ని నిరుపయోగమని, ఈ గ్రంథాలయం పుస్తకాల సంఖ్యను పెంచాల్సిందిగా నగర గ్రంథాలయం అధికారులకు, చైర్మన్, డైరెక్టర్‌కు ఎన్నో వినతిపత్రాలు అందజేసినా లాభం లేకపోయిందని వారు తమ ఆశ్చర్యాన్ని వ్యక్తపరిచారు.

లక్షల రూపాయల క్రొత్త పుస్తకాలు నగర గ్రంథాలయం కొన్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యంవలన ఈ శాఖ గ్రంథాలయం క్రొత్తపుస్తకాలు పంపకపోవడం గ్రంథాలయానికివచ్చే పాఠకుల సంఖ్య తగ్గుతోందని వారు పేర్కొన్నారు.

గ్రంథాలయానికి వెళ్ళడంలో సివిల్ హౌస్ డిపార్ట్‌మెంట్ పనిని శుభ్రం చేయకపోవడంతో దుర్గంధం వ్యాపించి గ్రంథాలయానికి వచ్చే పాఠకులు ముక్కులు మూసుకొని వస్తున్నారని వారు వివరించారు.